




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com








visit us @ http://epaper.suryaa.com

శనివారం | 2 మార్చి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 128

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ సప్తమి రా.3.25, విశాఖ ఉ.10.32 వర్జ్యం మ.2.40 నుంచి 4.19 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.46 నుంచి

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

● ఏకంగా 1,245 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 356 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● ఐటీ, టెక్ సూచీలకు నష్టాలు ● 6.46 శాతం లాభపడ్డ టాటా స్టీల్ షేర్లు

## దేశమంతా మోడీ మాయ



3 లో

● మూడోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్న దేశం ● బిజెపి రెండు సీట్ల నుండి మూడోసారి అధికారాన్ని చేపట్టబోతోంది ● ప్రపంచంలోనే దేశ ప్రతిష్టను నిలబెట్టిన యోధుడు మోడీ ● ఈటల రాజేందర్

# మమత నిందితుల్ని కాపాడుతోంది

## తృణమూల్ కాంగ్రెస్‌పై పీఎం నరేంద్ర మోడీ నిప్పులు

● సందేశ్ ఖాళీ మహిళల ఆందోళనపై తృణమూల్ కాంగ్రెస్ నిర్లక్ష్యం ● ఘటనపై సంఘ సంస్కర్త రాజా రామ్మోహన్ రాయ్ ఆత్మ ఘోషించింది ● దారుణాలపై ప్రతిపక్షాల కూటమి మౌనంగా ఉండడం సిగ్గు చేటు ● కేంద్ర దర్యాప్తు సంస్థలు పని చేయకుండా అడ్డుకుంటున్న టీఎంసీ ప్రభుత్వం ● కీలక పదవుల్లో చేరికలకి ప్రైవేటు రంగ నిపుణులకి ఓకే



6 లో

# అన్నకు ఓటు వేయకండి

## జగన్‌ను ఓడిస్తేనే వివేకా ఆత్మకు శాంతి

● ఢిల్లీలో మీడియా సమావేశంలో వివేకా కుమార్తె సునీత ● తన తండ్రి మృతిపై కీలక వ్యాఖ్యలు ● కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆవేదన ● నిందితులను రక్షించే పనిలో నా అన్న జగన్ ఉన్నారని మండి పాటు ● జగన్‌పై ఉన్న 11 కేసులు మాదిరిగా వివేక హత్య కేసు కాకూడదని వ్యాఖ్య

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి మృ్యాతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం తాను ఐదేళ్లుగా పోరాడుతున్న పట్టించుకోవడంలేదని, తనకు ప్రజా కోర్టులోనే తీర్పు కావాలని ఆమె కోరారు.



2 లో

## పోలీసుల తీరు గర్హనీయం



3 లో

● జై తెలంగాణ అని నినాదం చేస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా ● పోలీసుల తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం ● స్వయంగా ఎస్పీ అంబర్నాతో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్

## విదేశీ విద్యా స్కైఫండ్ అర్హులందరికి ఇవ్వాలి



3 లో

● బిసి/ఎస్సి/ఎస్టి/ ఈబిసి ఫీజుల బకాయిలు 5 వేల కోట్లు చెల్లించాలి ● బి.సి డిమాండ్లకై బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్ కృష్ణయ్య చర్చలు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# విద్యారంగంలో మార్పులు తెచ్చాం




2 లో

● కాలేజీల్లో ఫీజులు కట్టించే గొప్ప సంప్రదాయానికి నాంది పలికాం ● మన ప్రభుత్వంలో విద్య కోసమే రూ.73 వేల కోట్లు ● పామర్రులో అక్టోబర్-డిసెంబర్ 2023 త్రైమాసికం విద్యా దీవెన నిధులు విడుదల చేసిన సీఎం జగన్

## ప్రజలకు అండగా కాంగ్రెస్



3 లో

● దేశాన్ని, రాష్ట్రాన్ని మరో వందేళ్లు పాలించే సత్తా పార్టీకి ఉంది ● పదేళ్లు భ్రమలు కల్పించి పబ్బం గడపాలనే ఉద్దేశ్యం అసలే లేదు ● ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

# సవాళ్లను అధిగమిస్తున్నాం


● త్వరలోనే రైతు కమిషన్, విద్యా కమిషన్ ● కౌలు రైతుల రక్షణపై అఖిల పక్ష సమావేశం ● పంటల బీమా అమలు చేసేందుకు నిర్ణయం ● నియోజకవర్గాల్లో సంక్షేమ గురుకుల ప్రాంగణాలు ● పౌర సమాజం ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



3 లో

త్వరలోనే రాష్ట్రంలో రైతు కమిషన్, ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. మన విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని అన్నారు. రైతులు, కౌలు రైతుల సాధక బాధకాలు, వాళ్ల సంక్షేమం, వ్యవసాయ రంగంలో సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ తగిన సలహాలు సూచనలు అందిస్తుందని అన్నారు.

## అంతా ఇంతే!




ఆలేరిడీ మన కారుకు పంచర్ అయ్యింది. బస్సుకు అయితే మనకు ఎందుకు సార్

# పుణ్యక్షేత్రంలో నిలబడి మాట తప్పారు ప్రధాని

● తిరుపతి సభలో షర్మిల ● తిరుపతిలో కాంగ్రెస్ ప్రత్యేక హోదా డిక్లరేషన్ సభ ● హాజరైన షర్మిల, సచిన్ పైలెట్, సీపీఐ నారాయణ, సీపీఎం శ్రీనివాసరావు ● ప్రత్యేక హోదాపై మోడీని నిలదీసిన వైఎస్ షర్మిల

తిరుపతిలో ఇవాళ కాంగ్రెస్ న్యాయ సాధన సభ నిర్వహించారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అధ్యక్షతన జరిగిన ఈ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ చింతా మోహన్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ వర్గాలు సభను ప్రత్యేక హోదా డిక్లరేషన్ సభగా అభివర్ణించాయి.



2 లో


## టీఎస్ అభివృద్ధికి కేంద్రం 9 లక్షల కోట్లు



2 లో

● తెలంగాణ అభివృద్ధి కేంద్రం లక్ష్యం ● మోడీపై యుద్ధం చేసే దమ్ము ఎవరికీ లేదు ● సోనియా, రాహుల్‌యే ఇంట్లో కూర్చున్నారు ● రేవంత్‌తో ఏమవుతుంది? ● బిజెపి స్టేట్ చీఫ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

## వ్యవస్థలను రాజకీయం కోసం వాడుకుంటున్నారు



2 లో

● ప్రత్తిపాటి కుమారుడి అరెస్ట్‌పై గవర్నర్‌కు లేఖ రాసిన చంద్రబాబు ● టీడీపీ నేతలు, వారి కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు పెడుతున్నారన్న చంద్రబాబు ● అరాచకానికి పాల్పడుతున్నారని వెల్లడి ● ఏపీఎస్డీఆర్ఐని ఆయుధంగా వాడుకుంటున్నారని ఆరోపణ

## కొత్త పెట్టుబడులు రాకపోగా ఉన్నవి తరిమేస్తున్నారు : టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పాలనలో యువత తీవ్రంగా నష్టపోయిందని, ప్రత్యేక హోదా తెచ్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని చెప్పారని, ఎక్కువ మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి హోదా తెస్తామని జగన్ మాయ మాటలు చెప్పారని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు విమర్శించారు. శుక్రవారం శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 22 మంది ఎంపీలను గెలిపిస్తే హోదాపై పార్లమెంట్‌లో ఒక్క మాట మాట్లాడలేదని ఆరోపించారు. పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీలుగా తాము పోరాటం చేసామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయగలరా? అని ప్రశ్నించారు. ఎన్నికల నేపథ్యంలో మెగా డిఎస్సీకి బదులు దగా డీఎస్సీ తీశారని, అధికారం వుందికదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు. ఐదేళ్లలో ఒక్క యువకుడికీ ఉద్యోగం ఇవ్వలేదని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, కియా, సెల్ కాన్ వంటి సంస్థలు తెచ్చామన్నారు. వైసీపీ పాలనలో కొత్త పెట్టుబడులు రాకపోగా ఉన్నవి తరిమేస్తున్నారని దుయ్యబట్టారు. యువతను మళ్ళీ మోసం చేయటానికి సీఎం జగన్ కొత్త నాటకాలు ప్రారంభిస్తున్నారని, మూడు రాజధానుల పేరిట ప్రజలను మోసం చేశారని, ఏపీ నిరుద్యోగ, డ్రగ్స్, క్రైం కేపిటల్‌గా మారిందన్నారు. దేశంలో ఎక్కడా గంజాయి పట్టుబడ్డా దాని మూలాలు ఏపీలో ఉంటున్నాయని, క్రిమినల్‌ను సీఎం చేసినందుకు రాష్ట్ర పరువు పోతోందని, పంజాబ్‌కు మించిన డ్రగ్స్ కేపిటల్‌గా రాష్ట్రం తయారైందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు.



# విద్యారంగంలో మార్పులు తెచ్చాం

- కాలేజీల్లో ఫీజులు కట్టించే గొప్ప సంప్రదాయానికి నాంది పలికాం
- మన ప్రభుత్వంలో విద్య కోసమే రూ.73 వేల కోట్లు
- పామర్రులో అక్టోబర్-డిసెంబర్ 2023 త్రైమాసికం విద్యా దీవెన నిధులు విడుదల చేసిన సీఎం జగన్
- రాష్ట్రంలో 9.45 లక్షల మంది విద్యార్థుల్లో 93 శాతం మందికి విద్యా దీవెన
- రూ.708 కోట్లు విడుదల చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి
- వసతి దీవెన కింద ఏప్రిల్‌లో మరో రూ.1,100 కోట్లు విడుదల



(పామర్రు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : జగనన్న విద్యా దీవెన పథకం అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికం నిధులను ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. కృష్ణా జిల్లా పామర్రులో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చదువుకుంటున్న 9.45 లక్షల మంది పిల్లల్లో 93 శాతం మంది విద్యా దీవెన పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని సీఎం జగన్ వివరించారు. అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికానికి సంబంధించి రూ.708 కోట్లు విడుదల చేశామని చెప్పారు. గత 57 నెలల కాలంలో విద్యా దీవెన రూపంలో రూ.12,609 కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. వసతి దీవెన ద్వారా ఇప్పటిదాకా రూ.4,275 కోట్లు చెల్లించామని తెలిపారు. వసతి దీవెన కింద ఏప్రిల్ లో మరో రూ.1,100 కోట్లు విడుదల చేయనున్నామని సీఎం జగన్ మోహన్ రెడ్డిపేర్కొన్నారు.

***పేదరికం సంకెళ్లు తెంపే కార్యక్రమం :*** ఈరోజు మనం చేసే ఈ మంచి కార్యక్రమం, తరతరాల పేదరికం సంకెళ్లను తెంపేసి, చదువులనే సంపదతో పెద్ద చదువుల పునాదుల మీద ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదిగేందుకు ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమం ఈరోజు పామర్రు నుంచి జరుగుతోందన్నారు. పెద్ద చదువులు చదువుకుంటున్న పేదింటి పిల్లల వారి పూర్తి ఫీజులు, పూర్తి డబ్బు మొత్తాన్ని వంద శాతం ఫీజును ఆ పిల్లల తల్లులకే ఇచ్చి, తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే ఈ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని గత 57 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే ఆ తల్లులకు జమ చేస్తూ కొనసాగిస్తూ వచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చదువులు చదువుతున్న 9.45 లక్షల మంది పిల్లలకు అంటే పెద్ద చదువులు చదువుతున్న మొత్తం పిల్లల సంఖ్యలో ఏకంగా 93 శాతం మందికి జగనన్న విద్యా దీవెన ద్వారా మంచి చేస్తూ పిల్లల పూర్తి ఫీజును మీ జగనన్న ప్రభుత్వమే కడుతోందన్నారు.

***ఆదాయ పరిమితినీ పెంచాం :*** మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ మంది పిల్లలను చదివించాలి, వారు బాగుపడాలి, ఏ పేదవాడూ తన పిల్లల చదువుల కోసం అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని, మనం వచ్చిన తర్వాత అర్హత ప్రమాణాలను పెంచాం. ఆదాయ పరిమితిని పెంచాం. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఆదాయ పరిమితిని ఎస్సీలకు 2 లక్షల దాకా పరిమితమై ఉండేది. మనం వచ్చిన తర్వాత ఏకంగా 2.5 లక్షలకు పెంచి ఈరోజు 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలిగాం. ఫీజులు కూడా గతంలో మాదిరిగా ఇంతే కడతాం, ఇంత కన్నా ఎక్కువ కట్టాల్సి వస్తే మీ ఆస్తులు అమ్ముకోండి, మీ చావు మీరు చావడం అనే విధానానికి పూర్తిగా స్వస్తి చెప్పాం. పిల్లల చదువుల కోసం ఏ తల్లిదండ్రులూ ఇబ్బంది పడే పరిస్థితి రావద్దని పూర్తి ఫీజును కట్టే కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకున్నామన్నారు. పిల్లలు ఇబ్బంది పడకూడదని ఏ త్రైమాసికం అయిపోయిన వెంటనే తల్లులకు ఫీజులు వేస్తూ కాలేజీల్లో ఫీజులు కట్టించే గొప్ప సంప్రదాయానికి నాంది పలికాం. పిల్లలకు పూర్తి ఫీజులు చెల్లించే విద్యాదీవనే కాకుండా పిల్లలు ఇబ్బంది పడకూడదని, జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి పాపకూ, బాబుకూ తల్లిదండ్రులకు మంచి చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 57 నెలలుగా జరిపిస్తున్నామని చెప్పారు.

***తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా రూ. 708 కోట్లు :*** అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి పిల్లలకు ఖర్చు అయ్యే పూర్తి ఫీజు రీయింబ్స్ మెంట్‌ను 9.45 లక్షల మందికి మేలు చేస్తూ నేరుగా బటన్ నొక్కి పిల్లల, తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా రూ. 708 కోట్లు నేరుగా పంపించడం జరుగుతుంది. ఈ రూ.708 కోట్లతో కలువుకొని 57 నెలల కాలంలో మీ అన్న ప్రభుత్వం చెల్లించిన పూర్తి ఫీజుల మొత్తాన్ని తీసుకుంటే ఏకంగా 29.66 లక్షల మందికి పిల్లలకు మంచి జరిగిస్తూ జగనన్న విద్యాదీవెన అనే ఒక్క కార్యక్రమం ద్వారా మాత్రమే రూ.12,609 కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాలకు జమ చేయడం జరిగిందన్నారు. జూలై నుంచి జూన్ దాకా ఉండే విద్యాసంవత్సరం మొదట్లో, చివర్లోనూ ప్రతి ఏప్రిల్ లో ఒక వాయిదా మనం ఇస్తూ వస్తున్న జగనన్న వసతి దీవెన ద్వారా భోజన, వసతి కోసం చెల్లించిన మొత్తం మరో రూ.4275 కోట్లు. ఈ ఏప్రిల్ లో వసతి దీవెన కింద విడుదల చేయనున్న మరో రూ.1100 కోట్లు కలువుకుంటే విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు పెట్టిన డబ్బు ఏకంగా రూ.18 వేల కోట్లు అన్నారు. ఇలా కేవలం పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు బాగుపడాలి, కుటుంబాలు బాగుపడాలి, పిల్లలకు మంచి జరగాలని ప్రతి అడుగూ వేస్తూ వచ్చాం. మనందరి ప్రభుత్వం ప్రతి స్థాయిలోనూ విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చామని స్పష్టం చేశారు.

***మన ప్రభుత్వంలో విద్య కోసమే రూ.73 వేల కోట్లు :*** ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద చదువుల వరకు విద్యా రంగంలో వివిధ పథకాల మీద 57 నెలల కాలంలోనే మనందరి ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం పథకాల మీదనే రూ.73 వేల కోట్లు చేశాం. గవర్నమెంట్ రంగంలో ఉన్న టీచర్లకు ఇచ్చే జీతాలు కాక కేవలం పిల్లల చదువులు బాగుపడాలని, కేవలం పథకాల మీద ఖర్చు చేసిన సొమ్ము ఈ 73 వేల కోట్లు. ఇది పేద, మధ్య తరగతి కుటుంబాల మెరుగైన జీవితం కోసం మనం చేసిన హ్యూమన్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ అన్నారు. పేద కుటుంబాల్లో ప్రతి పాపా, ప్రతి బాబూ గొప్ప చదువులతో గొప్ప డిగ్రీలతో ఇంజనీర్లుగానూ, కలెక్టర్లుగానూ, డాక్టర్లుగానూ, పెద్ద పెద్ద కంపెనీల్లో సీఈవోలుగానూ వారంతా పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయాలని ఆ కుటుంబాల తలరాతలన్నీ మారాలని, భవిష్యత్ బాగుండాలని అడుగులు వేస్తూ వచ్చామన్నారు.


***టీడీపీతో పొత్తుకు బీజేపీ నో :*** ఏపీలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. పొత్తులాట కొత్త మలుపు తిరిగింది. టీడీపీ, జనసేన ఇప్పటికే ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. బీజేపీ తమతో కలిసి వస్తుందని భావిస్తున్నాయి. ఈ సమయం లోనే బీజేపీ ఆలోచన వేరుగా ఉన్నట్లు ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది. పవన్ కల్యాణ్ ఇప్పటికే ఎన్డీఏలో ఉన్నారు. బీజేపీ నిర్ణయం అధికారికంగా వెల్లడిస్తే పవన్ కల్యాణ్ ఏం చేయబోతున్నార నేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

***బీజేపీ కలవదా :*** ఏపీలో పొత్తుల లెక్కల్లో స్పష్టత వస్తోంది. కేంద్రంలోని బీజేపీ నాయకత్వం దేశ వ్యాప్తంగా 400 సీట్లు సాధించటమే లక్ష్యంగా ఎన్నికల కసరత్తు ప్రారంభించింది. దాదావు 125 స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పరిస్థితుల పైన కీలక నాయకత్వం చర్చలు చేసింది. టీడీపీతో పొత్త పైనా చర్చించారు. రాష్ట్ర పార్టీ నాయకత్వం నుంచి వచ్చిన సూచనల పైన కసరత్తు చేసారు. ఇప్పటికే టీడీపీ, జనసేన పార్టీలు అభ్యర్ధులను ప్రకటించాయి. బహిరంగ సభ నిర్వహించాయి. ఈ అంశాల పైన వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో పొత్తు తో వెళ్తే ఈ సారికి నాలుగు లేదా అయిదు సీట్లు గెలిచే అవకాశం ఉంటుందని, ఇప్పుడు ఏపీలో పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్ లో ఎదిగే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయానికి వచ్చినట్లు చెబుతున్నారు.

***టీడీపీతో పొత్తు లేనట్లేనా :*** ఏపీలో రాజకీయ పరిస్థితుల పైన నాయకత్వంతో చర్చలు, నివేదిక కోసం జాతీయ నేత శివప్రకాశ్ జీకి పార్టీ బాధ్యతలు అప్పగించింది. ఏపీకి చెందిన కొందరు ముఖ్య నేతలతో ఆయన భేటీ అయ్యారు. పొత్తుల పైన ఆరా తీశారు. ఈ సమావేశానికి పురందేశ్వరితో పాటు మరి కొందరు ముఖ్య నేతలు మాత్రమే హాజరయ్యారు. టీడీపీ, జనసేన తమతో ప్రమేయం లేకుండా అభ్యర్థుల ప్రకటన పైన ఒకింత ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏపీలో రెండు రోజుల పాటు పార్టీ సమావేశం నిర్వహణకు నిర్ణయించారు. అదే సమయంలో మొత్తం 25 ఎంపీ స్థానాలకు ఒక్కో నియోజకవర్గం నుంచి పోటీలో నిలిచే ముగ్గురు అభ్యర్థుల పేర్లతో జాబితా సిద్ధం చేయాలని జాతీయ నాయకత్వం ఏపీ బీజేపీ నేతలకు సూచించినట్లు సమాచారం.



## వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటున్నారు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ అక్రమ కేసులు పెడుతోందని గవర్నర్‌కు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. ప్రభుత్వం వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటూ టీడీపీ నేతలను వేధిస్తోందని లేఖలో పేర్కొన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడి అక్రమ అరెస్టును ప్రస్తావిస్తూ ఏపీఎస్‌డీఆర్ఐ దుర్వినియోగంపై మండిపడ్డారు. ప్రభుత్వ విభాగాల ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఎస్‌డీఆర్ఐ ద్వారా తెలుగుదేశం నేతలను బెదిరించి ఆర్థికంగా, రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని లేఖలో పేర్కొన్నారు. అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వరరెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకొని టీడీపీ నేతలను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కూడా ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారన్న చంద్రబాబు మళ్లీ ఇప్పుడు ప్రత్తిపాటి కుమారుడు శరత్‌ను కేసులో ఇరికించి అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శరత్ ఆ సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషినల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారని గుర్తు చేశారు. కేవలం తెదేపా నేతలను వేధించడమే ఏపీఎస్‌డీఆర్ఐ పనా? అని ప్రశ్నించారు.

## టీడీపీ కార్యకర్త కూతురికి ఎన్టీఆర్ ట్రస్టులో ఉచిత విద్య



యలమంచిలి, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదే శంపార్టీ కార్యకర్త కూతురికి ఉచిత విద్య అందిస్తానని నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, కాకర్లపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వాస అప్పారావు కుటుంబాన్ని భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. అప్పారావు కూతురు సునీత చదువుపట్ల చాలా ఆసక్తిగా ఉందని, ఆర్థిక సమస్యల వల్ల చదువులో ముందుకు వెళ్లలేకపోతోందని కుటుంబ సభ్యులు భువనేశ్వరికి వివరించారు. వెంటనే భువనేశ్వరి స్పందించి కార్యకర్త కూతురు సునీతకు ఎన్టీఆర్ ట్రస్టు నుండి ఉచిత విద్య అందిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అప్పారావు కూతురు సునీతకు ఉచిత విద్య, వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని భువనేశ్వరి తెలిపారు. తనకు ఉచిత విద్యను అందిస్తానని చెప్పిన భువనేశ్వరికి సునీత, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజకీయ పార్టీలు...మీడియా ప్రతినిధులకు వర్క్‌షాపులు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల ప్రక్రియలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులను పూర్తి స్థాయిలో భాగస్వామ్యులను చేసేందుకు అవసరమైన వర్కుషాలను ఈ నెల 10 తేదీలోపుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికల నిర్వహణలో ఎటు వంటి ఆరోపణలకు తావు లేకుండా ఎంతో పారదర్శకంగా నిర్వహించేందుకు వీరి సహకారం, భాగస్వామ్యము ఎంతో అవసరమని, అందుకై ఎన్నికల షెడ్యూలు ఖరారు కాకముందే, ఈ వర్కుషాపులను నిర్వహించాలన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధతకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.

# మోడీ పుణ్యక్షేత్రంలో నిలబడి మాట తప్పారు

- తిరుపతి సభలో షర్మిల
- తిరుపతిలో కాంగ్రెస్ ప్రత్యేక హోదా డిక్లరేషన్ సభ
- హాజరైన షర్మిల, సచిన్ పైలెట్, సీపీఐ నారాయణ, సీపీఎం శ్రీనివాసరావు
- ప్రత్యేక హోదాపై మోడీని నిలదీసిన షర్మిల

(తిరుపతి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) తిరుపతిలో ఇవాళ కాంగ్రెస్ న్యాయ సాధన సభ నిర్వహించారు. ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అధ్యక్షతన జరిగిన ఈ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలెట్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ చింతా మోహన్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ వర్గాలు సభను ప్రత్యేక హోదా డిక్లరేషన్ సభగా అభివర్ణించాయి. ఈ సభను ఎస్వీ తారకరామ స్టేడియంలో ఏర్పాటు చేశారు. ఈ సభలో షర్మిల ప్రసంగిస్తూ... 2014లో ప్రధాని నరేంద్ర మోదీ తిరుపతిలోని ఇదే మైదానానికి వచ్చారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని నాడు తిరుపతి ప్రజల సాక్షిగా మోదీ హామీ ఇచ్చారని వెల్లడించారు. రాజకీయాల కోసం, ఓట్ల కోసం, ఆంధ్ర ప్రజల మెప్పు కోసం పదేళ్లు ప్రత్యేక హోదా అని అప్పటి బీజేపీ నాయకుడు, ఇప్పటి ప్రధానమంత్రి మోదీ ఇదే మైదానంలో వాగ్దానం చేశాడు. ఆనాటి సభలో మోదీ ఎన్ని మాటలు చెప్పాడు. ఆంధ్ర ప్రజల బాధ నాకు అర్థమవుతోందని అన్నాడు, ఆంధ్ర ప్రజల వేదన నాకు అర్థమవుతోందని అన్నాడు. మీకు భరోసా ఇవ్వడానికే ఇక్కడికి వచ్చాను అన్నాడు, ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్ చేస్తానన్నాడు, దేశంలోని ఇతర నగరాలకు దీటైన రాజధాని నిర్మిస్తామని అన్నాడు. పెట్రో వర్సిటీ అన్నాడు... ఒక్కటైనా నెరవేరిందా? కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రత్యేక హోదా అనేది రాష్ట్ర ప్రజల హక్కు. పునర్ విభజన చట్టంలో ఉన్న ప్రతి అంశం ఏపీ ప్రజల హక్కు. అద్భుతమైన రాజధాని నిర్మాణం, పోలవరం, కడప స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం పోర్టు, విశాఖ నుంచి చెన్నై వరకు ఇండస్ట్రియల్ కారిడార్, ఉత్తరాంధ్ర, రాయలసీమకు స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజీలు కూడా ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కు. ఇన్ని హక్కులు మనం కలిగి ఉన్నప్పటికీ, ఒక్కటైనా మనకు లభిస్తుందా అనేది ప్రజలు ఆలోచించాలి. గత టీడీపీ ప్రభుత్వం, ఇప్పటి



జగనన్న ప్రభుత్వం ఒక్క హక్కునైనా సాధించారా? ఈ పదేళ్లలో ఒక్కటైనా సాధించుకున్నామా? అటు అధికార పక్షం, ఇటు విపక్షం రెండు కూడా బీజేపీతో కుమ్మక్కయ్యాయి. రామభక్తుడ్ని అని చెప్పుకునే మోదీ మూడు నామాల వానికి పంగనామాలు పెట్టాడు. పుణ్యక్షేత్రంలో నిలబడి మాట తప్పాడు . మీరు ఎంతగానో నమ్ముతారని చెప్పే దేవుడ్ని కూడా మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి? మోదీని కేడీ అనక ఇంకేమనాలి? పదేళ్లు ప్రత్యేక హోదా అని చెప్పి, పదేళ్లయినా ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఉన్నందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏపీ ప్రజలకు ఏం సమాధానం చెబుతుంది? అంటూ షర్మిల నిప్పులు చెరిగారు.

## టీఎస్ అభివృద్ధికి కేంద్రం 9 లక్షల కోట్లు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశ ప్రధానిగా 2014లో బాధ్యతలు చేపట్టిన అనంతరం మనదేశం చాలా ప్రశాంతంగా మారింది. ప్రపంచ దేశాలు సైతం భారత ఔన్యత్యాన్ని గుర్తించేలా భారత్ అంటే శక్తిమంతమైన దేశమని గుర్తించేలా ప్రధాని మోదీ చేసారంటూ బిజెపి తెలంగాణ అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో పిల్లల భవిష్యత్ బాగుండేలా పేదల సంక్షేమం జరిగేలా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు విజయ సంకల్ప యాత్రలు చేస్తున్నామని తెలిపారు. భాగ్యలక్ష్మి క్లస్టర్ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని హైదరాబాద్ వారాసిగూడలో విజయ సంకల్ప యాత్ర సందర్భంగా మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో దాదావు 80 కోట్లకు మందికి ఉచిత రేషన్ అందిస్తున్న ఘనత మోదీ దేనన్నారు. దేశంలో ప్రతి మహిళకు వంట గ్యాస్ అందిస్తూ .. మరో ఐదేళ్ల పాటు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయబోతున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. సీఎంగా పని చేసినా పదేండ్లుగా ప్రధానిగా బాధ్యతలు నెరవేరుస్తున్నా మోదీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు ఆరోపణ ఎదువరలేదన్నారు. అవినీతికి ఆస్కారం లేని సుపరి పాలనను అందిస్తున్న నరేంద్ర మోదీని పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి విజ యంతో ఆశీర్వదిద్దామని చెప్పారు. గత కాంగ్రెస్ పాలనలో 2జీ, బొగ్గు స్కాముల్లో రూ. 12 లక్షల కోట్లను కాంగ్రెస్ పార్టీ దోపిడీ చేసిందని కిషన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ దోపిడీని భరించలేకే అవినీతి రహిత పాలకుడు కావాలని మోదీని ప్రజలు ఎన్నుకున్నట్లు గుర్తు చేశారు. సికింద్రాబాద్, ముషీ రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కొనసాగిన ఈ యాత్రలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నా రు. కాకతీయ భద్రకాళి క్లస్టర్-1 వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని హనుమ కొం డలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప యాత్రలో ముఖ్య అతిథిగా రాకేష్ రెడ్డి పాల్గొన్న సందర్భంగా.. అవినీతి కాంగ్రెస్ కు ఓటేస్తే దేశం మళ్లీ ముక్కలవు తుందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీపై యుద్ధం చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందని అలా యుద్ధం చేస్తా అన్న ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలే ఇంట్లో కూర్చున్నారని అన్నారు.

# జగన్‌ను ఓడిస్తేనే వివేకా ఆత్మకు శాంతి

- ఢిల్లీలో మీడియా సమావేశంలో వివేకా కుమార్తె సునీత
- తన తండ్రి మృతిపై కీలక వ్యాఖ్యలు
- కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆవేదన
- నిందితులను రక్షించే పనిలో నా అన్న జగన్ ఉన్నారని మండి పాటు
- జగన్‌పై ఉన్న 11 కేసులు మాదిరిగా వివేక హత్య కేసు కాకూడదని వ్యాఖ్య

న్యూఢిల్లీ.... మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి మృతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం తాను ఐదేళ్లుగా పోరాడుతున్న పట్టించుకోవడంలేదని, తనకు ప్రజా కోర్టులోనే తీర్పు కావాలని ఆమె కోరారు. నా తండ్రికి న్యాయం జరిగే ప్రజా తీర్పు కావాలని కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో హత్య రాజకీయాలు ఎక్కువని, మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే తన తండ్రి హత్య కేసుకు న్యాయం జరగదని ఈ సందర్భంగా ఆమె వాపోయారు. వివేక హత్య కేసులో అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఉన్నారని వాళ్లను రక్షించే పనిలో జగన్ ఉన్నారని ఆరోపించారు. జగన్ పై ఉన్న 11 కేసులు మాదిరిగా వివేక హత్య కేసు కాకూడదని ఆమె పేర్కొన్నారు. తన అన్న సీఎం జగన్ పాత్ర పైన విచారణ జరగాలని, నిర్దోషి అయితే వదిలేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇదే ప్రభుత్వం మళ్లీ వస్తే ఇంకా కష్టాలేనని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. సాధారణంగా హత్య కేసుల్లో నాలుగైదు రోజుల్లోనే నిందితులు ఎవరన్నది తేలిపోతుందని, వివేకానంద రెడ్డి హత్య కేసులో ఐదేళ్లయిన ఇంకా ఎందుకు తేలడం లేదంటూ ఆమె ప్రశ్నించారు. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకానంద రెడ్డి పోటీ చేశారని, ఆయన ఓడించాలని కొందరు ప్రయత్నించారని సునీత ఆరోపించారు. సొంత వాళ్లే మోసం చేయడంతో వివేక ఓడిపోయారని, అయినా నిరాశ చెందకుండా మరింత యాక్టివ్ అయ్యారని సునీత రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. ఎంత ప్రయత్నించినా ఆయన్ని అనగదొక్కలేక పోతున్నామని భయం ప్రత్యర్థుల్లో ఎక్కువైందని, అప్పట్లో తమకు ఇదంతా అర్థం కాలేదని ఆమె వెల్లడించారు. హత్య తర్వాత మార్చి 15, 2019 న మార్చురీ బయట అవినాష్ తన వద్దకు వచ్చారని, రాత్రి 11:30 గంటల వరకు పెదనాన్న తన కోసం ఎన్నికల ప్రచారం చేశారని చెప్పారు. సినిమాల్లో చూపించే విధంగా హంతకులు మన మధ్య ఉంటారని, మనం మాత్రం రియలైజ్ కాలేమని సునీతా రెడ్డి వాపోయారు. వివేకానంద రెడ్డి చంపిన వారిని వదిలిపెడితే ఏమి సందేశం వెళుతుందని, సిబిఐ దర్యాప్తు ఎందుకు త్వరగా పూర్తి కావట్లేదని సునీతా రెడ్డి ఈ సందర్భంగా ప్రశ్నించారు. హత్యా రాజకీయాలు ఉండకూడదని, వంచన, మోసానికి పాల్పడిన మా అన్న పార్టీ వైకాపాకు ఓటు వేయవద్దని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. అవినాష్, భాస్కర రెడ్డిని ఇంకా ఆయన రక్షిస్తూనే ఉన్నారని, ఇదే ప్రభుత్వం మళ్లీ వస్తే ఇంకా కష్టాలు



పెరుగుతాయని సునీత రెడ్డి పేర్కొన్నారు. జగన్ పాత్ర పైన విచారణ చేయాలని మరోసారి ఆమె స్పష్టం చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసు కు సంబంధించి సిబిఐ దర్యాప్తునకు వెళ్దామని జగన్ ను అడిగానని, అందుకు ఆయన అంగీకరించలేదన్నారు. సిబిఐ కి వెళ్తే అవినాష్ బిజెపిలోకి వెళ్తారని జగన్ తనతో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా మీడియా ముఖంగా సునీత వెల్లడించారు. అందుకే తానే వెళ్లి సిబిఐకి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. సిబిఐ కి వెళ్ళిన తరువాత తనతోపాటు భర్తకు వేధింపులు పెరిగాయని, సిబిఐ పైన కేసులు పెట్టడం మొదలుపెట్టారని ఆరోపించారు.



## పోలీసుల తీరు గర్హనీయం

- జై తెలంగాణ అని నినాదం చేస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా
- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగ్రహం
- స్వయంగా ఎస్పీ అంబర్ఖాతో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పరకాలలో జై తెలంగాణ అన్నందుకు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసుల తీరుపైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పరకాల ఘటనలో గాయపడిన పార్టీ కార్యకర్తలను శుక్రవారం చలో మేడిగడ్డ కు వెళుతున్న సందర్భంగా మార్గమధ్యలో కలిసి పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. వెంటనే జిల్లా ఎస్పీ అంబర్ఖాతో ఫోన్‌లో మాట్లాడారు. కొంతమంది స్థానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని తప్పుబట్టారు. కార్యకర్తలను పోలీసు స్టేషన్లకు పిలిపించి వేధిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోమని స్పష్టంచేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని... పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఉద్యమంలో ఇలాంటి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడ్డ పార్టీ మనదని గుర్తుచేశారు. స్థానిక పోలీస్ అధికారిని సస్పెండ్ చేసినా, పార్టీ కార్యకర్తలపైన పోలీసుల దమనకాండ ఆగడం లేదని ఈ సందర్భంగా పరకాల నేతలు కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. పరకాలలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షగట్టిన పోలీసులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఢిల్లీ వరకు వెళతామని, న్యాయస్థానాలతోపాటు మానవహక్కుల సంఘాలను ఆశ్రయించి వారిపై చర్యలు తీసుకునే వరకూ పోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టంచేశారు. పరకాల వంటి సంఘటనలు రాష్ట్రంలో ఎక్కడ పునరావృతమైనా పార్టీ యంత్రాంగం చూస్తూ ఊరుకోబోదమని కేటీఆర్ స్పష్టంచేశారు.

# సవాళ్ళను అధిగమిస్తున్నాం



- త్వరలోనే రైతు కమిషన్, విద్యా కమిషన్
- కౌలు రైతుల రక్షణపై అఖిల పక్ష సమావేశం
- పంటల బీమా అమలు చేసేందుకు నిర్ణయం
- నియోజకవర్గాల్లో సంక్షేమ గురుకుల ప్రాంగణాలు
- పౌర సమాజం ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: త్వరలోనే రాష్ట్రంలో రైతు కమిషన్, ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. మన విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని అన్నారు. రైతులు, కౌలు రైతుల సాధక బాధకాలు, వాళ్ల సంక్షేమం, వ్యవసాయ రంగంలో సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ తగిన సలహాలు సూచనలు అందిస్తుందని అన్నారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టాగోష్టి ముచ్చటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్ ను తెరిచామని, ప్రజా భవన్ ను ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు అనువుగా అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకే ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుత్ పరిస్థితి, సాగునీటి రంగం పరిస్థితి పై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు. మహిళలు, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. రైతులు, నిరుద్యోగులకు మేలు చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతామన్నారు. ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, రమ మేల్కొటే, ప్రొఫెసర్ రియాజ్, ప్రొఫెసర్ పురుషోత్తం, గాదె ఇన్నయ్య, తదితర ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. కౌలు రైతుల రక్షణ కు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అందరి సూచనలు , సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలనే ఆలోచనలను పంచుకున్నారు. రైతు భరోసా అనేది రైతులకు పంటలకు పెట్టుబడి సాయంగా అందించేదని, రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. నిస్సహాయులకు, నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పిన దానికంటే ఎక్కువ సాయం చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉందని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందని, అన్ని పంటలు విస్తరించేలా రైతులు సరికొత్త విధానాలను అనుసరించాలని అన్నారు. రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాలయాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలను వేర్వేరు చోట్ల కాకుండా, దాదాపు 25 ఎకరాల్లో ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా కొడంగల్ లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ నెలకొల్పుతామని అన్నారు. దశల వారీగా అన్ని నియోజకవర్గాలకు విస్తరిస్తామని అన్నారు. దీంతో కుల, మత వివక్ష తొలిగిపోతుందని అన్నారు. విద్యార్థుల ప్రతిభా పాటవాలతో పాటు పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేసినట్లు సీఎం గుర్తు చేశారు. గ్రూప్ 1, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలయ్యాయని చెప్పారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామన్నారు.

## జీరో బిల్లు షురూ

- తెలంగాణలో అమల్లోకి వచ్చిన గృహలక్ష్మి పథకం
- ఇప్పటికే రూ.2418 కోట్లు కేటాయించిన ప్రభుత్వం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకం (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ పథకం కింద వినియోగదారులకు జీరో బిల్లుల జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. మీటర్ రీడర్లు ఇంటింటికీ వెళ్లి రీడింగ్స్ తీసి 200 యూనిట్లలోపు బిల్లు వచ్చిన వినియోగదారులకు జీరో బిల్లులు అందజేస్తున్నారు.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని తెల్లరేషన్ కార్డుతో, ఆధార్ కార్డు అనుసంధానం చేసుకున్న వారికి జీరో బిల్లులను అందిస్తున్నట్లు డిస్కంలు తెలిపాయి. మార్చి 1 నుంచి జీరో బిల్లులు అందజేస్తున్నట్లు మీటర్ రీడర్లు తెలిపారు. జీరో బిల్లులు రాని వారు తిరిగి జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లో, ప్రజావాణి పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలని డిస్కంలు సూచించాయి.కాగా, ప్రతి నెల 20వ తేదీ లోపు డిస్కంలకు గృహజ్యోతి రాయితీలను ప్రభుత్వం చెల్లించనుంది. కాంగ్రెస్ ప్రజాపాలనలో ఉచిత విద్యుత్ కోసం మొత్తంగా 81.54 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో గృహజ్యోతి పథకానికి రూ.2418 కోట్లు కేటాయిస్తూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ప్రభుత్వం అందజేయనున్నట్లు ప్రకటించింది. గృహజ్యోతి పథకానికి కేటాయించిన నిధులను అమలు చేసేందుకు సత్వర చర్యలు చేపడుతున్నామని భట్టి విక్రమార్క గతంలో తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 27న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గృహజ్యోతి పథకానికి శ్రీకారం చుట్టారు. మార్చి 1వ తేదీనుంచి అమల్లోకి రానున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే వినియోగదారులకు ఇవాళ జీరో బిల్లులను అందజేశారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్కార్ సూచించింది. అలాగే, పట్టణాలు, నగరాల్లో ఇళ్లు అద్దెకు ఇచ్చిన యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. యజమానుల పేరున ఉన్న ఇంటి కనెక్షన్, అద్దెకు ఉండే వారి పేరు మీద మార్పు చెందదని, అద్దెకున్న వారిని అప్లికేషన్ చేసుకోవద్దని ఒత్తిడి చెయ్యాల్సిన అవసరం లేదని అన్నారు. వారికి రేషన్ కార్డు ఉండి, సగటుగా 200 యూనిట్ల వరకూ విద్యుత్ వినియోగిస్తే దరఖాస్తు చేసుకోనివ్వాలని సూచించారు.

## కెన్యాలో డబ్ల్యూటీఐటీసీ బృందం పర్యటన

- భారత రాయబారి నాంగ్యా ఖంపాతో కీలక సమావేశం
- కొంజా ఐటీ పార్క్ సందర్శించిన సందీప్ మఖ్తల బృందం
- కంప్యూటర్ సొసైటి ఆఫ్ కెన్యా ప్రతినిధులతో విందు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: వరల్డ్ తెలుగు ఐటీ కౌన్సిల్ (డబ్ల్యూటీఐటీసీ) బిజినెస్ ఎక్స్పాన్షన్ టూర్లో భాగంగా కొనసాగుతున్న ఆఫ్రికా దేశాల పర్యటనలో కీలక ఒప్పందాలు కుదిరాయి. కంప్యూటర్ సొసైటీ ఆఫ్ కెన్యా, కొన్జా టెక్నోపోలీస్ తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కెన్యా రాజధాని నైరోబీలో పర్యటించిన సందర్భంగా కెన్యాలో భారత హైకమిషనర్ నామ్గ్యా సి.ఖంపా నేతృత్వంలోని అధికారులు డబ్ల్యూటీఐటీసీ చైర్మన్ సందీప్ మఖ్తల సారథ్యంలోని బృందానికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికారులు, వివిధ వేదికలతో ప్రాథమిక చర్చలు విజయవంతంగా జరిగాయి. తదుపరి దశల్లో పలు ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు.ఆఫ్రికాలోని కీలక దేశాల్లో ఒకటైన కెన్యాలో తెలుగు రాష్ట్రాలలోని టెక్నాలజీని, వ్యాపార అవకాశాలను అనుసంధానం చేసేందుకు డబ్ల్యూటీఐటీసీ చైర్మన్ సందీప్ మఖ్తల సారథ్యంలోని బృందం పర్యటించింది. ఈ సందర్భంగా కెన్యాలో భారత హైకమిషనర్ నామ్గ్యా సి.ఖంపా నేతృత్వంలోని అధికారులు మరియు వివిధ వేదికల బృందం సాదర స్వాగతం పలికి బిజినెస్ ఎక్స్పాన్షన్ టూర్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సందీప్ మఖ్తల నాయకత్వంలోని బృందం అధికారులు, వివిధ వేదికలతో విజయవంతంగా ప్రాథమిక చర్చలు జరిపింది. భారతదేశంలోని వివిధ నూతన టెక్నాలజీలు, అందుబాటులో ఉన్న వ్యాపార అవకాశాలు, తెలుగు వారి సారథ్యంలోని టెక్నాలజీల గురించి వివరించారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్

- దేశాన్ని, రాష్ట్రాన్ని మరో వందేళ్లు పాలించే సత్తా పార్టీకి ఉంది
- ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- ప్రజలకు సంక్షేమ పాలన అందజేస్తాం
- పదేళ్లు భ్రమలు కల్పించి పబ్బం గడపాలనే ఉద్దేశ్యం అసలే లేదు
- ఉప ముఖ్యంత్రి మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎవరినీ మోసం చేయాలన్న ఆలోచన తమకు లేదని, పదేళ్లు ప్రజలకు భ్రమలు కల్పించి పబ్బం గడపాలనే ఉద్దేశ్యం అంతకంటే లేదని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... వందేళ్ళకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ మరో వందేళ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలించి ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రజల్ని మోసం చేసి పాలన సాగిస్తే రానున్న రోజులలో ఇంటికి పంపిస్తారని, ప్రజలకు అంకితమై పని చేయాలన్నది కాంగ్రెస్ లక్ష్యమని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పిందే చేస్తాం... చేసేదే చెబుతామని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే పేదలకు 200 యూనిట్ల విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు. రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఆర్థికంగా నిలబెట్టేందుకు డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు గత ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడ్డారని... కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజుల్లోనే గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటనూ నెరవేర్చుతామన్నారు. మధిర నియోజకవర్గ ప్రజల ఓటుకు గౌరవం తెచ్చే విధంగా పని చేస్తానని భట్టివిక్రమార్క అన్నారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి కారణం తన నియోజకవర్గ ప్రజలే అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వంలో మంత్రులుగా కంకణబద్ధులై పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిందని... కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

## దేశమంతా మోడీ మాయ

- మూడోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్న దేశం
- బిజెపి రెండు సీట్ల నుండి మూడోసారి అధికారాన్ని చేపట్టబోతోంది
- ప్రపంచంలోనే దేశ ప్రతిష్ఠను నిలబెట్టిన యోధుడు మోడీ
- ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం దేశమంతా మోడీ మాయ నడుస్తుందని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు.విజయసంకల్ప యాత్రలో భాగంగా స్టేషన్ ఘన్పూర్ లో పాల్గొన్న ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984 లో దేశంలో బిజెపి రెండు సీట్లు గెలిస్తే ఒక సీటు ఇచ్చింది మన తెలంగాణ. హనుమకొండ పార్లమెంట్. ఆనాటి బీజేపీ నాయకుల ఆలోచన ఇప్పుడు పరిపక్వతకు వచ్చింది. మొన్న వేసిన ఓటు చిన్న ఓటు ఇప్పుడు వేయబోయే ఓటు పెద్దఓటు మోదీ ఓటు అని ప్రజలు అంటున్నారు. ఈ ఎన్నికల్లో జెండాతో సంబంధం లేదు మోదీని గెలిపించడమే లక్ష్యం అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల సొంత ఇంట్లో వారు కూడా మోదీ గారికి ఓటు వేస్తాం అంటున్నారు. నిశ్శబ్ద విప్లవం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉంది. ప్రజలందరూ మోదీ కే మా మద్దతు అంటున్నారు.మోదీ నాయకత్వంలో ఈ దేశం ఎదిగింది. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా నేను భారతీయున్ని అని గల్లా ఎగురవేసుకొనేలా చేసిన వారు మోదీ. ఒకే దేశంలో రెండు చట్టాలు ఉంటే 370 ఆర్టికల్ రద్దు చేసి భారత పతకాన్ని ఎగురవేసిన నేత మోదీ. మోదీ పాలనలో పాకిస్థాన్, ఇంకా పక్క దేశాలు మనవైపు కన్నెత్తి చూడాలంటే భయపడుతున్నారు. అమెరికా, చైనా కంటే వేగంగా డిజిటల్ పేమెంట్స్ వినియోగిస్తున్న దేశం భారత దేశం. సఫాయి కార్మికుల కాళ్లు కడిగి వారి గౌరవం పెంచిన నాయకుడు మోదీ. ఉమన్ బిల్ తీసుకువచ్చి మహిళలకు ఎమ్మెల్యే, ఎంపీలు అయ్యే అధికారాన్ని కట్టబెట్టిన వారు మోదీ.. వచ్చే ఎన్నికల నుండి తెలంగాణలో 119 మంది ఎమ్మెల్యేలలో 40 మంది, 17 ఎంపీల్లో 6 మంది ఎంపీలు మహిళలు అయ్యే అవకాశం మోదీ కలిపించారు. దేశం మరింత గొప్పగా ఎదగాలంటే, సుభిక్షంగా, సురక్షితంగా బ్రతకాలంటే మళ్ళీ మోడీకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలందరినీ కోరుతున్నాం అని ఈటల అన్నారు.



# కుట్రలను తిప్పికొడదాం

- అన్నదాతకు అండగా నిలుద్దాం
- పంటలను ఎండనివ్వొద్దు
- కామధేనువు లాంటి కాళేశ్వరాన్ని కాపాడుకోవాలి
- మూడు పిల్లర్లను సరిచేయండి
- కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ సమాజానికి వివరిస్తాం
- గోబెల్స్ ప్రచారాన్ని చెల్లనివ్వం
- కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో మాజీ మంత్రి కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:రాబోయే రోజుల్లో పంటలు ఎండిపోకూడదంటే,కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లర్లను సరి చేయకుండా కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. శుక్రవారం చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా రెండు బ్యారేజీలను ఈ సందర్భంగా అన్నారం బరాజ్ వద్ద శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నాయకులు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని,కేసీఆర్ ఆదేశాల మేరకు వాస్తవాలు తెలియజేసేందుకు చలో మేడిగడ్డ పర్యటనకు వచ్చామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మేడిగడ్డ, అన్నారం బరాజ్ను సందర్శించాం. కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క సమగ్ర స్వరూపాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేస్తామని పేర్కొన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ బరాజ్ అన్నట్టు కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూడు బరాజ్లు, 15 రిజర్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 273 కిలోమీటర్ల టన్నెల్స్, 1500 కిలోమీటర్ల కెనాల్స్ కలిపితే కాళేశ్వరం అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లాభం జరగబోయే ఆయకట్టు రైతాంగానికి వాస్తవాలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. 1.6 కి.మీ. మేడిగడ్డ బరాజ్లో 83 పిల్లర్లు ఉన్నాయి. అందులో మూడు పిల్లర్లు వద్ద సమస్య వస్తే మొత్తం కాళేశ్వరం వృథా అయిందని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతాం. మేడిగడ్డ బరాజ్ను మరమ్మతులు చేసి నీళ్లు విడుదల చేయాలి. బీఆర్ఎస్పై బురద జల్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన జరుగుతున్న గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలకు వివరించేందుకే చలో మెడిగడ్డ కార్యక్రమాన్ని చేపట్టాం.నల్లగొండ సభలో కెసిఆర్ చెప్పినట్టుగానే ఈరోజు వచ్చి ప్రజలకు కాంగ్రెస్ అసత్య ప్రచారాలను వివరిస్తున్నాం.కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని ఆవిష్కరించే, అసలు నిజాలను ప్రజలకు చెప్పే క్రమంలో ఈరోజు పర్యటన మొదటి అడుగు మాత్రమే.దీని తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న మిగిలిన అన్ని ప్రాజెక్టులను, రిజర్వాయర్లను, కెనాలను, టన్నెళ్ళను కాలువలను ప్రజలకు వివరించేందుకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తాం.

ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో... ఒక్క మేడిగడ్డలో.. మూడు పిల్లల్లో వచ్చిన సమస్యను పట్టుకొని లక్ష కోట్లు వృథా అన్న తీరుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక దుర్మార్గమైన ప్రచారం చేస్తుంది.ఈ దుర్మార్గమైన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రచారాన్ని తిప్పి కొడతాం.రాబోయే రోజుల్లో రైతన్నల పంటలు ఎండవద్దు అంటే కాలేశ్వరం ప్రాజెక్టు నీళ్ళే దిక్కు.మాతోపాటు వచ్చిన ఇంజనీరింగ్ నిపుణులు కూడా కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించారుఅంటూ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి


- లేదంటే అఖిల పక్షాన్ని పిలవాలి
- మేము సూచనలు చేస్తాం
- అన్నారం సభలో మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బిఆర్ఎస్‌ను పడగొట్టేందుకు, కాళేశ్వరం పడగొట్టే కుట్రను రేవంత్ రెడ్డి చేస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీ సందర్శన అనంతరం అన్నారం బ్యారేజ్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్ట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన సభలో హరీష్ రావు మాట్లాడారు.రైతు ప్రయోజనాలను దెబ్బ తీస్తే మేము ఊరుకోమన్నారు.మేడి గడ్డ తెలంగాణ భవిష్యత్ కు సంబందించిన సమస్య,వెంటనే మేడి గడ్డ రిపేర్ చేసి వానాకాలం లోపు రైతులకు నీళ్ళు ఇవ్వాలన్నారు.తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఇబ్బందులు కలిగితే కేసీఆర్ ఊరుకోడన్నారు.మేడి గడ్డ కు వెళ్తున్నాం అంటేనే కాంగ్రెస్ పోటీ యాత్రలు చేస్తుందన్నారు.నల్గొండలో సభ తో కృష్ణ జలాల పై ప్రభుత్వం వెనక్కి తగ్గింది.మేడి గడ్డ రి పెర్ చేస్తామని ఉత్తమ కుమార్ చెప్పారంటే మా యాత్ర సక్సెస్ అయింది.గత ప్రభుత్వాలను బద్నాం చేయాలనేది తప్ప వేరే కనిపించడం లేదు.గోబెల్స్ ప్రచారం చేస్తూ కాలాన్ని వెళ్లదీస్తున్న ప్రభుత్వం ఎద్దైన ఉందా అంటే ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే.కాళేశ్వరం వంద కంపోనెంట్లలో మేడి గడ్డ ఒకటి.మూడు పిల్లర్లు కుంగితె ప్రాజెక్ట్ మొత్తం వ్యర్థం అయిందని అనడం దారుణం.రానున్న వానాకాలం లోపే మేది గడ్డ రిపేరు చేసి రైతులను ఆదుకోవాలి.రాజకీయాలకు ఇది సమయం కాదు.రైతుల జీవితాలతో ఆడుకోవద్దు, వానాకాలం లోపు నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అన్నాడు.అందుకే కాళేశ్వరం పై కుట్రలు చేస్తున్నారు.ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర రేవంత్ రెడ్డికి లేదు, కనీసం పరిపాలనలో అయిన నిజాయితీ నిరూపించుకోవాలిఅని హరీష్ రావు పేర్కొన్నారు.

## విదేశీ విద్యా స్టై ఫండ్ అర్హులందరికి ఇవ్వాలి

- బిసి/ఎస్సి/ఎస్టి/ ఈబిసి ఫీజుల బకాయిలు 5వేల కోట్లు చెల్లించాలి
- బి.సి డిమాండ్లకై బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్ కృష్ణయ్య చర్చలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిసి కాలేజీ హాస్టళ్ళ మెస్ బిల్లులు ఇంటి అద్దె బిల్లుల, కరెంట్ బిల్లుల చెల్లించాలని, విదేశీ విద్యా స్టై ఫండ్ అర్హులందరికి ఇవ్వాలని, బిసి/ ఎస్సి/ ఎస్టి/ ఈబిసి ఫీజుల బకాయిలు 5వేల కోట్లు చెల్లించాలని మరియు ఇతర బి.సి డిమాండ్లకై బి.సి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చర్చలు జరపడం జరిగింది. ఈ చర్చలలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య, వేముల రామకృష్ణ, ఉదయ్, శ్రీనివాస్ యాదవ్, మోడి రాందేవ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ గత 10 నెలలుగా బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లులు- సంవత్సరం నుండి అద్దె భవనాల బిల్లులు, కరెంట్ బిల్లులు చెల్లించడం లేదు. దీని మూలంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసే పరిస్థితి ఏర్పడింది. దాదాపు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. సంవత్సరం నుండి అద్దె చెల్లించడం లేదు. విపరీత జాప్యం మూలంగా అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత సంవత్సరం నుండి పెండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై ఉంటుందని అన్నారు..అలాగే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విదేశాలకు వెళ్ళి ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకు కోర్సు కు 20 లక్షల రూపాయల స్టై ఫండ్ మంజూరు చేస్తున్నారు. రాష్ట్రంలో బి.సి. లకు 300 మందికే స్టై ఫండ్ మంజూరు చేస్తున్నారు. బీసీలకు ఇది ఏ మాత్రం సరిపోవడం లేదు. ఇంకా 90% మందికి రాక ఇబ్బంది పడుతున్నారు. తెలివితేటలు యుండి చదువులలో మెరిట్ యుండి కూడా ఆర్థిక సహాయం లేకపోవడంతో విదేశాలకు వెళ్లలేకపోతున్నారని అన్నారు. విదేశీ విద్యాను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఒకసారి విదేశీ విద్యాకు వెళితే అక్కడనే ఉద్యోగం ఉపాది పొందుతున్నారు. దాని మూలంగా మన నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. పైగా మనకు విదేశ మారక ద్రవ్యం వస్తుంది. బీసీలకు ఈ స్కీం కింద అన్యాయం జరిగింది. ఒక శాతం జనాభా గల బ్రాహ్మణులకు 100 మందికి ఇస్తున్నారు. 10% జనాభా గల మైనారిటీలకు 500 మందికి ఇస్తున్నారు. కానీ 52 % జనాభా గల బీసీలకు అన్యాయాన్ని 300 గుర్తించి వెంటనే అర్హత గల బీసీలకు దేశ విదరున్న అన్యాయం నంజురు చేయగలరని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర కాలను మర్పు చదివే బిసి/ ఈబిసి/ ఎస్సీ/ఎస్టి విద్యార్థుల 5వేల కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఫీజులు బడ్జెట ప్రభుత్వం విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారు.

75,021 కోట్ల రూపాయలతో దేశవ్యాప్తంగా కోటి ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసే ప్రధాన మంత్రి-సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి కేంద్ర మంత్రివర్గం ఫిబ్రవరి 29 నాడు ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 22 జనవరి 2024న ప్రకటించారు . సామాన్య మధ్యతరగతి ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గించడమే ఈ కొత్త పథకం ఉద్దేశం. ఇళ్లల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్‌ని ఏర్పాటు చేయడం ద్వారా 1 కోటి మంది ప్రజల విద్యుత్ బిల్లు ఖర్చులను సున్నాకి తగ్గించడం ఈ పథకం లక్ష్యం. భవిష్యత్తులో ఇతర వనరుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తుపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం కూడా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన లక్ష్యం.

ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకం ప్రయోజనం 2 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు అందించబడుతుంది. దీని కింద పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఇళ్ల పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. ప్రజల ఇళ్ల విద్యుత్ బిల్లులను తగ్గించడమే కాకుండా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 300 యూనిట్ల వరకు వినియోగదారుడు ఉచితంగా వాడుకోవచ్చు. మిగులు విద్యుత్‌ను డిస్కమ్‌లకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చు. కొంతమంది సంక్షేమ సంఘాలు బృందాలుగా ఏర్పడి 500 కిలోవాట్ల వరకు గ్రూప్ టాప్ సోలార్ సిస్టంను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ పథకం 2023-24 నుండి 2026-27 వరకు నాలుగేళ్లలో అమలవుతుంది. 2025 కల్లా కేంద్ర

## కోటి ఇళ్ళల్లో వెలుగులివ్వనున్న సూర్యాఘర్

కార్యాలయాలు అన్నింటి పైన ఇటువంటి వ్యవస్థను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తోంది. ప్రతిపాదిత పథకం వల్ల రెసిడెన్షియల్ సెక్టార్‌లో రూఫ్‌టాప్ సోలార్ ద్వారా 30 గిగావాట్ సౌర సామర్థ్యం అదనంగా 1000 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. 3 కిలోవాట్ వ్యవస్థ ఒక ఇంటికి సగటున 300 యూనిట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి చేయగలదు. ఈ పథకం 75,021 కోట్ల రూపాయలతో ప్రతి ఇంటికి 1 కిలోవాట్ సిస్టమ్‌కు 30,000 రూపాయలు, 2 కిలోవాట్ సిస్టమ్‌కు 60,000 రూపాయలు మరియు 3 కిలోవాట్ లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు 78,000 రూపాయలు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుంది . మిగిలిన మొత్తానికి ఎటువంటి గ్యారెంటీ లేకుండా బ్యాంకు నుండి రుణం పొందవచ్చును. ప్రజల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఇవ్వబడే గణనీయమైన సబ్సిడీల నుండి భారీ రాయితీతో కూడిన బ్యాంకు రుణాల వరకు ప్రజలపై ఎటువంటి వ్యయ భారం లేకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ధారిస్తుంది. అన్ని వాటాదారులను జాతీయ ఆన్‌లైన్ పోర్టల్‌లో విలీనం చేస్తారు. ఇది మరింత సౌకర్యంగా ఉంటుంది. ఈ పథకంనకు పునరుత్పాదక ఇంధన సేవా సంస్థ (రెస్కో -ఆర్ ఇ యస్ సి ఒ ) ఆధారిత మోడళ్లకు చెల్లింపు భద్రత కోసం ఒక భాగాన్ని మరియు అలాగే ఆర్టియస్ వినూత్న ప్రాజెక్టుల కోసం నిధిని అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను స్వీకరించడానికి రోల్ మోడల్‌గా వ్యవహరించడానికి ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ విలేజ్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ పథకాన్ని అట్టడుగు స్థాయిలో ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, పట్టణ స్థానిక సంస్థలు మరియు పంచాయతీలు తమ అధికార పరిధిలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లను ప్రోత్సహించబడతాయి.

ఈ పథకం ద్వారా, గృహాలు విద్యుత్ బిల్లులను ఆదా చేయగలవు మరియు డిస్కమ్‌లకు మిగులు విద్యుత్‌ను విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందగలవు. దీని ఫలితంగా రూఫ్‌టాప్ సిస్టమ్‌ల యొక్క 25 సంవత్సరాల జీవితకాలంలో 720 మిలియన్ టన్నుల కార్బన్డయాక్సైడ్ సమానమైన ఉద్గారాలను తగ్గించవచ్చు. ఈ పథకం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది. సుదూర ప్రాంతాలు మరియు విద్యుత్తు చాలా ఖరీదైన రాష్ట్రాల్లో నివసించే ప్రజలు ఈ పథకం యొక్క పూర్తి ప్రయోజనం పొందబోతున్నారు.

ఈ పథకం తయారీ, లాజిస్టిక్స్, సరఫరా గొలుసు, అమ్మకాలు, సంస్థాపన మరియు ఇతర సేవలలో దాదాపు 17 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా వేయబడింది. ఇది ఉపాధి కల్పనకు దారి తీస్తుం

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**

**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## అయ్యా ..రెవెన్యూ మంత్రిగారు .. మీదాకా వస్తేనే మీరు నోరు విప్పుతారా !

ప్రభుత్వానికి చెందిన భూములు దొంగ బాబాలు ఆక్రమించి ఆశ్రమలపేరుతో మోసంచేస్తుంటే పట్టించుకోరా ! ప్రకాశం జిల్లా (ప్రస్తుతం నెల్లూరు జిల్లా ) గుడ్లూరు మండలం చేవూరు లో కోట్లాది రూపాయల సాగుచేరువు భూమి , అటవీశాఖ భూములను , రామదూత అనే ఒక దొంగస్వామీ ఆక్రమించి ఆశ్రమం పేరుతో మోసంచేస్తున్నాడు. ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకోగా చివరి కి అప్పటి ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉషారాణి గారు 2021 ఏప్రిల్ నెల లో 15358 /2014 క్రింద ప్రకాశం కలెక్టర్ కు తక్షణమే ఆక్రమణ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆదేశం ఇచ్చింది. కలెక్టరు పట్టించుకొలేదు. ముఖ్యమంత్రి కార్యాలయానికి , ప్రిన్సిపల్ సెక్రటరీకి , సిసిఎల్ఏ కి , చివరి కి గవర్నరుకు కార్యాలయానికి , ప్రిన్సిపల్ సెక్రటరి అదేశాలు కలెక్టరు అమలు జరపలేదని లేఖలువ్రాయటం జరిగింది . ఐనా ఈరోజువరకు ప్రిన్సిపల్ సెక్రెటరీగారి అదేశాలు అమలుకాలేదు. కలెక్టరు ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలను అమలు జరపటం లేదని మీకు 17/4/2022 నాడు లేఖ వ్రాయటం జరిగింది. మీరు అధికారులకు దీని సంగతి చూడమని నా లేఖను ఫార్వర్డ్ చేశారు. అంతవరకు సంతోషం. అయితే ఇంతవరకు అతీగతీ లేదు. కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను దొంగలు ఆక్రమించి అనుభవిస్తుంటే మీరేమీ ఒరగబెట్టారు ? అందుకే మీదా కా వస్తేనే పెడబొబ్బలు పెడతారా ? అని ప్రశ్నిస్తు న్నాము. ఎటు రెండు నెలల్లో దిగి పోతున్నారు కనుక , ఇప్పటికైనా ...ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలు అమలు పరచేవిధంగా చర్యలు తీసుకున్నట్లయితే , చివరి లో అయినా మీకు మంచి పేరు వస్తుంది.

# బాలలపై చీకటి గాయాలు ఆగేదెప్పుడు...?!

పాణిగ్రాహి రాజశేఖర్
9951185876

■ అభం, శుభం తెలియని చిన్నారులపై ఉపాధ్యాయుల లైంగిక దాడులు ■ అజ్ఞాన తిమిరాలను పారదోలి విజ్ఞాన జ్యోతులను వెలిగించాల్సిన వారి దాష్టికాలు ■ వేల సంఖ్యలో బయట ప్రపంచానికి తెలియని సంఘటనలు ■ అత్యాచార కేసుల లో 25 శాతానికి పైగా బాధితులు పిల్లలు ■ ఫోక్సో . లైంగికదాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టినా ఫలితాలు శూన్యం ■ తిరిగి వారిని విధులలోకి చేర్చుకోవటంతో అవే ఘటనలు పునరావృతాలు

మనవరాలి వయస్సు ఉన్న బాలికపై ప్రధానోపాధ్యాయుడి లైంగిక దాడి..మరుగుదొడ్డిలో విద్యార్థినితో ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన.. అభం శుభం తెలియని చిన్నారిపై మాస్టారు వెకిలి చేష్టలు... అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న కీచక టీచర్ వికృత చేష్టలు. ..అంగన్వాడీ కేంద్రం లోనే నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి. ఇవి నేను రాస్తున్నది కాదు... నేడు ప్రముఖ దినపత్రికల్లో... టీవీ మాధ్యమాల్లో ప్రధాన భూమికతో వస్తున్న వార్తాకథనాలు. ఇది చూస్తుంటేనే ఒళ్లు గగుర్పొడిచేలా ఉంటే... ఇక ఆ బాధను అనుభవిస్తున్న చిన్నారుల మానసిక పరిస్థితి ఏలా ఉంటుందో అనేది ఊహించడానికే చాలా ఆందోళనగా ఉంది. సభ్య సమాజం తలదించుకునేలా ఉన్న ఈ పరిస్థితులపై మరింత లోతుగా వెళ్లి చూస్తే అనేక లోపాలు... ప్రతి చర్యలు, అమలు అవుతున్న శిక్షలు ఇవేమీ చాలవన్నట్లుగా కనిపిస్తోంది.విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉన్న గురువులు వక్రమార్గం పడుతున్నారు. కామోన్మాదంతో పేట్రేగిపోతున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉంది. ఆది నుంచి అతివలదే కీలక స్థానం. మహిళలనే మహారాణులుగా, ఆదిపరాశక్తులుగా పూజించే జాతి మనది.నారీమణులకే అన్నింటా అగ్రతాంబూలం ఇచ్చే సంస్కృతి మనది. అటువంటి సమాజంలో ఉండి కూడా అభం శుభం తెలియని బాలికల పట్ల కొందరు ఉపాధ్యాయుల వికృత చేష్టలు జుగుప్స పుట్టించేలా ఉంటున్నాయి. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అంటూ తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానాన్ని గురువులకు సమాజం కట్టబెట్టింది. అజ్ఞాన తిమిరాలను పారదోలి విజ్ఞాన జ్యోతులను వెలిగించి చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులదే కీలక భూమిక. అటువంటి ఉపాధ్యాయులు కొందరు కీచకులుగా మారుతున్నారు. విద్యార్థులకు వెలుగు దివ్వెగా నిలపాల్సినవారు చిన్నారులతో కామకలాపాలు ఆడుతూ భ్రష్టు పట్టిస్తున్నారు.విద్యార్థినులనులైంగికంగా వేధించి వికృతానందం పొందుతున్నారు. వీరి కామదాహాగ్నికి అభం శుభం తెలియని చిన్నారులే సమిధలవుతున్నారు. సందేహాలను తీర్చే నెపంతో తాకరాని చోట తాకుతూ వికృతానందం పొందడం ఎంత హేయం? మరి కొందరు బాలికలను మరుగుదొడ్లకు తీసుకువెళ్లి వారి కామ వాంఛ తీర్చుకుంటూ గురువు అనే శబ్దానికే చెడ్డపేరు తీసుకువస్తున్నారు. ఇంకొందరు అశ్లీల వీడియోలు పిల్లలకు చూపి స్తూ, అసభ్య పదాలు మాట్లాడుతూ తమ కామ వాంఛలను తీర్చు కుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ కాకుండా దేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అభం, శుభం తెలియని చిన్నారులపై ఉపాధ్యాయులు లైంగిక దాడులకు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. వెలుగులోకి వచ్చిన ఘటనలు కొన్నిమాత్రమే ఉండగా , బయట ప్రపంచానికి తెలియని సంఘటనలు వేల సంఖ్యలో ఉంటున్నాయి. చిన్నారులను బెదిరించో, అదిలించో వారి దారికి తెచ్చుకుంటున్నారు. ఎవరైనా విద్యార్థినులు తమపై జరుగుతున్న అమానుషాన్ని తల్లిదండ్రులకు చెప్పిన సందర్భంలో మాత్రమే ఈ ఘటనలు బయటకు వస్తున్నాయి. పలు ఘటనల్లో లైంగిక వేధింపులు, దాడులకు పాల్పడిన ఉపాధ్యాయులపై తూతూ మంత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు మినహా సర్వీసు నుంచి తొలగింపు వంటి సాహస నిర్ణయాలకు ఉపక్రమించడంలేదు. ఇటీవల ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు జెడ్పీ హైస్కూల్ లో ఉపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రులు దేహశుద్ధి చేశారు. అతను గతంలో కూడా ఇదేతరహాలో ప్రవర్తించడంతో రెండుసార్లు సస్పెండ్ అయినా సదరు ఉపాధ్యాయుడి ప్రవర్తనలో మార్పు రాలేదు. మరో ఘటనలో ఫోక్సో . లైంగికదాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టినా తనకేం కాదంటూ కాలర్ ఎగురవేస్తూ తిరుగుతున్నాడు. సస్పెన్షన్ కాలాన్ని ఎంజాయ్ చేస్తూ తిరిగి విధుల్లో చేరి పాత



బుద్ధినే ప్రవర్తిస్తూ చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్నారు.

ఐదు పదుల వయసులో ఉన్న ఉపాధ్యాయులే అధికంగా ఇటువంటి చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు అనేక ఘటనల్లో బయటపడింది. ఈ వయస్సు వచ్చేటప్పటికి ఉపాధ్యాయులు ఎందుకు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. వారి కుటుంబ నేపథ్యాల ఫలితంగా వారి కోరికలను తీర్చుకోవడానికి చిన్నారులను ఎంచుకుంటున్నారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సక్రమ రీతిలో పాఠాలు చెప్పి చదువుల్లో చిన్నారులను ఉత్తమ శ్రేణిలో నిలపాల్సిన ఉపాధ్యాయులు కొందరు వారిపై లైంగికదాడులకు పాల్పడుతూ వారి జీవితాలను చిదిమేస్తున్నారు.

పిల్లలకి పెద్దలు జననేంద్రియాలను బహిర్గతం చేయడం లేదా పిల్లలను అలానే చేయమని ఒప్పించడం, పెద్దలు పిల్లల జననాంగాలను తాకడం లేదా పిల్లవాడిని తన స్వంతంగా తాకేలా చేయడం, పిల్లలను అశ్లీల చిత్రాలలో చేర్చడం వంటివి పిల్లల లైంగిక దుర్వినియోగం కిందకు వస్తాయని చట్టాలు చెబుతున్నాయి. అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం. అదనంగా, ఫాండ్లింగ్ లేదా ఫింగరింగ్, తాకడం లేదా వోయూరిజం లేదా అలాంటి ఏదైనా ప్రయత్నం కూడా వస్తుందని పేర్కొంటున్నాయి.

భారతదేశంలో అత్యాచారం కేసుల మొత్తం బాధితుల్లో పిల్లలు 25 శాతానికి పైగా ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడవుతోంది. పిల్లలపై అత్యాచారాల ఘటనలు 1990 నుండి పెరుగుతున్నాయి. 1993లో 3,393 చిన్నారులపై అత్యాచారం కేసులు నమోదైతే, 1994లో అది 3,986కి పెరిగింది. రాష్ట్రాల వారీగా చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలను పరిశీలిస్తే, అత్యధికంగా 809 చిన్నారులపై అత్యాచారం కేసుల్లో మధ్యప్రదేశ్ అగ్రగామిగా నిలవగా, ఉత్తర ప్రదేశ్ తర్వాతి స్థానంలో ఉందని నివేదిక పేర్కొంది. ఢిల్లీ ముంబైలలో పదేళ్ల లోపు, 10-16 సంవత్సరాల వయస్సు మధ్య పిల్లలపై అత్యాచారానికి గురైనవారి సంఖ్య ఎక్కువగా నమోదైనట్లు సర్వేల్లో తేలింది.

ఢిల్లీలో CSA అధ్యయనాన్ని నిర్వహిస్తున్నప్పుడు, ఢిల్లీ పోలీసులు పదహారేళ్లలోపు వయస్సు ఉన్న పిల్లలపై జరిగిన వేధింపులు (సెక్షన్ 354, I.P.C) , అసహజ లైంగిక నేరాల (సెక్షన్ 377,I.P.C.) నేరాలకు సంబంధించిన సమాచారం తక్షణమే అందుబాటులో లేదని కనుగొన్నారు. కొన్ని NGOలు CSA చేపట్టిన అధ్యయనాల్లో కూడా సంతృప్తికర ఫలితాలు రాలేదు. బెంగళూరుకు చెందిన సంవాద అనే ఎన్జీవో సంస్థ 348 మంది కాలేజీ అమ్మాయిలపై జరిపిన అధ్యయనం లో 47 శాతం CSA ఉన్నట్లు తేలింది. దాదాపు 45 శాతం. 14 ఏళ్లలోపే లైంగిక వేధింపులకు గురైనట్లు గుర్తించింది. , ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 357 మంది బాలికలపై చేసిన అధ్యయనంలో ఢిల్లీకి చెందిన NGO సాక్షి అనే సంస్థ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. ఆ సంస్థ ఫలితాల్లో 63 శాతంగా తేలింది. పిల్లలు 22 శాతం మంది లైంగిక వేధింపులకు గురికాగా, తీవ్రమైన లైంగిక వేధింపులకు గురైన వారు 29 శాతం మంది ఉన్నారు. . తాజాగా అంగన్ వాడీ కేంద్రంలో నాలుగేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటనపై సభ్య సమాజం నివ్వెరపోతోంది పిల్లలను లైంగిక నేరాలు, ఉల్లంఘనల నుండి ప్రత్యేకించి ఆర్టికల్స్ 34, 35 , 36 కింద రక్షించాలని చట్టాలు చెబుతున్నాయి. . కన్వెన్షన్ ఆర్టికల్ 34 అన్ని రకాల లైంగిక చర్యల నుండి పిల్లలను రక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీలపై ఉంచింది. ఏదైనా చట్టవిరుద్ధమైన లైంగిక చర్యలో పాల్గొనడానికి పిల్లలను ప్రేరేపించడం లేదా బల వంతం చేయడం, వ్యభిచారం ఇతర చట్టవిరుద్ధమైన లైంగిక పద్ధ తులలో పిల్లలను దోపిడీ చేయడం, అశ్లీల ప్రదర్శనలు, మెటీరి యల్ లలో పిల్లల దోపిడీ తదితర అంశాలను ఇందులో ఉదహ రించింది. ఆర్టికల్ 35 ఏ ఉద్దేశ్యంతోనైనా లేదా ఏ రూపంలోనైనా పిల్ల లను అమ్మడం లేదా ట్రాఫిక్ అపహరణను నిరోధించడానికి రాష్ట్రాలు అన్ని చర్యలు తీసుకోవాలని చెబుతోంది. ఆర్టికల్ 36 పిల్లల సంక్షేమానికి సంబంధించిన ఏదైనా అంశాలకు హాని కలిగించే ఇతర అన్ని రకాల దోపిడీల నుండి పిల్లలను రక్షించాలని ఆదేశించింది.

12 ఏళ్లలోపు పిల్లలపై అత్యాచారానికి సంబంధించి, ప్రస్తుత సెక్షన్ 376(2)(ఎఫ్) కనీసం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధిస్తుంది. ఇది జీవితకాల శిక్షతో పాటు, జరిమానా విధించే అవకాశం ఉంది. ఆడ పిల్లలపై జరిగే ఇతర అన్ని రకాల లైంగిక వేధింపులను ఎదుర్కొనడానికి సెక్షన్ 354 సవరణ కోసం లా కమిషన్ సిఫార్సులు చేసింది.

లైంగికదాడులు, అసభ్య ప్రవర్తన, తదితర ఘటనలకు పాల్పడిన ఉపాధ్యాయులపై ఫోక్సో, లైంగిక దాడి చట్టాలతో కేసులు పెడు తున్నా ఈ దాడులు ఆగడం లేదు. ముఖ్యంగా మారుమూల పల్లెలు, ఎస్సీ వాటికల్లోని పాఠశాలల్లో ఈ తరహా చర్యలకు పాల్పడు తున్నారు. కేసులు నమోదు చేస్తున్నా శిక్షలు సక్రమంగా పడకపో వడంతోనే ఈ తరహా నేరాలు అధికమవుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖ చట్టాల్లో సమూల మార్పులు చేయాలి. ఏదైనా పాఠశాలలో ఉపాధ్యాయుడు ఇటువంటి ఘటనకు పాల్పడినప్పుడు అతడికి జైలు శిక్ష విధించడంతో పాటు సర్వీసు నుంచి పూర్తిగా తొలగిస్తేనే కొంతమేర మార్పు వచ్చే అవకాశం ఉంది.

తరగతి పాఠ్యాంశాలతో పాటు ప్రత్యేకంగా నైతిక విలువలు, సమాజంలో చిన్నారులు, అతివలపై జరుగుతున్న అరాచక అత్యాచారాలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉందది. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై చిన్నప్పటి నుంచే అవగాహన ఏర్పరచాలి. ఈ విషయంలో ఆడపిల్లలకు వారి తల్లి ఇంట్లోనే ఒక మాస్టారుగా అవతారమెత్తాలి.వీలు చిక్కినప్పుడల్లా బాలికల శరీరంలో కలిగే సహజసిద్ధమైన మార్పులకు సంబంధించిన అంశాలను వారికి ఎప్పటికప్పుడు తల్లి అవగాహన కల్పించడం, టీనేజ్ వచ్చే సమయానికి మగ స్నేహితులతో ఎలా నడుచుకోవాలో వారికి స్పష్టంగా.. సున్నితంగా తెలియజేయాలి. అంతే కాదు. వారి పిల్లల (మగ, ఆడ) ప్రవర్తనలో కలుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ... తల్లిదండ్రులు ఇద్దరూ సమానమైన బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇంటి నుండి అవగాహన ప్రారంభమైతేనే... సమాజంలో ఎటువంటి పరిస్థితినైనా ధీటుగా ఎదుర్కొనేంత ధైర్య సాహసాలు బాలబాలికలకు నేర్పించడం ఆవశ్యం. అంతే కాకుండా.. మానసిక వైద్యనిపుణులతో అవగాహన సదస్సులు, ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇలా చేయడం వల్ల అభం శుభం తెలియని బాలికలను కాపాడుకోవడమే కాదు. పిల్లల తల్లిదండ్రులు కూడా నిశ్చింతగా జీవించవచ్చు. మార్పునకు శ్రీకారం చుట్టే బాధ్యత మనందరిపైనా ఉంది.

# రాజ్యాధికారం సాధించే దిశగా బహుజనులు ఉద్యమించాలి

■ దేశంలోని అన్ని రాష్ట్రాలలో బీసీ కుల గణన జరగాల్సిందే ■ బీజేపీ సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది ■ పెరుగుతున్న , మహిళలపై, ముస్లింలపై, రైతులపై, కార్మికులపై దాడులు ■ 'కులాల లెక్కలు తేల్చితే అసలు విషయాలు బైటకొస్తాయని భయం ■ ఏటా 1.30 కోట్ల ఉద్యోగాలు సృష్టించి ఇస్తామన్న హామీల అమలు ఎక్కడ? ■ ప్రశ్నించే వారిపై ఎక్కడాలేని సెక్షన్లతో కేసులు.. వేధింపు

డా. యం. సురేష్ బాబు,
9989988912



ఎన్నికలు దగ్గర పడుతున్నాయి, మళ్ళీ అధికారంలోకి రావడానికి రెండు పార్టీలు సిద్ధమవుతున్నాయి. 2.8 శాతం ఉన్న కమ్మ సామాజిక వర్గానికి 34 శాతం సీట్లు ప్రకటించి చంద్రబాబు నాయు డు ముందున్నారు. ఇక 3.2 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 36 సీట్లు కేటాయించి రెండవ స్థానంలో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో బీసీ కుల గణన జరగాల్సిందేనని బీసీ ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామ పక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్న కేంద్రం పట్టించుకోక పోవడం దురదృష్టకరం. కుల గణన అనేది జరిగితే ఎవరు ఎంత శాతం ఉన్నారు తెలుస్తుంది. కులగణన చేపట్టక కేవలం ఎనిమిది శాతం ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జనాభాలో 54 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27 శాతం రిజర్వేషన్ కల్పించారు. జనాభా 54 శాతం ఉన్న అన్ని రంగాల్లో వెనుకబడి పోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ మండల స్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవై శాతం వెనుకబడిన తరగతులలో ఉన్నాయి. బీసీ కుల గణన చేపట్టకుంటే కేంద్రంలోని బీజేపీ సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైం దని మేధావులు హెచ్చరిస్తున్నారు. బీజేపీ సర్కార్ ఇదే నిర్లక్ష్యాన్ని కొనసాగితే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు వేయబోమని స్పష్టం చేశారు.రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి స్పష్టం గా ఉంది. బీసీ కుల గణన చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి, బీసీ జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు. 'కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తేలుతుంది. దేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కుల గణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బీసీల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని బీజేపీ సర్కారు ఆ పని చేయడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల దురదృష్టం ఏమంటే ప్రతిపక్షం అధికార పార్టీలు బీజేపీతో అంటకాగి తిరుగుతున్నాయి. గతంలో ఇడి, బ్యాంకులను ముంచడంలో ప్రధాన పాత్ర పోషించిన తెలుగుదేశం నాయకులు బీజేపీ లో చేరి పునీతులైనారు. పన్నెండు సంవత్సరాల క్రిందట జన్ లోక్ పాల్ బిల్లు పెట్టడానికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రధాన భూమిక పోషించిన గాంధేయవాది అన్నా హజారే గారి ప్రియ శిష్యులు నేడు లిక్కర్ స్కాం లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. సామాన్య మదుపరుల ఆస్తులు లక్షల కోట్లు ఆవిరవుతున్న, ఎల్ఐసి, బ్యాంకింగ్ రంగం కుదేలవుతున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపక్షాలు పట్టుబట్టినా ప్రభుత్వం చలనం లేదు. దేశంలో కుల గణన చేపట్టకుండా, సామాజిక సమగ్రత లేకుండా, మహిళలపై, ముస్లింలపై, రైతులపై, కార్మికులపై దాడులు జరుపుతున్న బీజేపీ ప్రభుత్వంపై నోరుమెదపని నాయకులను ఏమనాలి. జాతీయ ప్రయోజనాలను మరుగుపడినచోట ఉత్పాతాలే మిగులుతాయి. పాఠం నేర్వకపోతే ఏ దేశమైనా మునగక తప్పదు. మన దేశంలో ఆర్థిక వృద్ధి అంచనాలు గత రెండు సంవత్సరాలుగా పేలవంగా ఉన్నాయి ఉద్యోగాలు సృష్టించటమనేది ప్రభుత్వానికి ఎదురయ్యే అతి పెద్ద అవరోధంగా ఉంది. జనాభా రీత్యా ప్రపంచంలో అతిపెద్ద దేశంగా భారతదేశం తన యువ కార్మిక శక్తిని ఇముడ్చు కోవాలంటే ఏటా 1.30 కోట్ల ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుంది. అయితే 2016 నవంబర్‌లో చేసిన నోట్ల రద్దు దెబ్బకు కుదేలైన చిన్న వ్యాపారాలపై జీఎస్టీ అమలుతో మరోసారి గట్టి దెబ్బతిన్నాయి. వాటిలో చాలా వ్యాపారాలు మూతపడ్డాయి. ఫలితంగా లక్షలాది మంది, ప్రత్యేకించి అసంఘటిత రంగంలో వారు ఉద్యోగాలు కోల్పోయారు. దేశంలో వ్యవసాయం, నిర్మాణ రంగం, చిన్న పరిశ్రమలు అతిపెద్ద ఉద్యోగ రంగాలు. ఎందుకంటే కార్మిక శక్తి ఎక్కువ అవసరమైన రంగాలవి. కానీ ఈ మూడు రంగాలూ ఇటీవలి సంవత్సరాలలో ఉద్యోగాలు సృష్టించలేకపోతున్నాయి. మన దేశానికి స్వతంత్రం వచ్చాక వృత్తిదారుల బతుకులు ఉన్నత స్థితికి చేరాల్సిందిపోయి, నీచ స్థితికి చేరడం మొదలయింది ప్రజలంతా వారి కుల లెక్కలు తీయాలని కోరుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది. రూపాయి ఖర్చు లేకుండా కుల గణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బీసీ జనాభా లెక్కలు బయటకు వస్తే దోపిడీ చేసేవారు అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. 'అందరూ సమిష్టిగా కేంద్రం మెడలు వంచాలి. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి. బీసీల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబీసీల్లో 983 కులాలకు ఐదేండ్లుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు.ప్రధాని మోదీ నేతృత్వంలో చేతగాని పాలన సాగుతుంది, వ్యవస్థలన్నీ పతనమై పోయాయి, నిరుద్యోగం 8.4 శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాళా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే, కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్ఏఎల్ ప్రైవేటు పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయట పడాలి. బీసీల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 54% బీసీలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే బీజేపీ గద్దె దిగి పోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతో పాటు బీసీలకు వచ్చే వాటా కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ" అని,రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) %ఽ% 16(4) లో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబీసీ వర్గాలకు ఎక్కడ నుండి వచ్చింది. రిజర్వేషన్ కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే, కేంద్రంలో బీజేపీ ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం ఓబీసీ ల జనాభా 54% , అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి 10 శాతం రిజర్వేషన్లా? అసలు ఏ లెక్కల ప్రకారం 10% కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసి ల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేవు పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50% దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబీసీ లకు 54%రిజర్వేషన్ల కోసం పోరాడాలి . సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి, వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి.అన్ని సామాజిక మరియు రాజకీయ శక్తులు, సార్వత్రిక ఎన్నికల్లో, బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికి తీవ్రంగా కృషి చేయాలి. భారతదేశాన్ని ఒక మతతత్వ రాజ్యంగా మార్చే ఆరెస్సెస్ ఎజెండాను తిప్పికొట్టేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులు చర్యలు తీసుకోవాలి. ఫాసిజం మరియు నియంతృత్వం మధ్య గుణాత్మక వ్యత్యాసం మసకబారుతోంది. ఫాసిజం కూడా నియంతృత్వమే, కానీ ప్రతి నియంతృత్వం ఫాసిజం కాదు. ఫాసిజం సమాజంలో కొన్ని విభాగాలను మైనారిటీ వర్గాలు 'ఇతరులు'గా ప్రదర్శిస్తుంది. ఇది మైనారిటీలను 'మెజారిటీ ప్రజలకు' శత్రువులుగా చిత్రీకరిస్తుంది. ఇది దేశ అభివృద్ధికి అవరోధాలుగా మరియు దేశ భద్రతకు ముప్పుగా చూపుతుంది.' ఫాసిస్ట్ శక్తులు మైనారిటీలకు వ్యతిరేకంగా మెజారిటీ ప్రజానీకాన్ని సమీకరించి జాతి ప్రక్షాళన వరకు కూడా వెళ్తాయి. ఈ దేశ మూలవాసుల సంస్కృతి, ఆర్థిక శక్తిని ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపినప్పుడే బహుజనులు బాగుపడతారు. దళితులు మరియు దళితేరుల మధ్య వైషమ్యాలు పెంచి పోషిస్తున్న హైందవ పార్టీలను ఆటకట్టించాలి. అలాగే వెనుకబడిన తరగతులు, ఎస్సీ , ఎస్టీ, మైనారిటీ తో కలిసి కాపులు, ప్రాతినిధ్యం లేని కులాలు సంఘటితమై ముందుకు నడవాలి. సీట్లు యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి రావాలి. వామపక్ష మరియు ఇండియన్ కాంగ్రెస్ ఇండియా కూటమిలో చేరి సంఘటితంగా ఐక్య ఉద్యమాలు నిర్మించినప్పుడు బహుజనులకు భవిష్యత్తు ఉంటుంది. అవకాశవాద మతోన్మాద పార్టీలకు బుద్ధి చెప్పాలి.

## ది అల్టిమేట్ రైడింగ్ ఎక్స్‌పీరియన్స్

భారతదేశంలో అందరూ అత్యంత ఆసక్తిగా వేచి చూస్తున్న రైడింగ్ ఎక్స్పీరియన్స్-బిఎండబ్ల్యూ మోటోరాడ్ సఫారినిబిఎండబ్ల్యూ మోటోరాడ్ ప్రారంభించింది బిఎండబ్ల్యూ మోటోరాడ్ మోటార్సైకిల్ యజమానుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బిఎండబ్ల్యూ మోటోరాడ్ సఫారి ప్రపంచవ్యాప్తంగా అల్టిమేట్ రైడింగ్ ఎక్స్పీరియన్సను అందిస్తుంది. విక్రమ్ పవాహ్, ప్రెసిడెంట్, బిఎండబ్ల్యూగ్రూప్ ఇండియా మాట్లాడుతూ, మోటార్సైక్లింగ్ అనేది ప్రయాణానికి అతీతంగా ఉంటూ, వ్యక్తిగత అభిరుచులను ఆవిష్కరించుకుని అన్వేషించుకునేందుకు, ఎప్పుడూ చూడని భూభాగాలను గుర్తించి వెళ్లేందుకు, అసమానమైన స్వేచ్ఛను స్వీకరించేందుకు ఒక ప్రత్యేకమైన మార్గాన్ని అందిస్తుంది. బిఎండబ్ల్యూమోటోరాడ్ ప్రతి రైడర్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనుభవాల విస్తృత ప్రపంచాన్ని అన్లాక్ చేస్తుంది. బిఎండబ్ల్యూ మోటోరాడ్ సఫారి తమ మోటోరాడ్ మోటార్సైకిళ్ల సామర్థ్యాలను పూర్తిగా ఉపయోగించుకునేలా యజమానులకు సాధికారత కల్పిస్తూ వినూత్న సాహసాలను ఆవిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.








## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లేడీస్ ఫస్ట్ గోల్డ్ లోన్ మేళా

హైదరాబాద్: దేశంలోని అతిపెద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలలో ఒకటైన ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ మహిళా కస్టమర్ల కోసం మాత్రమే ప్రత్యేకమైన లేడీస్ ఫస్ట్ గోల్డ్ లోన్ మేళా ప్రచారాన్ని ప్రారంభించింది. మార్చి 5 మరియు మార్చి 12, 2024 మధ్య భారతదేశం అంతటా ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ బ్రాంచ్ల నుండి గోల్డ్ లోన్ తీసుకునే కొత్త మహిళా కస్టమర్లందరికీ ఈ పరిశ్రమ-మొదటి చొరవ హామీ ఇవ్వబడిన బహుమతి మరియు జీరో ప్రాసెసింగ్ రుసుమును అందిస్తుంది బంగారు నాణేలతో సహా బంపర్ బహుమతులను కూడా అందిస్తుంది.

విజేతలకు. మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముందు మరియు తర్వాత కొంత కాలం పాటు ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళిక చేయబడింది. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్లో గోల్డ్ లోన్ బిజినెస్ హెడ్ మిస్టర్ సౌరభ్ కుమార్ మాట్లాడుతూ, మహిళా పారిశ్రామికవేత్తలను జరుపుకోవడానికి, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్లో మేము అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారంలో మహిళా రుణగ్రహీతల కోసం భారతదేశం యొక్క మొట్టమొదటి గోల్డ్ లోన్ మేళాను ప్రారంభించాము. రాయితీ వడ్డీ రేట్లు మరియు హామీ ఇవ్వబడిన బహుమతులతో బంగారు రుణాలను పొందేందుకు భారతదేశం అంతటా ఉన్న మహిళా పారిశ్రామికవేత్తలను వారి సమీపంలోని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ శాఖను సందర్శించమని మేము ప్రోత్సహిస్తున్నామన్నారు.

## ఫ్యూచర్ జనరలి ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ ఎండిగా అలోక్ రుంగ్‌తా



ముంబయి : తమ మేనేజింగ్ డైరెక్టర్ సిఇఓగా అలోక్ రుంగ్తాను నియమిస్తున్నామనీ, నియంత్రణ సంస్థల నుంచి అవసరమైన ఆమోదాలను పొందడానికి లోబడి, ఇది 1 ఏప్రిల్ నుంచి అమలులోకివస్తుందని ఫ్యూచర్ జనరలి ఇండియా లైఫ్ ఇన్స్యూరెన్స్ ఈ రోజు ప్రకటించింది. ప్రస్తుతం డిప్యూటీ సిఇఓ మరియు సిఎఫ్ఓగా సేవలు అందిస్తున్న అలోక్ తన అనుభవం, నైపుణ్యాల సంపదను తన కొత్త పాత్రలోకి తీసుకురాబోతున్నారు. 2024 మార్చి 31 వరకూ ఎండి సిఇఓగా వ్యవహరించే బ్రూస్ డి బ్రోయిజ్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ సందర్భంగా జనరలీ సిఇఓ ఇంటర్నేషనల్ జైమ్ అంచుస్టెగుయ్ మెల్గరెజో మాట్లాడుతూ ఎండి సిఇఓగా అలోక్ నియామకం ఫ్యూచర్ జెనరలి ఇండియా లైఫ్ ఇన్స్యూరెన్స్ కు ఒక ముఖ్యమైన ఘట్టం. ఆయన నాయకత్వ నైపుణ్యాలు, విభిన్న మార్కెట్లపై లోతైన అవగాహన కంపెనీని నిరంతర వృద్ధి దిశగా నడిపించడానికి ఆయనకు ఎంతో ఉపయోగపడతాయి. ఒక గ్రూప్గా, మా ఉద్యోగులు తమ పూర్తి స్థాయి సామర్థ్యాన్ని అందుకోవడానికి, అదే సమయంలో తమ ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను, అనుభవాన్ని అందించడానికి రూపొందించిన అభివృద్ధి కార్యక్రమాల్లో మేము నిరంతరం పెట్టుబడి పెడుతున్నాం. అలోక్ ఎదుగుదల ఒక సమర్థవంతమైన ప్రణాళిక విజయానికి నిజమైన నిదర్శనం అని చెప్పారు. జనరలి రీజనల్ ఆఫీసర్ ఇంటర్నేషనల్- ఆసియా రాబ్ లియోనార్డ్ మాట్లాడుతూ ఫ్యూచర్ జనరలి ఇండియా లైఫ్ ఇన్స్యూరెన్స్ కు తన అసాధారణమైన నాయకత్వాన్నీ, అమూల్యమైన సేవలను అందించిన బ్రూస్కు మేము హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇప్పుడు మా కంపెనీకి కొత్త ఎండి సిఇఓగా అలోక్ని మేము ఆహ్వానిస్తున్నాం. వృద్ధిని లాభదాయకతను పెంచడంలో నిరూపితమైన ఆయన సామర్థ్యం భారతీయ మార్కెట్ విషయంలో వ్యూహాత్మక దృష్టికి తోడై వినూత్న బీమా పరిష్కారాలను అందించే మా నిబద్ధతకు తిరుగులేని దోహదకారిగా నిలుస్తోంది. ఆయన మార్గదర్శకత్వంలో కంపెనీ సాఫల్యత మరియు విస్తరణలకు సాక్ష్యంగా నిలవాలని మేము ఆత్రుతగా ఎదురు చూస్తున్నాం అని చెప్పారు.

## ఈట్స్ ది సౌథర్న్ కేఫ్ ప్రారంభం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మిల్లెట్ ఫుడ్ ఆరోగ్య దయకమని ప్రముఖ సినీనటి, వ్యాఖ్యాత సుమ అన్నారు. కూకట్ పల్లి ఆదిత్య నగర్ లో అథెంటిక్ ఈట్స్ ది సౌథర్న్ కేఫ్ ను ప్రముఖ యాంకర్ సుమ కనకాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలేజ్ థీమ్ తో ప్రారంభించిన ఈ అథెంటిక్ ఈట్స్ లో ఇడ్లీ, దోసలతో పాటు న్యూట్రీషియన్ ఫుడ్స్ అయిన జవహర్ దోస,రాగి దోస లతో పాటు 11 రకాల వెరైటీ రుచులను అందిస్తున్నారన్నారు.

నెల్లుట్ల మాధురి ఒక మంచి అభిరుచితో ఈ అథెంటిక్ ఈట్స్ ను ఏర్పాటు చేశారన్నారు.వర్కింగ్ ఉమెన్స్ కు, గృహిణిలకు కూడా ఈ రెస్టారెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఇద్దరు డాక్టర్లు కలిసి ఈ రెస్టారెంట్ ప్రారంభించారని అందరు ఈ రెస్టారెంట్ ఫుడ్ ను ఆస్వాదించగలరని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అథెంటిక్ ఈట్స్ మేనేజింగ్ డైరెక్టర్ నెల్లుట్ల మాధురి, డాక్టర్ నెల్లుట్ల సృజన్, ప్రముఖ న్యాయవాది నెల్లుట్ల రంగారావు, డాక్టర్ రామకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనీమియాపై అవగాహన ప్రారంభించిన ఎమ్‌క్యూర్ అన్మాస్క్




పూణే : ది మహిళా ఆరోగ్య సంరక్షణ విభాగంలో దృష్టి సారించిన ఒక భారతీయ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ , భారతదేశంలో ఐరన్ డెఫిషియన్సీ అనీమియా గురించి అవగాహన కల్పించడానికి అన్మాస్క్ అనీమియాను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశం అంతటా మహిళల్లో ఐరన్ లోపం రక్తహీనతను గుర్తించడం మరియు చికిత్స చేయడంలో అవగాహన పెంచడం మరియు మెరుగుపరచడం ఈ చొరవ లక్ష్యం. ఎంక్యూర్ విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో, నటిగా మారిన రచయిత్రి ట్వింకిల్ ఖన్నా, మహిళా హక్కుల కోసం న్యాయవాది కూడా, వివిధ ప్రకటన ప్రచారాల నుండి మహిళా సాధికారత గురించి ఆసక్తికరమైన అనుమితులను పొందారు.

ఈ సందర్భంగా ఎమ్క్యూర్ ఫార్మాస్యూటికల్స్ హోల్ టైమ్ డైరెక్టర్ శ్రీమతి నమితా థాపర్ మాట్లాడుతూ, రక్తహీనత జోక్యాలలో పురోగతి ఉన్నప్పటికీ, భారతదేశంలో దాని భారం గణనీయంగానే ఉంది. దేశంలోని ప్రతి రెండవ మహిళ ఇనుము లోపం అనీమియాతో బాధపడుతోంది, అయితే అవగాహన లేకపోవడం సకాలంలో రోగ నిర్ధారణను నిరోధిస్తుంది. ఎమ్క్యూర్ చాలా సంవత్సరాలుగా మహిళల్లో ఈ ఐరన్ లోటును పరిష్కరించడానికి ప్రయత్నిస్తోంది మరియు మా ప్రయత్నానికి ట్వింకిల్ ఖన్నా వంటి బలమైన మహిళ మద్దతునిచ్చినందుకు మేము గర్విస్తున్నాము. 'అన్మాస్క్ అనీమియా' యొక్క మా చొరవ రక్తహీనత స్క్రీనింగ్, రోగ నిర్ధారణ మరియు చికిత్సలో అవగాహన మరియు పెరుగుదలను తీసుకురావడానికి సహాయపడుతుందని మేము ఆశిస్తున్నాము.

యూట్యూబ్లో మహిళల ఆరోగ్యంపై అన్ కండిషన్ యువర్ సెల్ఫ్ అనే రకమైన ప్రదర్శనతో సహా రోగులకు సంబంధించిన విద్య మరియు అవగాహనకు సంబంధించిన అనేక విషయాలను మేము ఉద్వేగభరితంగా చేస్తున్నాము మరియు అన్మాస్క్ అనీమియా అటువంటి కార్యక్రమాల యొక్క పొడిగింపు అని వివరించారు.

## దక్షిణాదిలో విస్తరిస్తున్న ట్యూన్‌కోర్ గ్రాంట్




తమ ఆల్బమ్స్ ను స్వయంగా విడుదల కళాకారుల కోసం పారిస్కు చెందిన బిలీవ్ యాజమాన్యంలోని ప్రముఖ డెవలప్మెంట్ భాగస్వామి ప్రపంచంలోని ప్రముఖ డిజిటల్ మ్యూజిక్ కంపెనీలలో ఒకటైన ట్యూన్కోర్ తాజాగా ట్యూన్కోర్ గ్రాంట్ ప్రోగ్రామ్ యొక్క మూడవ ఎడిషన్ను ప్రకటించింది. తాజా ఎడిషన్ వరుసగా తమిళం, తెలుగు, కన్నడ మలయాళంలో ప్రదర్శనలు ఇచ్చే నలుగురు స్వతంత్ర కళాకారులకు ఒక్కొక్కరికి రూ.100,000 చొప్పున ఎండోమెంట్ ల ను అందిస్తుంది. కళాకారులు తమ ఎంట్రీని ట్యూన్కోర్ ఇండియా వెబ్సైట్ ద్వారా 1 మార్చి నుంచి 31 మార్చి 2024 మధ్య కాలంలో పంపవచ్చు. సామ్సి.ఎస్ (సంగీత స్వరకర్త), జిబ్రాన్ (సంగీత స్వరకర్త), నేహా నాయర్ (గాయకుడు / గేయరచయిత) మరియు పద్మనాభన్ ఎన్.ఎస్ (కళాకారుడు లేబుల్ భాగస్వామ్యాల హెడ్) లతో కూడిన పరిశ్రమ నిపుణుల బృందం న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారు. సింగిల్సు సమర్పించడం ద్వారా కళాకారులు ఈ కార్యక్రమంలోకి ప్రవేశించవచ్చు. స్వతంత్ర కళాకారులు వారి కెరీర్ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఆర్థిక సహాయాన్ని అందించడానికి గాను ట్యూన్కోర్ గ్రాంట్ మొదటిసారిగా 2022లో ప్రారంభించబడింది. ప్రారంభమైనప్పటి నుండి, దాదాపు 300 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, మునుపటి రెండు ఎడిషన్ల పరిశీలన కోసం సింగిల్స్ ను సమర్పించారు.

ఈ కార్యక్రమం అభివృద్ధి పై ట్యూన్కోర్ దక్షిణాసియా హెడ్ అఖిలా శంకర్ మాట్లాడుతూ మేం దక్షిణాది నుండి అభివృద్ధి చెందుతున్న స్వతంత్ర సంగీత పరిస్థితిని చూశాం. ఎక్కువ మంది కళాకారులు వారి మాతృభాషలో సంగీతాన్ని సృష్టించడాన్ని ఎంచుకున్నారు. ఇది వేడుక చేసుకోవడానికి మరియు విస్తరించడానికి విలువైన సందర్భం. ట్యూన్కోర్ గ్రాంట్ పంజాబీతో నేరుగా ఆ భాషలో సంగీతాన్ని విడుదల చేసే ట్యూన్కోర్ కళాకారుల సంఖ్య 40% పెరుగుదలకు దారితీయడాన్ని మేం చూశాం. గ్రాంట్ యొక్క ప్రతి ఎడిషన్తో, మరింత మంది కళాకారులను స్వతంత్రంగా విడుదల చేయడానికి, వారి ఎంచుకున్న భాషలో తమను తాముగా వ్యక్తీకరించడానికి మరియు భారతదేశ బలమైన, విభిన్న సంస్కృతికి దోహదపడేలా ప్రోత్సహించాలని మేం ఆశిస్తున్నాం అని అన్నారు.

## మార్చి 4 స్విమ్ ప్రూఫ్ హానర్ చాయిస్ వాచ్ లాంచ్



న్యూ డిల్లీ : ఏ ఐ ఓ టి పరికరాల విభాగం లో విస్తరి స్తూ హానర్ తన ఆధునిక స్మార్ట్ వాచ్ ని విస్తరిస్తుంది హానర్ చోయిస్ వాచ్ అనేది 4 మార్చ్ 2024 మధ్యానం 12 గంటల నుంచి బ్రాండ్ వెబ్సైట్స్ లో , యమజాన డాట్ ఇన్ మరియు మీకు దెగ్గరలో ఉన్న ఇతర ముఖ్యమైన స్టోర్స్ లో అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. నలువు మరియు తెలువు రంగులలో ఇది ప్రవేశపెట్టబడినది, మరియు ఈ వాచీ ని మనం కేవలం 6499 రూపాయలకే 500 రూపాయల ప్రవేశ తగ్గింపు తో 5,999 రూపాయల ధరకే కొనవచ్చు. ఈ స్మార్ట్ వాచీ ఆధునిక ఫీచర్స్ అయిన 1.95 ఇంచీల ఏమోలెడ్ చాలా సన్నని పెద్ద డిస్ప్లే ని కలిగి ఉంటుంది.

ఇది వివిధ సిస్టమ్స్ ని కలిగి ఉన్న జి ఎన్ ఎస్ ఎస్ తో తయారు చేయబడినది. ఈ ఫీచర్ తొందరగా మరియు సరైన స్థానాన్ని,కదలిక ని మెరుగుపరచడానికి మరియు ఎక్కడ ఉంది అనే తెలుసుకునే సమర్థ్యాన్ని, ఒక్క క్లిక్ తో ఎస్ ఓ ఎస్ బ్లూ టూత్ కాలింగ్ ని మరియు ఒక్కసారి చార్జ్ చేస్తే 12 రోజుల విస్తృత బ్యాటరీ లైఫ్ ని కలిగి ఉంటుంది. ఇది ప్రతి రోజు రాత్రి 7 గంటల పాటు నిరంతరం నిద్ర ని పర్యవేక్షిస్తుంది. ఇది 5 ఏ టి ఏం వాటర్ రెసిస్టెంట్, ఇది స్విమ్మింగ్, సర్ఫింగ్ మొదలైన నీటి కార్యకలాపాలకు గొప్ప ఎంపికగా పని చేస్తుంది.

మేము హానర్ చోయిస్ వాచీ ని ప్రవేశ పెట్టడానికి చాలా ఔత్సుకత తో ఉన్నాము. దీనిలో సాధారణ ఫీచర్స్ మాత్రమే కాకుండా స్టైల్ గా వేసుకునే ఫీచర్స్ తో పాటు విభిన్నమైన ఫంక్షన్స్ లాంటి ఒక్క క్లిక్ ఎస్ ఓ ఎస్ కాలింగ్ మరియు ఈతకొట్టినప్పుడు తడిని నియంత్రించే మన్నిక లాంటి విభిన్న ఫీచర్స్ ని కలిగి ఉంది. కొత్త ఉత్పత్తి విభాగాన్ని ప్రారంభించడం భారతదేశంలోని హానర్ ఉత్పత్తుల యొక్క ఎలాంటి ఇబ్బంది లేని అనుసంధానిత పర్యావరణ వ్యవస్థ యొక్క మా దృష్టికి నిదర్శనం.

మా ఉత్పత్తి ని విస్తరిస్తూ ఉండగా మేము వినియోగదారుని సంతృప్తి మీద సమానంగా దూరశతి చూవుతాము మరియు మా వినియోగదారులకు మా బ్రాండ్ మీద నమ్మకం ఉండాలి అని కోరుకుంటాము.

హానర్ ఉత్పత్తులు వినియోగదారుని ఇబ్బందులను పరిష్కరించడానికి రూపొందించబడ్డాయి మరియు కొత్తగా ప్రారంభించబడిన హానర్ చాయిస్ వాచ్ భారతీయ మార్కెట్లో విశ్రుత మార్పులను సృష్టించడానికి సిద్ధంగా ఉందని మేము విశ్వసిస్తున్నాము.. అని హైటెక్ యొక్క జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీనియర్ వి పి సి పి ఖండేల్వాల్ అన్నారు.

## పామ్ ఆయిల్‌తో ప్రయోజనాలు బోలెడు



ఆయిల్ పామ్ చెట్టు యొక్క పండు నుండి తీసుకోబడిన వైవిధ్యమైన మరియు విస్తృతంగా ఉపయోగించే వెజిటేబుల్ నూనె , పామాయిల్. దాని ప్రత్యేక లక్షణాలు మరియు విభిన్న రకాల వినియోగాల కారణంగా ఇది ప్రపంచ వ్యవసాయ మరియు ఆహార పరిశ్రమలలో కీలకమైన స్థానాన్ని కలిగి ఉంది. ఆయిల్ పామ్ చెట్లు పశ్చిమ ఆఫ్రికాలో 149 సంవత్సరాల క్రితం, 1875లో కనుగొనటం జరిగింది, ఇవి ప్రధానంగా అలంకార ప్రయోజనాల కోసం ఆగ్నేయాసియాకు పరిచయం చేయబడ్డాయి. ప్రస్తుతం, ఇండోనేషియా మరియు మలేషియా సమిష్టిగా ప్రపంచ పామాయిల్ సరఫరాలో 85% కంటే ఎక్కువ వాటా కలిగి ఉన్నాయి. అయితే, ప్రపంచవ్యాప్తంగా 42 అదనపు దేశాల్లో పామాయిల్ సాగు చేయడం గమనార్హం. ఈ విస్తృత సాగు ప్రపంచవ్యాప్తంగా పామాయిల్ ఉత్పత్తి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. మలేషియా పామాయిల్ పరిశ్రమ కఠినమైన నిబంధనల కార్యాచరణకు అనుగుణంగా పనిచేస్తుంది, ప్రస్తుతం 15కి పైగా చట్టాలు మరియు నిబంధనలకు లోబడి ఇక్కడ కార్యకలాపాలు జరుగుతున్నాయి.

పర్యావరణంపై పరిశ్రమ ప్రభావాన్ని తగ్గించే లక్ష్యంతో వివిధ విధానాలు మరియు సాంకేతికతలను అమలు చేయడంపై కొనసాగుతున్న ప్రయత్నాలు దృష్టి సారిస్తున్నాయి. ఈ పద్ధతులు ఆయిల్ పామ్ తోటలు, పామాయిల్ మిల్లులు మరియు శుద్ధి కర్మాగారాలలో విజయవంతంగా నిరూపించబడ్డాయి.

## నిబద్ధతను చాటి చెప్పిన హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో

దేశంలోని ప్రముఖ నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ హెచ్డీఎఫ్సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, లవ్ ఆల్ ఇనిషియేటివ్ను ప్రారంభించడం ద్వారా సమ్మిళిత భారతదేశాన్ని నిర్మించడం పట్ల తన నిబద్ధతను చాటి చెప్పింది. ఒక దేశంగా ప్రతి ఒక్కరూ జాతి, భాష, ఆహారపు అలవాట్లు, సామర్థ్యాలు, ఇతర అంశాలలో సేంద్రియంగా విభిన్నంగా ఉంటారనే స్వాభావిక అవగాహన కల్పిస్తూ, అందరికీ పని చేసే కార్యాలయాన్ని రూపొందించేందుకు కంపెనీ శ్రమిస్తోంది. హెచ్డీఎఫ్సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ అనూజ్ త్యాగి మాట్లాడుతూ, నేడు ఇన్క్లూజన్ అనేది మానవ వనరుల ఆదేశాన్ని మించిపోయింది. భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న వారి స్థితిని సుస్థిరం చేసుకునే సంస్థకు ఇప్పుడు ప్రాధాన్యత ఉంది. హెచ్డీఎఫ్సీ ఎర్గోలో ఇన్క్లూజన్ పట్ల మా నిబద్ధత మెరుగైన లింగ సమతౌల్య శ్రామికశక్తిని కలిగి ఉండటంలో స్పష్టమైన ఫలితాలను చూపింది - దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, విభిన్న సామర్థ్యాలు కలిగిన వ్యక్తుల ప్రాతినిధ్యం కలిగి ఉన్నారు. ప్రతిభ ఆధారంగా ఆలోచనలు, సూచనలను రివార్డ్ చేసే ఒక వర్క్ ప్లేస్ను కూడా మేము సిద్ధం చేశఆము. గుర్తింపును దాటి ముందుకు వెళడం ద్వారా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడానికి ఇది ఒక కేంద్రంగా మారింది. మహిళా మోటారు సర్వేయర్లను నమోదు చేసుకోవడం లేదా ఒకే ఉద్యోగి నిర్వహించే కార్యాలయాలైన డిజిటల్ కార్యాలయాలలో పూర్తిగా మహిళా క్లస్టర్ను ఏర్పాటు చేయడం వంటి పరిశ్రమలో మొదటి ప్రయత్నం అయినా, చివరి మైలు వరకు బీమాను తీసుకువెళడాన్ని ప్రోత్సహించేందుకు, మూసపద్ధతులను విచ్ఛిన్నం చేయాలనే మా నిబద్ధతను ప్రదర్శిస్తాయి.






## స్త్రీల వ్యాయామంపై ఎసిక్స్ అధ్యయనం

మహిళలు ఎంత ఎక్కువ కదులుతారో, అంత మంచి అనుభూతి చెందుతారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలు 52% సంతోషంగా, 50% ఎక్కువ శక్తితో, 48% ఎక్కువ ఆత్మవిశ్వాసంతో, 67% తక్కువ ఒత్తిడి మరియు 80% తక్కువ నిరాశకు గురవుతున్నట్లు ఎసిక్స్ లో నివేదించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎసిక్స్ లింగ వ్యాయామ అంతరంపై వారి ప్రత్యేకమైన ప్రపంచ అధ్యయన ఫలితాలను వెల్లడించింది, మహిళల వ్యాయామ స్థాయిలు మరియు వారి మానసిక క్షేమం మధ్య సానుకూల సహసంబంధాన్ని పునరుద్ఘాటిస్తుంది, మహిళలు 52% సంతోషంగా ఉన్నారని నివేదించారు, 50 క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నప్పుడు % ఎక్కువ శక్తి, 48% ఎక్కువ నమ్మకం, 67% తక్కువ ఒత్తిడి మరియు 80% తక్కువ నిరాశ ఉంటుందని తెలిపింది. ప్రఖ్యాత విద్యావేత్తలు డాక్టర్ డీ డ్లుగోన్స్కి మరియు ప్రొఫెసర్ బ్రెండన్ స్టబ్స్ నేతృత్వంలోని 24,959 మంది వ్యక్తులపై జరిపిన అధ్యయనంలో, ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా మహిళలు వ్యాయామం చేయడం లేదా పూర్తిగా ఆపివేస్తున్నారని ఆందోళనకరంగా కనుగొన్నారు, ఇది వారి మానసిక స్థితిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ప్రతిస్పందనగా, ఎసిక్స్ క్రీడలో మహిళలకు అడ్డంకులు బద్దలు కొట్టే వ్యక్తులు మరియు అట్టడుగు సంస్థల సానుకూల ప్రభావాన్ని గుర్తించి, విస్తరిస్తోంది. ఇంకా ఏమిటంటే, దాదాపు మూడింట రెండు వంతుల (61%) మంది తల్లులు మాతృత్వం కారణంగా వారు సాధారణ వ్యాయామం లేదా క్రీడలను పూర్తిగా వదులుకోవడానికి ప్రధాన కారణం అని పేర్కొన్నారు, సంరక్షణ బాధ్యతలు మహిళల కార్యాచరణ స్థాయిలపై చూపుతున్న ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫోకస్ గ్రూప్ పార్టిసిపెంట్లు లింగ పాత్రల గురించిన సామాజిక అంచనాలు, కుటుంబ సంరక్షణలో ఎక్కువ భాగం మహిళలు భరించాలి మరియు వ్యాయామాన్ని ఆపడంలో గృహ బాధ్యతలు ఎలా ప్రధాన పాత్ర పోషించాయో తరచుగా వివరిస్తారు.

## తెలంగాణ - హైదరాబాద్ చాప్టర్‌కు రాయ్ చైర్మన్‌గా అవనీష్ కుమార్



రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( ఇటీవల హైదరాబాద్లో ఫలవంతమైన సమావేశాన్ని నిర్వహించింది, అక్కడ రిటైల్ రంగంలో సరికొత్త సంఘటనల గురించి మాట్లాడటానికి సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశం గొప్ప విజయవంతమైంది, పరిశ్రమలోని వ్యక్తులకు ఆలోచనలు మరియు అంతర్దృష్టులను ఇచ్చిపుచ్చుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. నీరూస్ ఎంసెంబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అవ్నీష్ కుమార్ను చైర్మన్గా, అపోలో ఫార్మసీ సీఈవో పి జయకుమార్ను తెలంగాణ కో-చైర్మన్గా నియమించడం ఈ ఈవెంట్లోని ముఖ్యాంశాలలో ఒకటి. హైదరాబాద్ చాప్టర్. తెలంగాణ-హైదరాబాద్ అధ్యాయానికి నాయకత్వం వహించడానికి మరియు మార్గనిర్దేశం చేయడానికి రిటైల్ పరిశ్రమ నుండి ప్రముఖ వ్యక్తులను తీసుకురావడానికి రాయ్ నిబద్ధతను ప్రదర్శిస్తున్నందున ఈ చర్య ముఖ్యమైనది. అవ్నీష్ కుమార్ మరియు పి జయకుమార్ తమతో పాటు రిటైల్ రంగంలో అనుభవం మరియు నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. వారి సంబంధిత కంపెనీలలో నాయకులుగా, వారు గొప్ప దృష్టి మరియు నాయకత్వాన్ని ప్రదర్శించారు,రాయ్ హైదరాబాద్ అధ్యాయాన్ని నడిపించడానికి వారిని ఆదర్శవంతమైన ఎంపికలుగా మార్చారు. వారి నియామకం హైదరాబాద్లోని రిటైల్ ల్యాండ్స్కేప్లో వృద్ధి మరియు ఆవిష్కరణలను పెంచడానికి సహకార ప్రయత్నాన్ని సూచిస్తుంది. వారి మార్గదర్శకత్వంతో, అధ్యాయం కీలక సవాళ్లను పరిష్కరించడం, అభివృద్ధి చెందుతున్న ట్రెండ్లను అన్వేషించడం మరియు ఈ ప్రాంతంలోని రిటైలర్ల మధ్య సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అటువంటి విశిష్ట వ్యక్తుల నియామకం రిటైల్ కమ్యూనిటీని శక్తివంతం చేయడానికి మరియు పరిశ్రమలో శ్రేష్ఠతను ప్రోత్సహించడానికి రాయ్ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.

## వాట్సాప్ బిజినెస్ టాటా టెలి బిజినెస్ సర్వీసెస్ టోల్ ఫ్రీ



హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ బి2బి డిజిటల్, క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒక టైన టాటా టెలి బిజినెస్ సర్వీసెస్ టోల్-ఫ్రీ, వాట్సాప్ బిజినెస్ కోసం సింగిల్ నంబర్ యూనిఫైడ్ సొల్యూషన్ను అందించనున్నట్లు ప్రకటించింది. సింగిల్ నంబర్ యూనిఫైడ్ సొల్యూషన్ అనేది టీటీబీఎస్ టోల్-ఫ్రీ నంబర్ల శక్తిని, ఉన్నతస్థాయి ని, వాట్సాప్ వ్యాపార ప్లాట్ఫామ్కు చేరువను అందిస్తుంది. వ్యా పార సంస్థలు తమ కస్టమర్లతో తిరుగులేని, ప్రభావవంతమైన పరస్పర చర్యలను కలిగి ఉండటానికి వీలు కల్పిస్తుంది. మెరుగైన కస్టమర్ అనుభవాన్ని అందించడానికి టీటీబీఎస్ ఇప్పటికే రిటైల్, మాన్యుఫ్యా క్చరింగ్, టెలి కాం, బీఎఫ్ఎస్ఐ, సేవల రంగం వ్యాపారాలకు తన సేవలను అందిస్తోంది. వ్యాపార సంస్థలు తమ టీటీబీఎస్ టోల్-ఫ్రీ నంబర్ను వాటి వాట్సాప్ వ్యాపార నంబర్గా ఉపయోగించడా నికి సింగిల్ నంబర్ యూనిఫైడ్ సొల్యూషన్ వీలు కల్పిస్తుంది, ఇది సాఫీగా ఓమ్నిఛానల్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ అత్యాధునిక ఉత్పాదన వారి కస్టమర్ ఎంగేజ్మెంట్లను కేంద్రీకరించడానికి సంస్థలకు అధి కారం ఇవ్వడం ద్వారా కస్టమర్ సేవలను మారుస్తుంది, అసమానమైన కస్టమర్ మద్దతు, సంతృప్తిని అంది స్తుంది. ఈ సందర్భంగా టాటా టెలిసర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ కాళిదాస్ కెఎస్ మాట్లాడుతూ, టీటీబీఎస్ అడ్వాన్స్ కస్టమర్ ఎంగేజ్మెంట్ స్ట్రాటజీలతో వ్యాపారసంస్థలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంది. వాటి కోసం కొత్త స్థాయి సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది. మా టోల్-ఫ్రీ సేవలు, వాట్సాప్ అనేవి వ్యాపారసంస్థల సామర్థ్యాలను ఒకే, ఏకీకృత ప్లాట్ఫామ్గా కలపడం ద్వారా, వ్యాపార సంస్థలు మరింత వ్యక్తిగత, తిరుగు లేని, సమర్థవంతమైన కస్టమర్ అనుభవాన్ని సృష్టించడంలో సహాయపడాలని మేం లక్ష్యంగా పెట్టుకు న్నాం. ఈ వినూత్న పరిష్కారం ఒక సంస్థ తమ కస్టమర్లతో కనెక్ట్ అయ్యే విధానాన్ని మారుస్తుందని, బ లమైన సంబంధాలను పెంపొందించడానికి, వ్యాపార విజయానికి దారితీస్తుందని మేం నమ్ముతున్నాం అ ని అన్నారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
2 మార్చి 2024
6



## రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డితో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య భేటీ

- బీ.సీ. ఓవర్సీస్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలి. స్కాలర్షిప్ సంఖ్యను పెంచాలి
- టెట్ పరీక్షలు నిర్వహించాలి
- ఫీ రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి
- చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేసిన ఆర్. కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నా రెడ్డితో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య శుక్రవారం ప్రజా భవన్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థుల పలు అంశాలపై రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నా రెడ్డికి ఆర్ కృష్ణయ్య వినతి పత్రాలను అందజేశారు. బీసీ విద్యార్థులకు అందజేస్తున్న విదేశీ విద్య స్కాలర్షిప్ సంఖ్యను 300 నుంచి కనీసం 1000 మందికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చిన్నారెడ్డిని కోరారు. బీసీ ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరై విదేశాల్లో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్ కృష్ణయ్య కోరారు. 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో బీ.ఇడీ, డీ.ఇడీ పూర్తిచేసిన దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులకు టెట్ పరీక్షలు నిర్వహించాలని, అందుకు నోటిఫికేషన్ జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన చిన్నారెడ్డిని కోరారు. టెట్ పరీక్ష పాస్ అయితే తప్ప డీఎస్సీ పరీక్షకు అర్హత ఉండదని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం మంజూరు చేయడం లేదని, దీంతో విద్యార్థులకు సొంతంగా ఫీజులు చెల్లించాలని కాలేజీల యాజమాన్యాలు ఒత్తిడి పెంచుతూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.

# మమత నిందితుల్ని కాపాడుతోంది

- సందేశ్ ఖాలీ మహిళల ఆందోళనపై తృణమూల్ కాంగ్రెస్ నిర్లక్ష్యం
- ఘటనపై సంఘ సంస్కర్త రాజారామ్మోహన్ రాయ్ ఆత్మ ఘోషించింది
- దారుణాలపై ప్రతిపక్షాల కూటమి మౌనంగా ఉండడం సిగ్గు చేటు
- కేంద్ర దర్యాప్తు సంస్థలు పని చేయకుండా అడ్డుకుంటున్న టీఎంసీ ప్రభుత్వం
- తృణమూల్ కాంగ్రెస్పై పీఎం నరేంద్ర మోడీ నిప్పులు
- కీలక పదవుల్లో చేరికలకి ప్రైవేటు రంగ నిపుణులకు ఓకే



హుగ్లీ... సందేశ్ ఖాలీ మహిళల ఆందోళన నిర్లక్ష్యం చేసిన తృణమూల్ కాంగ్రెస్ పై యావత్ దేశం ఆగ్రహంగా ఉందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈ కేసు నుంచి నిందితుడిని కాపాడేందుకు ఆ పార్టీ ప్రయత్నం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. శుక్రవారం పీఎం మోదీ పశ్చిమ బెంగాల్ లో పర్యటించారు. హుగ్లీ జిల్లాలోని ఆరంగాబాగ్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. సందేశ్ ఖాలీ మహిళలపై టీఎంసీ నేత పాల్పడిన అఘాయిత్యాలను చూసి యావత్ దేశం ఆగ్రహించిందని పీఎం మోదీ అన్నారు. ఆ ఘటన సిగ్గుచేటన్నారు. అలాంటి దారుణాలను చూసి సంఘ సంస్కర్త రాజారామ్మోహన్ రాయ్ ఆత్మ ఘోషించి ఉంటుందన్నారు. సందేశ్ ఖాలీ ఘటన కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న షేక్ షాజహాన్ అన్ని హద్దులూ దాటాడన్నారు. అయినా అతన్ని రెండు నెలల పాటు అరెస్టు చేయలేదన్నారు. అతన్ని కేసు నుంచి తప్పించేందుకు తృణమూల్ తీవ్రంగా ప్రయత్నించిందని మోదీ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా విపక్షాల ఇండియా కూటమి పైనా ప్రధాని విమర్శలు గుప్పించారు. సందేశ్ ఖాలీ దారుణాలపై ప్రతిపక్షాల కూటమి మౌనంగా ఉండడం సిగ్గు చేటన్నారు. అవినీతి పరులకు అండగా ఉండటం, బుజ్జగింపు రాజకీయాలే వారికి ప్రథమ ప్రథమ ప్రాధాన్యం అని ధ్వజమెత్తారు. బెంగాల్ లో కేంద్ర దర్యాప్తు సంస్థలు పని చేయకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రధాని మోదీ మండిపడ్డారు. వారి రాజకీయాల కారణంగానే పేద ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు.

అవినీతి నేతలకు వ్యతిరేకంగా తాను పోరాడుతున్నందువల్లే టీఎంసీ తనపై ఆగ్రహంగా ఉందన్నారు. అధికారం నుంచి వారికి వీడ్కోలు పలికేందుకు కౌంట్ డౌన్ మొదలయ్యిందన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తృణమూల్ ఓటమి ఖాయమని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని కీలక పదవుల్లోకి 25 మంది ప్రైవేటు రంగ నిపుణులు చేరనున్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేబినెట్ అపాయింట్మెంట్స్ కమిటీ ఇటీవల ఈ నియామకాలకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో ముగ్గురు జాయింట్ సెక్రటరీలు, 22 డైరెక్టర్లు/ డిప్యూటీ సెక్రటరీలను నియమించాలని నిర్ణయించారు. ప్రభుత్వ పాలనను మెరుగుపరిచే ఉద్దేశంతో మోదీ సర్కారు ఈ విధానాన్ని తీసుకొచ్చింది. సాధారణంగా జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రటరీ పోస్టులను ఆలిండియా సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్, ఇతర గ్రూప్-ఏ సర్వీసులకు చెందిన వారితో భర్తీ చేస్తారు. కానీ, ప్రభుత్వ పాలనలో కొత్త ప్రతిభను ప్రవేశపెట్టే ఉద్దేశంతో ప్రభుత్వం 25 మంది ప్రైవేటు నిపుణుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లేటరల్ ఎంట్రీగా వ్యవహరించే ఈ స్కీమ్ను 2018లోనే ప్రవేశపెట్టారు. ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో వీరు కీలకంగా వ్యవహరిస్తారు. ఈ పథకం కింద 2018లో 10 జాయింట్ సెక్రటరీ ర్యాంకు పోస్టులకు తొలుత దరఖాస్తులు ఆహ్వానించారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాలు చేపడుతుంది.

2021 అక్టోబర్లో మరోసారి యూపీపీఎస్సీ 31 మందిని సిఫార్సు చేసింది. ఇప్పటివరకు 10 మంది జాయింట్ సెక్రటరీలు, 28 మంది డైరెక్టర్లు/ డిప్యూటీ సెక్రటరీలు కలిసి 38 మంది ప్రభుత్వ విధుల్లో చేరారు. ప్రస్తుతం 33 మంది వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తారు. ఈ విధానంలో ఆయా రంగాల్లో నిష్ణాతులైన ప్రైవేటు రంగానికి చెందిన వ్యక్తులు గానీ, రాష్ట్ర ప్రభుత్వ/ స్వతంత్ర వ్యవస్థలు / పబ్లిక్ సెక్టార్ అండర్టేకింగ్కు చెందిన వ్యక్తులు గానీ నియమితులు కావొచ్చు.

## తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న ఉష్ణోగ్రతలు
# ఐఎండీ హెచ్చరిక



న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాలపై భానుడు ప్రతాపం చూపించనున్నాడు. ఇప్పటికే ఎండలు తీవ్రత క్రమక్రమంగా పెరుగుతోంది. మార్చి ప్రారంభం నుంచి ఉష్ణోగ్రతలు సాధారణంగా ఎక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. మరోవైపు భారత్ వాతావరణ శాఖ .. ఐఎండీ కూడా వేసవిలో ఎండలపై ముందే హెచ్చరిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో సాధారణ కన్నా ఎక్కువ రోజులు ఎండల ప్రభావం ఉంటుందని తెలిపింది. వడగాల్పులు వీస్తాయని హెచ్చరించింది. ఈ ఏడాది వేసవి కాలం ప్రచండ భానుడు ప్రతాపం చూపిస్తాడని ఐఎండీ అంచనా వేసింది. ఎల్ నినో ప్రభావమే కారణమని పేర్కొంది. అందువల్లే ఈ సమ్మర్ లో హై టెంపరేచర్స్ నమోదవుతాయని వెల్లడించింది. మార్చి-మే నెలల మధ్య భారత్ దేశంలో అనేక ప్రాంతాల్లో సాధారణంగా కంటే ఎక్కువగా గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని తెలిపింది. వేసవిలో ఎండల తీవ్రత వివరాలను ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర వివరించారు. ఉత్తర, మధ్య భారత్లో మాత్రం వేసవి ప్రభావం అంతగా ఉండదని పేర్కొన్నారు. అక్కడ మార్చిలో వడగాల్పుల తీవ్రత ఉండదన్నారు. ఎల్ నినో ఎఫెక్ట్ వేసవి వరకు ఉండే అవకాశం ఉందన్నారు. వేసవి ముగిసిన తర్వాత సాధారణ వాతావరణ పరిస్థితులు ఉంటాయని చెప్పారు. మరోవైపు దేశంలో లా నినా పరిస్థితులపై ఐఎండీ అంచనా వేసింది.

## మేడిగడ్డ సాక్షిగా బీఆర్ఎస్
# తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కేసీఆర్, కేటీఆర్లు ముందు తమపై పోటీ చేసి గెలిచి చూపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి, సీఎం పదవికి రాజీనామా చేసి వస్తే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరిలో ముఖాముఖి తలపడదామని కేటీఆర్ సవాల్ చేసిన విషయం తెలిసిందే. ఈ సవాల్పై పొన్నం ప్రభాకర్ పైవిధంగా స్పందించారు. కేసీఆర్ కు దమ్ముంటే కరీంనగర్ నుంచి పోటీ చేసి గెలవాలన్నారు. ఆయన సచివాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ కుంగడానికి బాధ్యులు ఎవరు? అని మంత్రి ప్రశ్నించారు. మేడిగడ్డను బొందలగడ్డగా మార్చారని ఆరోపించారు. ఒక పిల్లర్ కూలిందని చెబుతున్నారని, కానీ ఇంట్లో ఒక పిల్లర్ కూలినా ఇల్లు కూలినట్లేనని గుర్తించాలన్నారు. బీఆర్ఎస్ నేతల మేడిగడ్డ పర్యటన హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. అంతా చేసి చివరకు తాము ఏమీ తప్పు చేయనట్లుగా మాట్లాడటం విడ్డూరమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రంపై మోయలేని భారాన్ని మోపారని ఆరోపించారు. కమీషన్ల కోసమే ఈ ప్రాజెక్టును నిర్మించారని విమర్శించారు. ప్రజాధనాన్ని వృథా చేసినందుకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మేడిగడ్డ సాక్షిగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కారు షెడ్డుకు పోవాల్సిందే

- మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్ తీరు హాస్యాస్పదం
- కమీషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టింది
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మేడిగడ్డ బ్యారేజీపై సత్వర విచారణ జరగాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మేడిగడ్డ విషయంలో బీఆర్ఎస్ తీరు హాస్యాస్పదంగా ఉందన్నారు. మేడిగడ్డతో పాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వెంటనే విచారణ జరగాలన్నారు. ప్రాజెక్టుల విషయంలో గత ప్రభుత్వం భారీగా తప్పులు చేసిందని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి కమీషన్ల కోసం రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టిందని మండిపడ్డారు. ప్రాజెక్టు విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కాగా..చలో మేడిగడ్డ బయలుదేరిన బీఆర్ఎస్ కాన్వాయ్లోని ఓ బస్సు టైర్ పగడంతో చిన్న అపశృతి చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్సు టైర్ పగిలింది అని చూశా. కారు టైర్లు అన్నీ మిగిలిపోయాయి. ఇక షెడ్డుకు పోవాల్సిందే అంటూ మంత్రి సెటైరికల్ కామెంట్స్ చేశారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోయిందని.. తాము అధికారంలోకి వచ్చేవరకు కేసీఆర్ నోరు మెదపలేదన్నారు. నల్లగొండ సభలో ఏం మాట్లాడలని కేసీఆర్ వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణని నాశనం చేసి మళ్ళీ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్నారు. మేడిగడ్డపై ఎన్డీఎస్ఏకు పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. మేడిగడ్డ దగ్గరకి బ్యారేజీ తరలించేందుకే తుమ్మిడిహెట్టి దగ్గర నీటి లభ్యత తక్కువ అని కేసీఆర్ చెప్పారని.. సీడబ్ల్యూసీ చెప్పిందని కేసీఆర్ అబద్ధం చెప్పారని కేంద్రం చెప్తోందని అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక త్వరలో వస్తుందని.. బాధ్యుల పేర్లతో సహా నివేదిక వస్తుందని తెలిపారు. నివేదిక అనుగుణంగా బాధ్యులపై చర్యలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## కేసీఆర్ ప్రభుత్వం పాలమూరుకు అన్యాయం చేసింది



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాజకీయ బిక్ష పెట్టిన పాలమూరు జిల్లాను తీవ్ర అన్యాయం చేశారని, కృష్ణాజలాలను ఆంధ్ర పాలకులు దోచుకుపోతుంటే దద్దమ్మలా కేసీఆర్ చూస్తుండిపోయారని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు వంశీచంద్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మహబూబ్నగర్లో మీడియాతో మాట్లాడుతూ.. కృష్ణ బేసిన్ నీటిని పెన్నా బేసిన్కు ఆంధ్ర నాయకులు తీసుకుపోతున్నా కేసీఆర్ అడ్డుపడలేదని ఆరోపించారు. మూడేళ్ళలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారని, తొమ్మిదేళ్లయినా పనులు పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టు పొడవునా నాసిరకం పనులు జరుగుతున్నాయని, కేసీఆర్ దక్షిణ తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపించారని విమర్శించారు. కృష్ణా నదిలో తెలంగాణకు రావలసిన వాటాపై పోరాటం చేయలేదన్నారు. నాడు కేసీఆర్ స్థానంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే 299 టీఎంసీలకు బదులుగా 577 టీఎంసీల వాటా వచ్చేదన్నారు. కేసీఆర్ డిజైన్ చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ కుంగిపోయిందన్నారు. ఉత్తర తెలంగాణలో లక్షల కోట్ల అవినీతి చేసి మేడిగడ్డను బొందల గడ్డగా మార్చారని, దక్షిణ తెలంగాణను మోసం చేశారని వంశీచంద్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.

## కేటీఆర్కు మంత్రి కోమటిరెడ్డి సవాల్

- కేటీఆర్ సిరిసిల్లలో రిజైన్ చేయాలి
- నేను సిరిసిల్లలో పోటీ చేసి గెలుస్తా
- కేటీఆర్ ఓడిపోతే పార్టీ క్లోజ్ చేస్తా అని కేసీఆర్ ప్రకటన చేస్తారా?



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః నేను నల్గొండ లో రిజైన్ చేస్తా - కేటీఆర్ సిరిసిల్ల లో రిజైన్ చేయాలి. నేను సిరిసిల్ల లో పోటీ చేసి గెలుస్తా..ఇక కారు షెడ్డు మూసుకోవాలి అంతే..కేటీఆర్ ఓడిపోతే పార్టీ క్లోజ్ చేస్తా అని కేసీఆర్ ప్రకటన చేస్తారా అని కేటీఆర్కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేను సిరిసిల్ల లో ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జి లేదు అన్నారు. కేటీఆర్ ఒక చిన్న పిలగాడు - నా స్థాయి కేటీఆర్ ది కాదు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదు... లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. నాకు క్యారెక్టర్ ఉంది... నా దగ్గర డబ్బులు లేవు. కేటీఆర్ సిరిసిల్లలో 200 కోట్లు ఖర్చు చేసి 30వేల తో గెలుస్తాడా అని ప్రశ్నించారు. నేనైతే అలా గెలిస్తే రాజీనామా చేసేవాడిని అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# ఇరకాటంలో రేవంత్ సర్కార్

- ప్రాజెక్టులపై సీబీఐ విచారణ చేయాలని బీజేపీ నేతల డిమాండ్
- అలా చేస్తే కేంద్రం చెప్పుచేతుల్లోకి వెళ్లి బీజేపీదే పైచేయి అంటూ రాష్ట్ర మంత్రుల పెదవి విరుపు
- సీఐడీకి అప్పగిస్తే కక్ష్య సాధింపు అంటున్న బీఆర్ఎస్ నేతలు
- సీబీఐ లేదా దాంతో సమానంగా ఉండే దర్యాప్తు సంస్థతో విచారణ చేయిస్తామని రేవంత్ ప్రకటన

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవుడు పెద్ద ఇరకాటంలో పడిందనే ప్రచారం జరుగుతోంది. ఏ విషయంలో అంటే జరిగిన అవినీతిపై విచారణ ఏ సంస్థతో చేయించాలనే విషయంలో. హెచ్ఎండీఏ పరిధిలోని రెరా డైరెక్టర్ శివ బాలకృష్ణ అవినీతి తవ్వేకొద్ది బయటపడుతోంది.వందల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఇప్పటికే ప్రభుత్వం నిర్ధారణకొచ్చింది. పైకి బాలకృష్ణ కనబడుతున్నా అవినీతిలో చాలామంది ఐఏఎస్ అధికారులకు భాగస్వామ్యం ఉందని బయటపడుతోంది. ఇప్పటికే అర్వింద్ కుమార్ కూడా అవినీతికి పాల్పడినట్లు ప్రభుత్వానికి ఆధారాలు దొరికాయంటున్నారు. అందుకనే హెచ్ఎండీఏ అవినీతిపై సీబీఐ లేదా దాంతో సమానంగా ఉండే దర్యాప్తు సంస్థతో విచారణ చేయిస్తామని రేవంత్ ప్రకటించారు. సీబీఐ సమాన సంస్థ అంటే ఇంకో సంస్థలేదని అందరికీ తెలిసిందే. చేయిస్తే సీబీఐతో చేయించాలి లేదా రాష్ట్రస్థాయిలో సీఐడీ లేదా ఏసీబీతో దర్యాప్తుచేయించాలంతే. సీబీఐతో చేయించాలంటే ఒక చిక్కుందని మంత్రులు అభిప్రాయపడ్డారట. అదేమిటంటే సీబీఐ కేంద్ర దర్యాప్తు సంస్థ కాబట్టి దర్యాప్తంతా కేంద్రం చెప్పుచేతుల్లోకి వెళ్ళిపోతుందని ఆందోళన వ్యక్తంచేశారట. కేంద్రం చెప్పుచేతుల్లోకి వెళ్ళటం అంటే బీజేపీ నేతలదే పైచేయి అవుతుందన్నది అసలు ఆందోళన. అందుకనే కాళేశ్వరం, మేడిగడ్డ బ్యారేజి అవినీతిపై సీబీఐతో దర్యాప్తుచేయించాలని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అండ్ కో పదేపదే డిమాండ్లు చేస్తున్న విషయాన్ని మంత్రులు రేవంత్ దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. సీబీఐ వద్దని సీఐడీతో దర్యాప్తుచేయిస్తే రాష్ట్రప్రభుత్వం కక్షసాధింపులకు దిగిందని కేసీయార్, కేటీయార్, హరీష్ గోల చేయటం ఖాయం. ఇప్పటికే వీళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈ రకమైన ఎదురుదాడికి దిగేశారు. బ్యారేజీలు కట్టడం లేదా రిపేర్లు చేయించటం రేవంత్ ప్రభుత్వానికి చేతకావటంలేదని నానా రచ్చ చేస్తున్న విషయం చూస్తున్నదే. మొత్తానికి సాగునీటి ప్రాజెక్టులు రాజకీయంగా వివాదాస్పదం అయిపోయాయి. నిర్మాణాలు నాసిరకమని ఇప్పటికే తేలిపోయాయి. కాకపోతే అందుకు బాధ్యులెవరు ? జరిగిన అవినీతి ఏ స్థాయిలో ఉంది ? దానికి ప్రత్యామ్నాయం ఏమిటన్నదే ఇవుడు తేలాల్సింది. అది తేల్చుకోలేకే రేవంత్ ప్రభుత్వం నానా అవస్థలు పడుతోంది. మొత్తానికి దర్యాప్తును ఏ సంస్థతో దర్యాప్తు చేయించాలనే విషయం అర్ధంకాక రేవంత్ ప్రభుత్వం పెద్ద ఇరకాటంలో పడినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.

# ముందు మీ పార్టీని కాపాడుకోండి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పార్టీని కాపాడుకోలేని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .. సీఎం రేవంత్ రెడ్డి పై ఛాలెంజ్ చేయడం చూస్తుంటే నవ్వొస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లు రవి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పవర్ ఏమిటో చూశాక కూడా కేటీఆర్ ఇలాంటి ఛాలెంజ్లు చేయడం మానుకోవాలన్నారు. కేటీఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు అయినా గెలవడానికి ప్రయత్నాలు చేసుకుంటే మంచిదన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన కేటీఆర్కి సిగ్గు రాలేదన్నారు. ఇప్పటికే ఒక ఎంపీ, ఒక జడ్పీ ఛైర్మన్ నిన్ననే పార్టీ మారారన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ తన పార్టీ గురించి ఆలోచించుకుంటే మంచిదని మల్లు రవి హితవు పలికారు.

## ఇంజినీర్లతో సంబంధం లేకుండా
# కాళేశ్వరం డిజైన్లను మార్చారు

- ఫామ్ హౌస్ ప్రయోజనాల కోసమే ఇలా చేశారు
- కేసీఆర్ పాలన లాంటి దుర్మార్గపు పాలనను ఎప్పుడూ చూడలేదు
- టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై టీజేఎస్ పార్టీ అధ్యక్షుడు కోదండరాం తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇంజినీర్లతో సంబంధం లేకుండా కేసీఆర్ డిజైన్లను మార్చారని విమర్శించారు. తరచూ డిజైన్లు మార్చుకుంటూ పోయారని మండిపడ్డారు. మార్చిన డిజైన్లకు అనుమతులు కూడా తీసుకోలేదని అన్నారు. బ్యారేజీ నిర్మాణానికి మేడిగడ్డ సరైంది కాదని కేంద్ర జల సంఘం చెప్పిందని.. ఆ హెచ్చరికను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు. పంప్ హౌస్ లు మునుగుతాయని హెచ్చరించినా పట్టించుకోవడం లేదని చెప్పారు. డీపీఆర్ ను ఆమోదించకుండానే పనులు ప్రారంభించారని అన్నారు. ఫామ్ హౌస్ కు ప్రయోజనాల కోసమే కేసీఆర్ ఇలాంటి పనులు చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, అవినీతి, కాగ్ ఇచ్చిన నివేదికలపై మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాలన లాంటి దుర్మార్గపు పాలనను ఎప్పుడూ చూడలేదని, భవిష్యత్తులో కూడా చూడలేమని కోదండరామ్ అన్నారు. బంగారు తెలంగాణను సంక్షోభంలోకి నెట్టేశారని మండిపడ్డారు. కాళేశ్వరం విషయంలో దొంగే దొంగ అన్నట్టుగా బీఆర్ఎస్ వైఖరి ఉందని చెప్పారు. కుంగిపోయింది మూడు పిల్లర్లే కదా అని బీఆర్ఎస్ వితండవాదం చేస్తోందని... మూడు పిల్లర్లే కాదు, మూడు కోట్ల తెలంగాణ ప్రజల భవిష్యత్తు కుంగిపోయిందని అన్నారు. ప్రాజెక్టు కట్టిన మూడేళ్లకే పిల్లర్లు కుంగి పోయాయని చెప్పారు. మేడిగడ్డ పిల్లర్లు ఎందుకు కుంగిపోయాయో బీఆర్ఎస్ చెప్పాలని అన్నారు. ప్రణాళిక, నిర్వహణ, నాణ్యత, డిజైన్ లోపం వల్లే పిల్లర్లు కుంగిపోయాయని తెలిపారు. భూకంపాలు వచ్చే నేలలో మల్లన్నసాగర్ కట్టారని... దీంతో, మల్లన్న సాగర్ లో నీళ్లు నింపే పరిస్థితి లేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో తప్పిదాలపై చర్చకు సిద్ధమా? అని బీఆర్ఎస్ కు కోదండరాం సవాల్ విసిరారు. ప్రతి ఊరూ తిరిగి బీఆర్ఎస్ బండారాన్ని బట్టబయలు చేస్తామని చెప్పారు. కాళేశ్వం కామధేనువు ఎలా అవుతుందో కేసీఆర్ చెప్పాలని అన్నారు. అది కామధేనువు కాదని, తెలంగాణ ప్రజల పాలిట గుదిబండ అని విమర్శించారు.

# చలో మేడిగడ్డకు తరలివచ్చిన నేతలు

- మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల సందర్శన
- ప్రాజెక్టుల వద్ద పోటెత్తిన జనం





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి పార్టీ శుక్రవారం ఇచ్చిన చలో మేడిగడ్డ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. మార్గమధ్యంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు బి.ఆర్.ఎస్ వాహన శ్రేణికి పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు. అడుగడుగునా వాహనాలను ఆపి పార్టీ నేతలకు అభినందనలు తెలియజేశారు. పార్టీ నినాదాలతో హోరెత్తించారు. పర్యటనలో భాగంగా తొలుత వారు మేడిగడ్డ బ్యారేజీ ని సందర్శించారు. దెబ్బతిన్న పిల్లర్లను పరిశీలించారు. అనంతరం సమీప దూరంలోనే అన్నారం బ్యారేజీని సందర్శించారు. అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ ప్రముఖులతోపాటు, రిటైర్డ్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు సైతం ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ... 'మాపై కోపం ఉంటే తీర్చుకోండి.. రాష్ట్రం, రైతులపై పగ వద్దు' అన్నారు. మేడిగడ్డ అంశంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మేడిగడ్డ బ్యారేజీని బాగు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బ్యారేజ్లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని కేటీఆర్ తెలిపారు.

ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్లను తాము రాజకీయం చేయలేదు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు మాజీ మంత్రి కేటీఆర్. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని రేవంత్ సర్కారును కేటీఆర్ డిమాండ్ చేశారు. పార్టీ నాయకుల ప్రాజెక్టుల సందర్శన నేపథ్యంలో పెద్ద ఎత్తున మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు అన్నారం ప్రాజెక్టు వద్దకు ప్రజలు మరియు పార్టీ శ్రేణులు తరలివచ్చారు. అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేశారు.

# పవన్ ఎవరితో తిట్లు తిన్నారో చెప్పాలి




### ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిలో మార్చి 2, 3 తేదీల్లో బీజేపీ ముఖ్య నేతల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు బీజేపీ జాతీయ సహ సంఘటన్ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ హాజరు కానున్నారు. ఈ సమావేశాలకు రావాలని బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ నేతలకు, జిల్లా ముఖ్య నేతలకు ఆహ్వానాలు వెళ్లాయి. ఈ సమావేశాల్లో పొత్తులపై చర్చించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ పొత్తులకు సంబంధించి పవన్ కల్యాణ్ అధిష్టానం అనే పదాన్ని ఎక్కువగా వాడుతున్నారు. ఆయన పదేపదే అధిష్ఠానం అని అంటున్నారు? అని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. ఈ ప్రశ్న పవన్ కల్యాణ్‌నే అడగాలని పురందేశ్వరి బదులిచ్చారు. పై నుంచి తిట్లు తింటున్నానని కూడా పవన్ కల్యాణ్ చెబుతున్నారు. దీనిపై మీరేమంటారని ఆ మీడియా ప్రతినిధి మరోసారి పురందేశ్వరిని అడిగారు. అందుకు పురందేశ్వరి స్పందిస్తూ 'దానికి కూడా వివరణ ఆయనే ఇవ్వాలి. నేను కాదని స్పష్టం చేశారు. ఏపీలో బీజేపీ-జనసేన పొత్తు కొనసాగుతుందా?. బీజేపీ-జనసేన-టీడీపీ పొత్తు ఏర్పడే అవకాశాలు ఉన్నాయా? అని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా పొత్తులను తమ అగ్రనాయకత్వం నిర్ణయిస్తుందని పురందేశ్వరి పునరుద్ఘాటించారు.

# జగన్.. బాబు ఇద్దరు బోడి మల్లన్నలు

**● రాహుల్ తొలిసంతకం ప్రత్యేక హోదాపైనే ● మోడీ ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేక పోయారు ● హక్కుల సాధనలో బాబు, జగన్ విఫలం ● రాష్ట్ర అభివృద్ధి 25 ఏళ్లు వెనక్కి పోవడానికి వీళ్ళే కారణం ● తిరుపతి ఎస్వీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



తిరుపతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రేవు దాటెంత వరకే ఓడ మల్లన్న...తెప్ప దాటాక బోడి మల్లన్న అని, జగన్, బాబు ఇద్దరు బోడి మల్లన్నలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్కు పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తుందని, రాహుల్ గాంధీ తొలి సంతకం దీనిపైనే చేస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రకటించారు. తిరుపతి ఎస్వీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. ప్రత్యేక హోదా కోసం పోరాడే వాళ్లు కావాలా? తాకట్టు పెట్టే వాళ్లా? రాష్ట్ర ప్రజలు తేల్చుకోవాలి. ప్రత్యేక హోదాపై కాంగ్రెస్ పార్టీ ఒక్కటే చిత్తశుద్ధితో ఉంది. అందుకే ఏపీలో ఆ పార్టీ కోమాలో ఉన్నా ప్రత్యేక హోదా కోసం చేరా. అది రాష్ట్ర ప్రజల హక్కు. తిరుపతిలో ఇదే మైదానంలో మోదీ అనేక హామీలు ఇచ్చారు. అద్భుతమైన రాజధాని కడతామన్నారు. రాష్ట్రాన్ని హార్డ్వేర్ హబ్ చేస్తామన్నారు. ప్రత్యేక హోదా ఇస్తాం.. పోలవరం కట్టిస్తామన్నారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నిలబెట్టుకున్నారా? కేంద్రం పదేళ్లుగా మన రాష్ట్రాన్ని మోసం చేస్తూనే ఉంది. పక్కనున్న రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయి. దక్షిణాదిలో మెట్రో రైలు లేని రాష్ట్రం మనదేనని వివరించారు.

**హక్కుల సాధనలో బాబు, జగన్ విఫలం :** తిరుపతిలో ఇదే మైదానం వేదికగా మోడీ హామీ ఇచ్చారు. 2014 ఎన్నికల ప్రచారంలో ఇక్కడే నిలబడి హామీ ఇచ్చారు. ఆ సభలో ఎన్నో మాటలు చెప్పారు. ఆంధ్ర ప్రజల అవేదన నాకు తెలుసన్నారు. మీ బాధ నాకు తెలుసు అని నమ్మించారు. అధికారం వచ్చిన వెంటనే 10 ఏళ్లు హోదా ఇస్తానన్నారు. ఆంధ్ర రూపు రూపు రేఖలు మారుస్తానన్నారు. న్యూఢిల్లీ చిన్నబోయే రాజధాని సహకారం, ఆంధ్రలో హార్డ్ వేర్ హబ్, ఇంధన యూనివర్సిటీ అని ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టుకోలేక పోయారని విమర్శించారు.

ఢిల్లీలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రత్యేక హోదా మన హక్కు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏపి విభజన చట్టంలో పెట్టిందని, విభజన హామీలు మన హక్కు, హోదా, పోలవరం, కడప స్టీల్, దుగ్గరాజ పట్నం పోర్ట్, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ మన హక్కు అన్నారు. మన హక్కులు మనకు లభిస్తున్నాయా ? లేదా ? రాష్ట్ర ప్రజలు ఆలోచన చేయాలి. హక్కుల సాధనలో బాబు, జగన్ విఫలమయ్యారని విమర్శించారు.

**ఊసరవెల్లిలా రంగులు మార్చారు :** ఒక్క హక్కు మీద కూడా పోరాటం చేయలేదని, కనీసం నిలబడలేదు కూడానన్నారు. విభజన జరిగి 10 ఏళ్లు దాటింది. 10 ఏళ్లు దాటినా ఒక్క హామీ సాధించుకోలేదు. హోదా సాధనలో బాబు, జగన్ మాట మార్చారని, 15 ఏళ్లు హోదా కావాలని బాబు అడిగారని, తర్వాత హోదా అడిగితే జైల్లో పెట్టారన్నారు. ఊసరవెల్లిలా రంగులు మార్చారని, ఈయన రంగులు చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందన్నారు. జగన్ అన్న 25ఎంపీలు కావాలని అడిగారని, హోదా కోసం దీక్షలు చేశారని, ఎంపీలు రాజీనామా చేస్తే హోదా ఎందుకు రాదో చూద్దాం అన్నారన్నారు. కేంద్రంపై పంజా విప్పుదామని పులిలా గర్జించి అధికారం రాగానే పిల్లి అయ్యారని, బీజేపీ కి బానిస అయి మోడీకి వంగి వంగి దండాలు పెడుతున్నారని, కనీసం రాజధాని కూడా లేని రాష్ట్రం మనదని, మన రాజధాని ఏది అంటే ఏం చెప్తాం. ఒక ముఖ్యమంత్రి త్రీడీ గ్రాఫిక్స్ చూపించారన్నారు. ఒక ముఖ్యమంత్రి 3 రాజధానులు అన్నారని, 10 ఏళ్లలో ఏపికి ఏ రాజధాని లేదని, హోదా కోసం రాష్ట్రంలో యువత హత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇదే గ్రౌండ్ లో ముని కోటి అనే యువకుడు పెట్రోల్ పోసుకొని చనిపోయారన్నారు. ఈ పాపం బీజేపీది, బాబుది, జగన్ ది. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి. మోసం చేసిన బీజేపీతో మళ్ళీ పొత్తులకు సిద్ధం అవుతున్నారు. రాష్ట్రాన్ని మోసం చేసిన బీజేపీతో పొత్తు పెట్టుకుంటున్న వీళ్ళు మనకు అవసరమా ?. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం మోడీ దగ్గర తాకట్టు పెట్టారని, రెండు పార్టీలు మోడీకి ఊడిగం చేస్తున్నాయన్నారు. మోడీ ఇద్దరినీ చేతుల్లో పెట్టుకొని ఆట అడిస్తున్నారని, 10 ఏళ్లలో ప్రత్యేక హోదా ఊసు లేకుండా చేశారని విమర్శించారు. హోదా పై రాజకీయం చేసి పీఠం పెట్టారు : అధికారం అనుభవిస్తూ హోదాను మరిచారు. ప్రత్యేక హోదా వస్తే ఎంతో అభివృద్ధి జరిగేది. హోదా పొందిన రాష్ట్రాల్లో అభివృద్ధి జరిగింది. వేలల్లో పరిశ్రమల స్థాపన జరిగింది. రాయితీలు కారణంగా ఎన్నో పరి శ్రమలు వచ్చాయి. మనకు హోదా వచ్చి ఉంటే ఏపి ఎంతో అభివృద్ధి జరిగేది. రాష్ట్ర అభివృద్ధి 25 ఏళ్లు వెనక్కి పోవడానికి వీళ్ళే కారణం. విభజన హామీ లు కాదు..స్థానిక హామీలు కూడా అమలు కానీ పరిస్థి తి. ఉద్యోగాలు పేరు చెప్పి యువతను మోసం చేశా రు. మద్య నిషేధం అని చెప్పి సర్కార్ మద్యం అమ్ము తోందని, కల్తీ మద్యంతో రాష్ట్రంలో 25 శాతం మర ణాలు పెరిగాయన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలను నిండా ముంచారని, జగన్, బీజేపీ, బాబు రాష్ట్రాన్ని మోసం చేసే వాళ్ళని, వీళ్ళతో ఏది సాధ్యం కాదని స్పష్టం చేశారు.



## వైసీపీలోకి టీడీపీ సీనియర్ నేత సతీష్ కుమార్ రెడ్డి

**వైసీపీలో చేరిన జనసేన పీఏసీ మెంబర్ చేగొండి సూర్యప్రకాష్**

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పులివెందుల టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ఎస్.వి.సతీష్ కుమార్ రెడ్డి శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సతీశ్ కుమార్ రెడ్డికి వైసీపీ కండువా కప్పిన సీఎం జగన్ ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాశ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. 2014, 2019 ఎన్నికల్లో సతీశ్ కుమార్ రెడ్డి టీడీపీ అభ్యర్థిగా పులివెందులలో సీఎం జగన్ పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అంతకుముందు 2004, 2009లో సతీశ్ కుమార్ రెడ్డి దివంగత వైఎస్సార్ చేతిలో ఓడిపోయారు. 2011లో టీడీపీ తరఫున కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. శాసనమండలికి డిప్యూటీ ఛైర్మన్ గానూ వ్యవహరించారు. ఆయన 2020లో టీడీపీకి రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్బాబు, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో జనసేన పీఏసీ మెంబర్, ఆచంట నియోజకవర్గ ఇన్చార్జి చేగొండి సూర్యప్రకాష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ఇళ్ల పట్టాదారులకు పూర్తి స్థాయి భద్రత

**ఇంటి స్థల హక్కు పత్రాలు పంపిణీ చేసిన డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు**



కె.కోటపాడు, సూర్య బ్యూరో ప్రతినిధి :నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇంటి స్థల హక్కు పత్రాలను పూర్తి స్థాయి భద్రత, సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించి, సియం జగన్ ఇచ్చిన మాట ప్రకారమే పేదల సొంత ఇంటి కల నెరవేర్చి ఇళ్లను లబ్ది దారులకు అందజేస్తుందని డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. కె. కోటపాడులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఉపముఖ్యమంత్రి పాల్గొని పలువురికి ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణి చేసారు. 435 మందికి మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ,ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

# వ్యవసాయంలో ఏపీ దేశానికే ఆదర్శం

**● ఏపీ రైతులకే వ్యవసాయ పథకాలపై ఎక్కువ అవగాహన ● ఫలించిన రైతు భరోసా కేంద్రాల అమలు ఉద్దేశం ● నాబార్డ్ సర్వేలో వెల్లడయిందన్న ఎంపీ విజయసాయి రెడ్డి**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : వ్యవసాయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, వ్యవసాయ సంబంధిత పథకాల పై దేశంలో కెల్లా ఆంధ్రప్రదేశ్ రైతులకే ఎక్కువ అవగాహన ఉందని ఈ మేరకు నాబార్డ్ నిర్వహించిన సర్వేలో వెల్లడయ్యిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు చేపట్టి రైతులకు సంబంధించిన సేవలన్నీ ఒకే చోట అందించే లక్ష్యంతో జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ఈ మేరకు సత్ఫలితాలనిచ్చాయని అన్నారు. వ్యవసాయానికి సంబందించి పథకాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పిస్తూ దరఖాస్తు నుంచి అమలు వరకు రైతు భరోసా కేంద్రాలు అన్నదాతలకు అన్ని విధాలా సహాయ పడుతున్నాయన్నారు. జగనన్న విద్యాదీవెన కింద రూ. 708.68 కోట్లు జమ : జగనన్న విద్యాదీవెన కింద సీఎం జగన్ రాష్ట్రంలో 944 466 మంది విద్యార్థులకు సంబంధించి రూ.708.68 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. 2023 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి జగనన్న విద్యాదీవెన సాయం శుక్రవారం పామర్రులో నిర్వహించిన సభలో బటన్ నొక్కి విడుదల చేసినట్లు తెలిపారు. దీంతో విద్యార్థుల ఫీజు కష్టాలు తొలగిపోయాయన్నారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలు ఆర్థిక, సామాజిక పురోగతి : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు ఆర్థిక, సామాజిక పురోగతి సాధించించారని విజయసాయి రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయని అన్నారు. విభిన్న ఆదాయ మార్గాలు సృష్టించడం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సరాసరి ఆదాయం 50 శాతం పెంచారని అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో నాడు నేడు కింద మౌలిక వసతులు కల్పించి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రపంచ స్థాయి ఐబీ సిలబస్ అందుబాటులోకి తెచ్చారని అన్నారు. అలాగే నాడు-నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితిని 25 లక్షల వరకు పెంచి ఖరీదైన వైద్యం నిరుపేదలకు అందేలా చేశారని విజయసాయి రెడ్డి అన్నారు.

## ఏపీ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా జేడీ లక్ష్మీనారాయణ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో జైభారత్ నేషనల్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త రాజకీయ కూటమి ఏర్పడింది. ఎపి యునైటెడ్ ఫ్రంట్ గా దీనికి నామకరణం చేసారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సమావేశమైన 8 పార్టీల నేతలు సాధారణ ఎన్నికల్లో పోటీపై వ్యూహం రూపొందిస్తున్నారు. దీనికి కన్వీనర్ గా జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వివి లక్ష్మీనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కూడమిలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ విజయ్ కుమార్, ఐ.ఎ.ఎస్, డాక్టర్ రఘు, కోఆర్డినేటర్ , ఆల్ తెలుగు ప్రజాపార్టీ, శివభాగ్యారావు, ఐ.ఆర్.ఎస్, జాతీయ సమ సమాజ్ పార్టీ రామయ్య యాదవ్, ప్రజా రిపబ్లికన్ పార్టీ దాసరి చెన్నకేశవులు, స్వతంత్ర జనతా పార్టీ ఆనంద్ కుమార్, పోతిన వెంకట రామారావు, జైభారత్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నవతరం పార్టీ రాజు సుబ్రహ్మణ్యం తదితర పార్టీలు ఏపీ యునైటెడ్ ఫ్రంట్ లో ఉన్నాయి.

### అంటువ్యాధులు ప్రబలకుండా

# కుట్టుదిట్టమైన చర్యలు



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఎక్కడా కలుషిత నీరు, పారిశుధ్యం లోపం వంటి కారణాలతో డయేరియా వంటి అంటు వ్యాధులు ప్రభలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల గుంటూరు నగరంలో ప్రబలిన డయేరియా తదనంతరం తీసుకున్న చర్యలపై శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో అంటువ్యాధులు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య, మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. రానున్న మూడు మాసాలు అన్ని గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల్లో తాగునీటి వనరులను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ డయేరియా వంటి అంటు వ్యాధులు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకుగాను గ్రామ వార్డు సచివాలయాలను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఇటీవల గుంటూరులో ప్రభలిన డయేరియా నియంత్రణకు తీసుకుంటున్నచర్యలను సమీక్షించారు. డ్రైన్ల మీదగా వెళ్లే తాగునీటి పైపులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి లీకేజిలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఇంకా ఇందుకు సంబంధించి పలు అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ జె.నివాస్, సిడిఎంఎ శ్రీకేష్ బాలాజీ, వర్చువల్ గా గుంటూరు జిల్లా కలక్టర్ వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహోత్సవాలు ప్రారంభం



శ్రీశైలం, సూర్య బ్యూరో ప్రతినిధి : మల్లికార్జునుడు కొలువైన శ్రీశైలం మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేశారు. శివ సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, చండీశ్వర పూజ చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. శనివారం నుంచి స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు, గ్రామోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్ల వైభవాన్ని తిలకించేందుకు నల్లమల అడవుల గుండా భక్తులు పాదయాత్రగా తరలివస్తున్నారు. ఈ నెల 11 వరకు శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 2న భృంగి వాహన సేవ, 3న హంస వాహన సేవ, 4న మయూర వాహన సేవ, 6న రావణ వాహన వాహనం, పుష్పపల్లకి సేవ, 7న గజ వాహన సేవ, 8న నందివాహన సేవ, 9న రథోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## రసవత్తరంగా మంగళగిరి వైసీపీ సీటు

**ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసిన మురుగుడు లావణ్య**



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలువు రావటంతో మురుగుడు హనుమంతరావు, కాండ్రు కమల, ఆర్కే, మురుగుడు సత్యం, మురుగుడు లావణ్య ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని శుక్రవారం కలిశారు. లావణ్యను ఆప్యాయంగా జగన్ పలకరించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో చివరి ఘట్టంకు వచ్చినట్టు సమాచారం. రెండు రోజుల్లో ప్రకటన ఉండే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అభ్యర్థి విషయంలో ఫైనల్ స్టేజ్ కు వచ్చిన వైసీపీ అధిష్టానం ఇక సస్పెన్స్ కు తెర దించే అవకాశం ఉంది.

### మంత్రి ఆదిమూలపు సురేష్‌కు మున్సిపల్ కార్మికుల కృతజ్ఞతలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పలు వినతులను పరిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మున్సిపల్ కార్మికుల తరవున పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. సీఐటీయూ నాయకులు తాడేపల్లి లో మంత్రి సురేష్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వానికి, అందుకు మంత్రి గా మీరు అందించిన సహకారానికి రుణపడి ఉంటామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఎ పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి ఐ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి సోమయ్య, కార్యదర్శిలు టీ ముత్యాలరావు, టి. నూకరాజు, రాష్ట్ర నాయకులు జి అప్పారావు నాయుడు, పి శ్రీనివాసరావు తదితరులున్నారు.

## జగనన్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం

**హెూం మంత్రి తానేటి వనిత**



దేవరపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా పనిచేస్తుందని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. రైతులందరూ సంతోషంగా ఉండాలి, వ్యవసాయం అంటే పండగలా చేసుకోవాలని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం హోం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ విత్తనం దగ్గర నుంచి పంట విక్రయం వరకూ అన్ని వేళలా రైతులకు జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పండిన ధాన్యాన్ని మంచి గిట్టుబాటు ధరతో ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. నవరత్నాలలో భాగంగా రైతు భరోసా సాయం కింద దేశంలో ఎక్కడా లేనివిధంగా కౌలు రైతులకు సైతం సంవత్సరానికి రూ.13,500 చొప్పున అందిస్తున్నామన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ప్రభుత్వంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని హోంమంత్రి తానేటి వనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



కర్నూలు, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 4న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి శంకుస్థాపనకు చేయనున్న సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. జగన్నాథగట్టు పై నిర్మించనున్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిప్యాడ్, సభా వేదిక ఏర్పాట్ల పై క్ష జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి/రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న పైలాన్, సభా వేదిక ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.

అదే విధంగా ఈ కార్యక్రమానికి సుమారుగా రెండు వేల మంది ప్రజలు వచ్చే అవకాశం ఉందని అందుకనుగుణంగా ఏర్పాట్లను చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. పైలాన్ కు ఇరువైపుల బ్యాక్ డ్రాప్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. హెలిప్యాడ్ ప్రాంతంలో లెవెలింగ్ పనులను జిల్లా ఇంఛార్జి మంత్రికి కలెక్టర్ వివరించారు.

## సునీత ఎవరి ప్రతినిధో తెలిసిపోయింది



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : నేటితో సునీత ముసుగు తొలగిపోయిందని, ఆమె ఎవరి ప్రతినిధో స్పష్టమైందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సునీత ఎవరికి కృతజ్ఞతలు చెప్పారో అందరూ చూశారని, చంద్రబాబు చేతిలో సునీత కీలుబొమ్మలా మారారని సజ్జల విమర్శించారు. నాడు వివేకా హత్య జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా వున్నది చంద్రబాబేనని, ఇది నాలుగైదు రోజుల్లో తేలిపోవాల్సిన కేసు అంటున్న ప్పుడు సునీత ప్రశ్నించాల్సింది చంద్రబాబునే కదా? అని సజ్జల వ్యాఖ్యానించారు. తండ్రిని అంతమొందిం చిన వ్యక్తిని సునీత అక్కున చేర్చుకుంటున్నారని, ఇదంతా రాజకీయ కుట్ర కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓటమికి చంద్రబాబు, బీటెక్ రవి కారణం. వాళ్లతో ఇప్పుడు సునీత జట్టు కట్టారు. తాను ఎవరి ప్రతినిధినో సునీత చెప్పకనే చెప్పారని సజ్జల విమర్శించారు. వివేకా హత్యలో సునీత కుటుంబ సభ్యులు కూడా అనుమానిత వ్యక్తులేనని పేర్కొన్నారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
శనివారం
2 మార్చి 2024




# హరహర మహాదేవ శంభో శంకర

## శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు ఆరంభం
## శివరాత్రికి ముస్తాబవుతున్న శైవాలయాలు

*2024 ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ఏడాది మార్చి 8వ తేదీన మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని మార్చి 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ సమయంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనాలు నిలిపివేసారు. అదే విధంగా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది సంఖ్యలో వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లను పూర్తి చేసారు. సందర్భంగా శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో ఏయే రోజు ఏయే ఉత్సవాలు.. ఎలాంటి సేవలు జరగనున్నాయనే పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...*



ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీశైలంలో గురువారం ఉదయం నుంచి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. ప్రసిద్ధ జ్యోతిర్లింగ క్షేత్రం, అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి మహా శివరాత్రి ఉత్సవాలు సోమవారం ఉదయం విశేష పూజలతో మొదలయ్యాయి. ఉదయం 9.30 గంటలకు యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ చేసిన తరువాత ఉత్సవాల ఆరంభ సూచకంగా అర్చకస్వాములు విశేష పూజలు నిర్వహించారు. తరువాత పుణ్యాహవాచనం, శివసంకల్పం, చండీశ్వర పూజ, ఋత్విగ్వరణం, 11 గంటల నుంచి అఖండ స్థపన, వాస్తు పూజ, వాస్తుహోమం, పంచావరణార్చన, మండపారాధన, రుద్ర కలశస్థాపన జరిగాయి. మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేశారు. శివ సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, చండీశ్వర పూజ చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. శనివారం నుంచి స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు, గ్రామోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్ల వైభవాన్ని తిలకించేందుకు నల్లమల అడవుల గుండా భక్తులు పాదయాత్రగా తరలివస్తున్నారు.

### శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల కల్యాణ మహోత్సవం

67 సంవత్సరాల పృథ్వి వెంకటేశ్వరులు, చీరాల మండలంలోని దేవంగర్ పురి దగ్గరలోని హస్తినాపురం నివాసి అయిన చేనేత కార్మికుడు 27 రాత్రి జరిగే శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల కల్యాణ మహోత్సవం సందర్భంగా శివుడిని అలంకరించేందుకు సిద్ధపడుతున్నారు. గత 45 ఏళ్ళుగా వీరే బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల కల్యాణ మహోత్సవానికి స్వామివారిని వీరే అలంకరిస్తున్నారు. వీరి వంశస్థులు 3 తరాలుగా స్వామివారికి అలంకరణ చేస్తున్నారు. వీరి తాతగారు కందస్వామి, తండ్రి సుబ్బారావు మహాశివరాత్రి సందర్భంగా స్వామివారిని కొద్ది నెలల ముందుగానే అడవులలో ప్రయాణిస్తూ తాము నేసిన బట్టలను తీసుకుని శ్రీశైలం చేరుకునేవారని వెంకటేశ్వరులు తెలిపారు. ప్రస్తుతం తన కుమారుడి సహాయంతో మల్లన్నను, తొమ్మిది నందులను లింగోద్భవ కాలం అయిన రాత్రి 10-12 మహాశివరాత్రి రోజు అలంకరిస్తానని తెలిపారు. ఉత్సవాలు ముగిసిన తరువాత వెంకటేశ్వరులు స్వామికి అలంకరించిన వస్త్రాలను తీసివేస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారే కాకుండా వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన భక్తులు ఈ వస్త్రాలను వేలంపాటలో సొంతం చేసుకుంటారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రానికి భక్తుల రద్దీ అప్పుడే పెరిగిపోయింది. క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్త రద్దీ దృష్ట్యా ం స్వామి వారి స్పర్శ దర్శనాన్ని మల్లన్న అలంకార దర్శనాన్ని దూరదర్శన్ ద్వారా కల్పిస్తారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరిగే అభిషేకం, అర్చనలు, హోమాలు, కల్యాణోత్సవం తదితర ఆర్జిత సేవలన్నింటినీ రద్దు చేశారు.

### 15 లక్షల మంది హాజరవుతారని అంచనా

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయాలను సర్వాంగసుందరంగా అలంకరించారు. ఈ ఉత్సవాల సందర్భంగా శ్రీశైల క్షేత్రాన్ని సుమారు 15 లక్షల మంది హాజరవుతారని అంచనా వేసిన ఆలయం అధికారులు అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం మంచినీరు, పారిశుద్ధ్యం, వైద్య, ఆరోగ్యం, విద్యుదీకరణ పనులు పూర్తి చేశారు.

### కార్యక్రమ వివరాలు



1వ రోజు ధ్వజారోహణం జరుగుతుంది. శ్రీ కాళహస్తీశ్వరా స్వామి దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ
2వ రోజు భృంగి వాహనసేవ
3వ రోజు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం. ఇంద్రకీలాద్రి, విజయవాడ వారిచే శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ
4వ రోజు మయూర వాహనసేవ (శ్రీ వరసిద్ధి వినాయక స్వామివార్ల దేవస్థానం. కాణిపాకం వారిచే పట్టువస్త్రాల సమర్పణ, అదేరోజున తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే కుడా పట్టువస్త్రాల సమర్పణ)
5వ రోజు రావణ వాహనసేవ. రాష్ట్ర ప్రభుత్వం వారిచే పట్టువస్త్రాల సమర్పణ.
6వ రోజు పుష్ప పల్లకిసేవ
7వ రోజు గజ వాహనసేవ
8వ రోజు మహాశివరాత్రి " పండుగ పర్వదినం నాడు ప్రభోత్సవం, నంది వాహనసేవ, స్వామివారికి లింగోద్భవకాలంలో మహా రుద్రాభిషేకం, పాగాలంకరణ, కల్యాణోత్సవం
9వ రోజు రథోత్సవం, తెప్పోత్సవం
10వ రోజు ధ్వజావరోహన
11వ రోజు అశ్వ వాహనసేవ, పుష్పోత్సవం, శయణోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తారు.

### ఏర్పాట్లపై జేసీ సమీక్ష

శ్రీశైలం శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నంద్యాల జిల్లా జేసీ రాహుల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రికి 6 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేశారు. అటవీ మార్గం పాదయాత్రలో వచ్చే భక్తులకు 13 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. దర్శన క్యూలపై దృష్టి పెట్టి భక్తులకు షామియానాలు, మ్యాట్‌లు ఏర్పాటు చేశామన్నారు. హెల్ప్ లైన్, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వేయి మంది పారిశుద్ధ్య కార్మికులతో 12 ట్రాక్టర్స్‌లో తడి, పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు డంప్ యార్డ్‌కు తరలిస్తామన్నారు. పాదయాత్ర భక్తులకు ఇబ్బంది లేకుండా వీవీఐపీలకు స్లాట్ ప్రకారం దర్శనం కల్పిస్తామన్నారు. 30 మంది స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేశామన్నారు. భక్తుల ఆహారం, ఆరోగ్యం, వసతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గతంలో జరిగిన తప్పులు జరగకుండా చూస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. శ్రీశైలంలో జరిగే కార్యక్రమాలన్నీ మీడియా, సోషల్ మీడియా శ్రీశైలటీవీ ద్వారా ఎప్పటికప్పుడు భక్తులకు తెలియజేస్తామని జేసీ రాహుల్ కుమార్ రెడ్డి వివరించారు.

### శ్రీశైలానికి రాత్రిళ్లూ మార్గం సుగమం..

శ్రీశైలం వెళ్లే భక్తులకు కీలక అలర్ట్ ఇచ్చింది అటవీ శాఖ. బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం నల్లమలలో రాత్రి వేళ వాహనాల రాకపోకలను అనుమతిస్తున్నట్లు అటవీ క్షేత్రాధికారి ప్రకటన విడుదల చేశారు. పెద్ద దోర్నాల- శ్రీశైలం నల్లమల రహదారి పులుల అభయారణ్యం పరిధిలో ఉంది. దీంతో రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఇటుగా వాహనాల రాకపోకలను అనుమతించరు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు.

### శైవ క్షేత్రాలన్నీ..

మహా శివరాత్రి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉండే శైవ క్షేత్రాలన్నీ సిద్ధమవుతున్నాయి. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లన్న ఆలయంలో మార్చి 1వ తేదీ శుక్రవారం నుంచి మార్చి 11వ తేదీ వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల సమయంలో ఆలయ ప్రాంగణంలో స్పర్శ దర్శనాలు నిలిపివేయనున్నారు. భక్తుల రద్దీ కారణంగా స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమ అనుమతి ఉంటుందన్నారు. జ్యోతిర్ముడి కలిగిన శివ స్వాములకు మాత్రమే 1వ తేదీ నుంచి 5వ తేదీ సాయంత్రం వరకు నిర్దిష్ట వేళల్లో ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉంటుందన్నారు.

### ఉచిత దర్శనం

బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులందరికీ ఉచిత దర్శనంతో పాటు శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనానకి ఆన్‌లైన్, కరెంట్ బుకింగ్ విధానాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఏడాది రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు కాలినడక మార్గంలో అటవీ ప్రాంతం గుండా మల్లన్న దర్శనానికి పెద్ద సంఖ్యలో రానున్నారు. వారి కోసం ప్రత్యేకంగా నడక మార్గంలో ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. పాదయాత్ర మార్గంలో భీమునికొలను, కైలాసద్వారం మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా అదనపు క్యూలైన్లు, వసతి, తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య పనులపై నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నారు.





## స్టన్నింగ్ లుక్‌లో ధోనీ..!

టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనీ స్టన్నింగ్ లుక్లో కనిపించాడు. బిజినెస్ టైకూన్ రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ రెండో కూమారుడు అనంత అంబానీ-రాధిక మర్చంట్ల ప్రీ వెడ్డింగ్ ఈవెంట్ కోసం ధోనీ సతీ సమేతంగా గుజరాత్లోని జామ్నగర్కు వచ్చాడు. బాలీవుడ్ హీరోను తలపించిన ధోనీ పప్పరాజీల కెమెరాలకు సతీమణి సాక్షి సింగ్తో కలిసి ఫోజిచ్చాడు.కెరీర్ ప్రారంభంలోలా లాంగ్ హెయిర్ స్టైల్ను మెయింటేన్ చేస్తున్న ధోనీ.. రెడ్ టీషర్ట్లో తళుక్కున మెరిసాడు. ధోనీ స్టన్నింగ్ లుక్కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 42 ఏళ్ల వయసులోనూ ధోనీ కుర్రాడిలా కనిపిస్తున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్కు గుడ్బై చెప్పిన ధోనీ.. ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. గత 4 ఏళ్లుగా తన ఐపీఎల్ రిటైర్మెంట్ విషయంపై అభిమానులను గందరగోళానికి గురి చేస్తున్నాడు. 2021 నుంచి ప్రతీ సీజన్ ధోనీకి అదే చివరిదని ప్రచారం జరుగుతోంది. కానీ ధోనీ మాత్రం ప్రతీ సీజన్లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్గా కొనసాగుతూ అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈసారి కూడా ధోనీకి ఇదే చివరి సీజన్ అని ప్రచారం జరుగుతున్నా.. మరో రెండేళ్ల పాటు ధోనీ ఆడే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.గత సీజన్ ముగిసిన వెంటనే మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న ధోనీ.. అప్ కమింగ్ ఐపీఎల్ 2024 సీజన్ కోసం సన్నద్ధమవుతున్నాడు. నెట్స్లో గంటలకొద్దీ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ధోనీ బ్యాటింగ్లో కాస్త జోరు తగ్గినా.. కీపింగ్లో మాత్రం మునపటిలానే చెలరేగుతున్నాడు.

### దేశవాళీ పరిమితి ఓవర్ల క్రికెట్ ఆడతా

# బీసీసీఐకి పాండ్యా హామీ

- పాండ్యా ప్రస్తుతం రెడ్‌బాల్ క్రికెట్ ఆడే పరిస్థితి లేదన్న బీసీసీఐ సీనియర్ అధికారి
- ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్లను సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించి.. పాండ్యాను కొనసాగించడంపై ప్రశ్నలు
- దీనిపై వివరణ ఇచ్చిన బీసీసీఐ సీనియర్ అధికారి



ఐపీఎల్ 2024 సీజన్ను దృష్టిలో ఉంచుకొని దేశవాళీ క్రికెట్కు డుమ్మా కొట్టిన యువక్రికెటర్లు శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్లను సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి బీసీసీఐ తొలగించిన విషయం తెలిసిందే. దేశవాళీ క్రికెట్ ప్రాధాన్యత దృష్ట్యా ఈ నిర్ణయం సరైనదేనని చాలా మంది మాజీ క్రికెటర్లు సమర్థించారు. అయితే చాలాకాలంగా క్రికెట్కు దూరంగా, రంజీ ట్రోఫీలో మ్యాచ్లు ఆడకపోయినా స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యాను మాత్రం గ్రేడ్-ఏ సెంట్రల్ కాంట్రాక్ట్లో కొనసాగించడాన్ని పలువురు మాజీలు ప్రశ్నిస్తున్నారు. మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందిస్తూ.. శ్రేయాస్ అయ్యర్, ఇషాన్లను సెంట్రల్ కాంట్రాక్టుల నుంచి తప్పించి హార్దిక్ పాండ్యాను కొనసాగించడాన్ని ప్రశ్నించాడు. పాండ్యా లాంటి ఆటగాళ్లు జాతీయ జట్టులో లేనప్పుడు రెడ్ బాల్ క్రికెట్ ఆడకూడదనుకుంటే వైట్ బాల్ క్రికెట్లో పాల్గొనాలా? అని బీసీసీఐని ప్రశ్నించాడు. అందరికీ ఒకే రూల్స్ ఉండాలని అన్నాడు.అయితే తాను జాతీయ జట్టుతో లేనప్పుడు దేశవాళీ ప్రముఖ క్రికెట్ టోర్నమెంట్లు అయిన సయ్యద్ ముస్తాక్ అలీ (20), విజయ్ హజారే ట్రోఫీలలో ఆడతానంటూ బీసీసీఐ, సెలెక్టర్లకు హార్దిక్ పాండ్యా హామీ ఇచ్చాకే గ్రేడ్-ఏ సెంట్రల్ కాంట్రాక్ట్ ఇచ్చినట్టు ఇండియన్ ఎక్స్ప్రెస్ తన కథనంలో పేర్కొంది.

ఎలాంటి షరతులు లేకుండా ఈ టోర్నీలలో భాగస్వామ్యం అవుతానని పాండ్యా చెప్పినట్టు తెలిపింది. వన్డే వరల్డ్ కప్-2023 సమయంలో ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా చీలమండ గాయానికి గురయ్యాడు. దీంతో వరల్డ్ కప్ మధ్యలోనే అతడు వైదొలగాడు.అందుబాటులో ఉన్నప్పుడు దేశవాళీ పరిమితి ఓవర్ల క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొనడంపై పాండ్యాతో మాట్లాడామని బీసీసీఐకి చెందిన ఓ సీనియర్ అధికారి చెప్పినట్టు ఆ కథనంలో సదరు మీడియా ఉటంకించింది. బీసీసీఐ వైద్య బృందం అంచనా ప్రకారం పాండ్యా ప్రస్తుతం టెస్టు ఫార్మాట్ క్రికెట్లో బౌలింగ్ చేసే స్థితిలో లేడు. కాబట్టి పాండ్యాకు బీసీసీఐ కాంట్రాక్ట్ ఇచ్చేందుకు రంజీ ట్రోఫీలో ఆడటం ప్రామాణికం కాదు. అయితే టీమిండియాకి ఆడని సమయంలో ఇతర వైట్-బాల్ టోర్నమెంట్లలో ఆడతానని చెప్పాడు. అలా ఆడకపోతే అతడు కూడా కాంట్రాక్ట్ను కోల్పోతాడు అని బీసీసీఐ అధికారి తెలిపినట్టు ఇండియన్ ఎక్స్ప్రెస్ వెల్లడించింది.

## ఆ విషయంలో ఏం చేయలేరు



బీసీసీఐ ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్లో యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ చోటు కోల్పోవడంపై మిశ్రమ స్పందన వస్తుంది. రెడ్ బాల్ క్రికెట్ను గౌరవించని వాళ్లకి ఇది సరైన గుణపాఠమని కొందరు మెచ్చుకుంటున్నారు. మరికొందరు ఈ నిర్ణయాన్ని విమర్శిస్తున్నారు. ఆటగాళ్లందరిని సమానంగా చూడాలని, వివక్షతో ఇద్దరిపై వేటు వేయడం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నారు.తాజాగా ఈ విషయంపై టీమిండియా సీనియర్ వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా మాట్లాడాడు. దేశవాళీ క్రికెట్ వల్ల ఆటగాళ్లకు మేలు కలుగుతుందని, కెరీర్లో విజయవంతం అవ్వడానికి ఉపయోగపడుతుందని సాహా అన్నాడు. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్లను సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించడం బీసీసీఐ నిర్ణయమని, అయితే బలవంతంగా ఆటగాళ్లలో మార్పు తీసుకురాలేరని పేర్కొన్నాడు. "అది బీసీసీఐ నిర్ణయం. సంబంధిత ఆటగాళ్ల గురించి తీసుకున్న వ్యక్తిగత నిర్ణయం. అయితే బలవంతంగా మీరేం చేయలేరు. నేను ఫిట్గా ఉన్నప్పుడు ఆఫీస్, క్లబ్ మ్యాచ్లు ఆడతా. ఏ మ్యాచ్ను అయినా సరే మ్యాచ్గానే గౌరవిస్తా. అన్ని మ్యాచ్లను సమానంగా భావిస్తా. ప్రతి క్రికెటర్ ఇదే కోణంలో ఆలోచిస్తే.. అతడి కెరీర్తో పాటు భారత క్రికెట్కు మంచిది""దేశవాళీ క్రికెట్కు కచ్చితంగా ప్రాధాన్యత ఉంటుంది. సర్ఫరాజ్ ఖాన్ విషయంలో ఇది రుజువైంది. గత నాలుగేళ్లుగా పరుగులు సాధించిన అతడికి అవకాశాలు దక్కాయి" అని సాహా అన్నాడు. ఇంగ్లండ్తో జరిగిన రాంచీ టెస్టు భారత విజయంలో కీలకపాత్ర పోషించిన ధ్రువ్ జురెల్ను సాహా కొనియాడాడు."దేశవాళీ క్రికెట్, టెస్టుల్లో ధ్రువ్ జురెల్ ఆటను నేరుగా చూడలేదు. కానీ హైలైట్స్ చేశాను. అతడు అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. గత టెస్టులో టీమిండియాను గెలిపించాడు. రిజర్వ్ బెంచ్ పటిష్టంగా ఉండటం చాలా మంచిది. ఇక కొంతమందికి అవకాశాలు వస్తున్నా ఆడాలనుకోవట్లేదు. ఆడే ఛాన్స్ వస్తే రెడ్ బాల్, వైట్ బాల్ క్రికెట్ అని చూడకూడదు" అని సాహా తెలిపాడు. 39 ఏళ్ల సాహా భారత్ తరఫున చివరిగా 2021 డిసెంబర్లో న్యూజిలాండ్తో ఆడాడు.

## కెప్టెన్‌గా ఆడతా అంటే కుదరదు



మార్చి వచ్చేసింది. ఐపీఎల్ సెగ మొదలైంది. ఐపీఎల్లోని జట్ల బలాబలాల గురించి క్రికెట్ మాజీలు, విశ్లేషకులు లోతుగా చర్చిస్తున్నారు. ఆయా జట్ల టైటిల్ గెలిచే అవకాశాలు, బలహీనతల గురించి తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్ గురించి భారత మహిళా మాజీ క్రికెటర్ అంజుమ్ చోప్రా మాట్లాడారు.ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై ప్రత్యేకంగా విశ్లేషించరు. రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యకు కెప్టెన్సీ బాధ్యతలను ముంబయి యాజమాన్యం అప్పగించిన సంగతి తెలిసిందే. అయిదు టైటిళ్లు సాధించిన రోహిత్ స్థానంలో హార్దిక్కు సారథి బాధ్యతలు ఇవ్వడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఎవరైనా సరే జట్టు తరఫున ఆటగాడిగానే బరిలోకి దిగాలని, కెప్టెన్గా రావాలనుకోవద్దని అంజుమ్ చోప్రా పేర్కొన్నారు. "ఆటగాళ్ల బాధ్యత మ్యాచ్ను ఆడటం. ఓ ప్లేయర్గా మాత్రమే జట్టుతో కలిసి నడవాలి. కెప్టెన్గా భావించి ఎప్పటికీ అడుగుపెట్టకూడదు. ఫ్రాంచైజీ తీసుకునే నిర్ణయాలు, బయటి విషయాలు భిన్నంగా ఉంటాయి. వాళ్లకు వాళ్ల కారణాలు ఉంటాయి. అయితే రోహిత్ శర్మ స్థాయికి తగ్గ ఆటగాడిని, కెప్టెన్ను భర్తీ చేయడం అంత సులువు కాదు. కానీ ఏదో ఒక రోజు అది జరుగుతుంది"

"రోహిత్ శర్మకు ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చినప్పుడు అది సులభమైన నిర్ణయం కాదు. ఆ సమయంలో చాలా మంది దిగ్గజ క్రికెటర్లు, అనుభవజ్ఞులు జట్టులో ఉన్నారు. కానీ రోహిత్కు కెప్టెన్సీ అందించారు. అతని సామర్థ్యాన్ని చూసి ముంబై ఫ్రాంచైజీ సారథి బాధ్యతలు కట్టబెట్టింది. ఆ తర్వాత రోహిత్ విజయవంతమయ్యాడు. అయిదు టైటిళ్లు సాధించాడు"

"ఇక్కడ బయట నుంచి మనం ఎలా ఆలోచిస్తామనేది ముఖ్యం కాదు. ఫ్రాంచైజీలు ఎలా ఆలోచిస్తున్నాయనేది కీలకం.ఈ విషయాల్లో భావోద్వేగాలకు లోనవ్వదు. జట్టు వర్తమానం,భవిష్యత్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు" అని అంజుమ్ చోప్రా చెప్పింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది.

## పాకిస్థాన్‌పై ఊచకోత..!



సరిగ్గా 21 ఏళ్ల క్రితం ఇదే రోజు(2003 మార్చి 1న) క్రికెట్ గాడ్, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ విధ్వంసకర బ్యాటింగ్తో అభిమానులను అలరించాడు. దాయాదీ పాకిస్థాన్పై సునామీ ఇన్నింగ్స్తో విరుచుకుపడ్డాడు. వన్డేలు, టెస్టుతో సంప్రదాయక బ్యాటింగ్కు అలవాటు పడిన అభిమానులకు టీ20 తరహా హిట్టింగ్ను రుచి చూపించాడు.

అది కూడా 2003 వన్డే ప్రపంచకప్ క్వార్టర్ ఫైనల్లో ఆకాశమే హద్దుగా చెలరేగి పట్టపగలే పాకిస్థాన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. సచిన్ ఆడిన ఆ భయానక ఇన్నింగ్స్ పాకిస్థాన్కు పీడకలగా మిగిలిపోయింది.

వసీమ్ అక్రమ్, వకార్ యూనిస్, షోయబ్ అక్తర్, అబ్దుల్ రజాక్, షాహిద్ అఫ్రిది వంటి వలర్డ్ క్లాస్ బౌలర్లపై సచిన్ విధ్వంసకర బ్యాటింగ్తో విరుచుకుపడటంతో ఈ ఇన్నింగ్స్ చరిత్రలో నిలిచిపోయింది. భారత అభిమానులకు ప్రత్యేక రోజుగా మిగిలిపోయింది.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 273 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆ జట్టు ఓపెనర్ సయీద్ అన్వర్ (101) సెంచరీతో చెలరేగాడు. మిగతా వారిలో యూనిస్ ఖాన్ (32), రషీద్ లతీఫ్ (29 నాటౌట్), మహ్మద్ యూసుఫ్ (25), తౌఫీక్ ఉమర్ (22) రాణించారు. భారత బౌలర్లలో జహీర్ ఖాన్, అశిష్ నెహ్రా రెండేసి వికెట్లు తీయగా.. దినేష్ మోంగియా, జవగళ్ శ్రీనాథ్ తలో వికెట్ తీశారు.అనంతరం భారీ లక్ష్య ఛేధనకు దిగిన టీమిండియాకు ఓపెనర్లు సచిన్ టెండూల్కర్, వీరేంద్ర సెహ్వాగ్ శుభారంభాన్ని అందించారు. వీరిద్దరు ధాటిగా ఇన్నింగ్స్ను ప్రారంభించారు. ఆరంభం నుంచే వరుస బౌండరీలతో పాకిస్థాన్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో 34 బంతుల్లోనే 53 పరుగులు జోడించిన తర్వాత వీరేంద్ర సెహ్వాగ్ (21) ఔటయ్యాడు.

ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ గంగూలీ డకౌట్ అయినప్పటికీ, మహ్మద్ కైఫ్తో కలిసి సచిన్ ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. అప్పటికీ ప్రపంచంలోనే భీకరమైన బౌలర్లుగా పేరు గాంచిన వసీం అక్రమ్, షోయబ్ అక్తర్, యూనిస్ ఖాన్ల బౌలింగ్ను సచిన్ టెండూల్కర్ ఊచకోత కోశాడు. వారి బౌలింగ్ను సునాయసంగా ఎదుర్కొంటూ ధారాళంగా పరుగులు రాబట్టాడు.

## రజత్ పటిదార్‌పై వేటు వేయకండి



ఇంగ్లండ్తో జరుగుతున్న టెస్టు సిరీస్లో కుర్రాళ్లకు టీమిండియా యాజమాన్యం అవకాశాలు ఇచ్చింది. మిడిలార్డర్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్, వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, బౌలర్ ఆకాశ్ దీప్ వాటిని సద్వినియోగం చేసుకున్నారు. కానీ నాలుగో స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన రజత్ పటిదార్ నిరాశపరిచాడు. వైజాగ్ టెస్టుతో అరంగేట్రం చేసిన అతడు గత ఆరు ఇన్నింగ్స్లో ఆకట్టుకునే ప్రదర్శన చేయలేకపోయాడు. రజత్ పటిదార్ స్పిన్నర్ల చేతిలోనే ఔటయ్యాడు. వైజాగ్ టెస్టు (33, 9 పరుగులు) రెండు ఇన్నింగ్స్లోనూ రెహాన్ అహ్మద్ బౌలింగ్ వెనుదిరిగాడు. అలాగే రాజ్కోట్ టెస్టులో (5, 0) టామ్ హర్ట్లీ బౌలింగ్లో, రాంచీ టెస్టులో (17, 0) షోయబ్ బషీర్ బౌలింగ్లో పెవిలియన్కు చేరాడు. దీంతో రజత్ పటిదార్ స్థానంలో దేవదత్ పడిక్కల్ అవకాశాలు ఇవ్వాలనే వాదనలు గట్టిగా వినిపిస్తున్నాయి. ధర్మశాల టెస్టులో పడిక్కల్ అరంగేట్రం ఖాయమని వార్తలు కూడా వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో రజత్ పటిదార్కు సౌతాఫ్రికా దిగ్గజ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ మద్దతుగా నిలిచాడు. గుర్తుండిపోయే ఇన్నింగ్స్ ఆడనప్పటికీ రజత్కు మరికొన్ని అవకాశాలు ఇవ్వాలని పేర్కొన్నాడు.

ఇంగ్లండ్ సిరీస్లో సత్తాచాటుతున్న టీమిండియా రజత్ను కొనసాగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

"ఈ సిరీస్లో జీవితాంతం గుర్తుండిపోయే ప్రదర్శన రజత్ పటిదార్ చేయలేదు. కానీ భారత క్రికెట్లో ఓ మంచి సంస్కృతి ఉంది. జట్టు గొప్పగా ఆడుతూ, విజయాల బాటలో ఉంటే ఆటగాళ్లకు అవకాశాలు కొనసాగిస్తారు. రజత్ పటిదార్కు సామర్థ్యం ఉండి, డ్రెస్సింగ్ రూమ్లో అతడిపై మంచి అభిప్రాయం ఉంటే.. రోహిత్, తుది జట్టును ఎంపిక చేసే ప్యానెల్ అతడిని జట్టులో ఉంచుతారు. ప్రస్తుతం రజత్ పటిదార్ పరుగులు సాధించనప్పటికీ అతడిపై నమ్మకం ఉంటే అతడికి అవకాశాలు ఇవ్వాలి" అని డివిలియర్స్ పేర్కొన్నాడు. మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా భారత్-ఇంగ్లండ్ మధ్య ఆఖరి టెస్టు జరగనుంది. అయిదు టెస్టుల సిరీస్ను మరో మ్యాచ్ మిగిలుండగానే టీమిండియా 3-1 తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఓటమి అనంతరం రోహిత్ సేన పుంజుకుని వరుసగా హ్యాట్రిక్ విజయాలు నమోదుచేసింది.

## ఈ అడ్డు తొలగితేనే ముంబైకు ఆరో టైటిల్



ఐపీఎల్లో అత్యంత విజయవంతమైన జట్లలో ముంబై ఇండియన్స్ ఒకటి. వేలంలో వ్యూహాలు, ఆటగాళ్లను సూపర్ స్టార్లగా మార్చడంలో ప్రణాళికలు, సాహసోపేతమైన నిర్ణయాలతో గతకొన్నేళ్లుగా ముంబై విజయబాటలో పయనిస్తోంది. అయిదు టైటిళ్లు సాధించి చెన్నై సూపర్ కింగ్స్తో అత్యధిక ట్రోఫీలు అందుకున్న జట్టుగా నిలిచింది.మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న 17వ సీజన్లో ఆరో టైటిల్పై ముంబై ఇండియన్స్ కన్నేసింది. సీజన్ ఆరంభానికి ముందే ట్రోఫీ కోసం పనులు మొదలుపెట్టింది. వేలంలో కావాలనుకున్న ఆటగాళ్లను సొంతం చేసుకుంది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యను ట్రేడ్ చేసుకుంది. అంతేగాక జట్టు భవిష్యత్ కోసం కెప్టెన్ను మార్చింది. రోహిత్ శర్మను కాదని హార్దిక్కు సారథి బాధ్యతలు అందించింది. 2020 సీజన్ వరకు ముంబైతో మ్యాచ్ అంటే ప్రత్యర్థి జట్టు ప్రత్యేక ప్రణాళికలు రచించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ముంబై తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతుంది. 2021, 2022లో ప్లేఆఫ్స్కు కూడా అర్హత సాధించలేకపోయింది. 2022 సీజన్లో దారుణమైన ప్రదర్శనతో పాయింట్ల టేబుల్లో అట్టడుగున నిలిచింది. గతేడాది ప్లేఆఫ్స్కు అర్హత సాధించి ఫర్వాలేదనిపించింది.అందుకే ఫ్రాంచైజీ.. జట్టు కోసం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముంబైకి మునపటి వైభవాన్ని తీసుకురావాలని దూకుడైన నిర్ణయాలు తీసుకుంది. విదేశీ ఫాస్ట్ బౌలర్లు, భారత ఆల్రౌండర్, స్పిన్నర్ బ్యాకప్ ప్లేయర్లు లేకపోవడం ముంబై ప్రధాన సమస్యగా గతంలో ఉండేది. కానీ వేలంలో, ట్రేడింగ్లో ఆ సమస్యను తొలగించుకుంది. దక్షిణాఫ్రికా యువ సంచలనం గెరాల్డ్ కొయెట్జీని తీసుకుంది. శ్రీలంక పేసరలు నువాన్ తుషారా, ముధశంకను వేలంలో సొంతం చేసుకుంది. హార్దిక్ పాండ్య, మహ్మద్ నబీ, శ్రేయస్ గోపాల్ రాకతో అన్ని విభాగాల్లో తిరిగి పటిష్టంగా మారింది.

అయినప్పటికీ ముంబై ఆరో టైటిల్ సాధించడానికి ఓ సమస్య అడ్డుపడుతుంది. ముంబై ఇండియన్స్లో అంతర్యుద్ధం నెలకొందని కథనాలు వస్తున్నాయి. కెప్టెన్సీ మార్పుతో జట్టు రెండు వర్గాలుగా చీలిపోయిందని వార్తలు చక్కర్లుకొడుతున్నాయి. ఒకవేళ ఈ ప్రచారం నిజమైతే ముంబైకు కష్టాలు తప్పవు. కలిసికట్టుగా బరిలోకి దిగితేనే ముంబై మరో టైటిల్ సాధించగలదు.

ముంబై ఇండియన్స్: హార్దిక్ పాండ్య (కెప్టెన్), రోహిత్ శర్మ, డెవాల్డ్ బ్రెవిస్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, విష్ణు వినోద్, అర్జున్ టెండూల్కర్, షామ్స్ ములానీ, నెహాల్ వధేరా, జస్ప్రీత్ బుమ్రా, కుమార్ కార్తికేయ, పీయూష్ చావ్లా, ఆకాష్ మధ్వాలా , జాసన్ బెహ్రెండోర్ఫ్, రొమారియో షెపర్డ్, నువాన్ తుషార, అన్షుల్ కాంబోజ్, నమన్ ధీర్, శ్రేయస్ గోపాల్, దిల్షన్ మధుశంక, గెరాల్డ్ కోయెట్జీ, మహ్మద్ నబీ, శివాలిక్ శర్మ.

## ఐపీఎల్‌లో పంత్ గ్రాండ్ రీఎంట్రీ

టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ రీఎంట్రీ గురించి భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్లో పంత్ గ్రాండ్ రీఎంట్రీ ఇస్తాడని, అతిత్వరలో తిరిగి సూపర్ ఫామ్ను పొందుతాడని దాదా ఆశాభావం వ్యక్తం చేశాడు. ఐపీఎల్లో విదేశీ ప్లేయర్ల కంటే భారత ఆటగాళ్లే ఎంతో కీలకమని పేర్కొన్నాడు. పంత్ ప్రాతినిథ్యం వహిస్తున్న ఢిల్లీ క్యాపిటల్స్కు గంగూలీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ పదవిలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే.2022 ఏడాది ఆఖర్లో కారు ప్రమాదానికి గురైన పంత్ ఆ తర్వాత నుంచి ఆటకు దూరమయ్యాడు. ఐపీఎల్లో పంత్ స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును డేవిడ్ వార్నర్ నడిపించాడు. గత సీజన్లో ఢిల్లీ పేలవ ప్రదర్శన చేసింది. పాయింట్ల పట్టికలో అట్టడుగన నుంచి రెండో స్థానంలో నిలిచింది. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 17వ సీజన్లో పంత్ రాకతో ఢిల్లీ బలోపేతంగా మారుతుందని గంగూలీ పేర్కొన్నాడు. "పంత్ రీఎంట్రీ ఢిల్లీ క్యాపిటల్స్కు కొండంత బలం. ఎందుకంటే ఐపీఎల్ భారత ప్లేయర్లు బంగారు బాతులు. ఇటీవల పంత్ క్రికెట్ ఆడనప్పటికీ, అతడు తొందరగానే తన లయను తిరిగి అందుకుంటాడని భావిస్తున్నా. అతడు పోటీ క్రికెట్కు దూరమై దాదాపు 17 నుంచి 18 నెలలు దాటింది. పునరాగామనం చేయాలని తీవ్రంగా కష్టపడ్డాడు. అతడు ఎంతో నమ్మకంగా ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్, భారత్ తరఫున ఆడాలనుకుంటున్నాడు. అతడు తిరిగి వస్తుండటం సంతోషంగా ఉంది. ఈ సీజన్లో అతడు రాణించాలని కోరుకుంటున్నా""ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ప్రారంభ వేడుకల సందర్భంగా పంత్ను బెంగళూరులో కలిశాను. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2024లో బరిలో దిగడానికి సిద్ధంగా ఉన్నాడు. ఇది ఢిల్లీ క్యాపిటల్స్, టీమిండియాకు శుభవార్త" అని గంగూలీ తెలిపాడు. 2016 నుంచి ఢిల్లీ తరఫున ఆడుతున్న పంత్ 98 మ్యాచ్లో 34 సగటు, 147 స్ట్రైక్రేటుతో 2838 పరుగులు చేశాడు. ఓ సెంచరీ, 15 హాఫ్ సెంచరీలు బాదాడు. కాగా, ఢిల్లీ క్యాపిటల్స్ కొన్ని మ్యాచ్ల వరకు తమ హోమ్ గ్రౌండ్గా వైజాగ్ స్టేడియాన్ని ఎంచుకుంది.

సూర్య
హైదరాబాద్
శనివారం
2 మార్చి 2024
10
cinema@suryaa.com
సూర్య సినిమా

# గామి అందరూ గర్వపడేలా ఉంటుంది



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి' షోరీల్ ట్రైలర్ ప్రసాద్ ల్యాబ్స్‌లోని స్క్రీన్‌లోగ్రాండ్‌గా లాంచ్ చేశారు . సినిమా యొక్క గ్రాండ్ స్కేల్, గ్రాండియర్ ని ప్రజెంట్ చేయడానికి ఈ బిగ్ స్క్రీన్‌ని ఎంచుకున్నారు మేకర్స్. పిసిఎక్స్ ఫార్మాట్‌లో తొలిసారిగా విడుదల చేసిన ట్రైలర్‌ను మాన్‌స్టర్స్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా లాంచ్ చేశారు. 'నేనెవరినో, అసలు ఎక్కడి నుంచి వచ్చానో, నాకీ సమస్య ఎప్పటి నుంచి వుందో, ఎంత ప్రయత్నించినా గుర్తు రావడం లేదు' అని విశ్వక్ సేన్‌తో తనను తాను ప్రశ్నించుకునే సన్నివేశంతో ట్రైలర్‌ను ఓపెన్ అవుతుంది. కొందరు అఘోరాలు అతన్ని రక్షిస్తారు. వారు తమ మేలు కోసం ఆ ఆశ్రమాన్ని విడిచి పెట్టమని అడుగుతారు. తన వ్యాధికి ఎక్కడ మందు దొరుకుతుందో మాస్టర్ వివరాలు తెలియజేస్తాడు. అతను గడువులోపు హిమాలయాలలోని ఒక నిర్దిష్ట ప్రదేశానికి చాలా దూరం ప్రయాణించాలి, లేకపోతే అతను మరో 36 సంవత్సరాలు వేచి ఉండాలి. మరోవైపు, ఏకకాలంలో ఒక దేవదాసి, ఒక శాస్త్రవేత్త తన క్లినికల్ ట్రయల్స్ చేస్తున్న మరో రెండు కథలు కూడా చూపించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ట్రైలర్ చాలా బావుంది. చాలా అరుదైన సినిమా ఇది. ఆరేళ్ళు పాటు ఒక సినిమాని అంకితభావంతో చేయడం మామూలు విషయం కాదు. యాక్టర్స్, డైరెక్టర్, నిర్మాతలకు చాలా పాషన్ వుంటేనే ఇది సాధ్యమౌతుంది. మేకప్ అందుబాటులో లేనప్పుడు విశ్వక్ స్వయంగా మేకప్ చేసుకున్న సందర్భాలు వున్నాయి. సౌండ్ డిజైన్ కలర్ గ్రేడింగ్ చాలా టెర్రిఫిక్ గా వున్నాయి. థియేటర్స్ లో చూసేటప్పుడు మంచి ఎక్స్ పీరియన్స్ వస్తుంది. చాలా డిఫరెంట్ మూవీ ఇది. ఈ సినిమా తప్పకుండా గొప్పగా ఆడాలని కోరుకుంటున్నాను. కథని చాలా డిఫరెంట్ గా చెప్పారు. టీం అందరికీ గుడ్ లక్. మార్చి 8న తప్పకుండా చూడండి.

## ఓదెల 2లో జాయిన్ అయిన తమన్నా

2022లో ఓటీటీలో విడుదలైన ఓదెల రైల్వే స్టేషన్ సంచలన విజయం సాధించింది. క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రానికి సంపత్ నంది కథ అందించగా, అశోక్ తేజ దర్శకత్వం వహించారు. టీమ్ దాని



సీక్వెల్ ఓదెల2 టైటిల్ తో వస్తోంది. ఇది కథ, స్పాన్, కాస్టింగ్, ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాల పరంగా మ్యాసివ్ గా ఉండబోతోంది. యూనివర్సల్ అప్పీల్ వున్న ఓదెల 2లో తమన్నా భాటియా లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. తమన్నా తన ఇటీవలి ఓటీటీలో వరుస సూపర్ హిట్స్‌తో దేశవ్యాప్తంగా సుపరిచితమయ్యారు. ఈ చిత్రాన్ని పలు భాషల్లో థియేటర్స్ లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సంపత్ నంది క్రియేటర్ గా వున్న ఈ చిత్రాన్ని అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్వర్క్స్ బ్యానర్లపై డి మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవం ఈరోజు కాశీలో జరిగింది. రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమవుతుంది. ఓదెల 2 దాని మరింత రూటెడ్ గా థ్రిల్లింగ్‌గా వుండబోతుంది. సీక్వెల్ గ్రామం చుట్టూ కేంద్రీకృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా వుండబోతున్నాయి. టైటిల్ పోస్టర్ చాలా క్రియేటివ్ గా ఉంది. ఇది మల్లన్న స్వామిగా పూజించబడే శివుని త్రిశూలాన్ని చూపిస్తుంది. నెంబర్ 2 త్రిశూలం విభూతి, ఒక బిందీ శివలింగాన్ని చూడగలిగే విధంగా రూపొందించారు. ఇది ఆధ్యాత్మికంగా కనిపిస్తుంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా ముఖ్య తారాగణం. విఎఫ్ఎక్స్ సినిమాలో టాప్ క్లాస్ ఉండబోతుతున్నాయి, ఓదెల 2లో ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.

## రామోజీ ఫిలింసిటీలో 1920 భీమునిపట్నం



కంచర్ల ఉపేంద్ర అపర్ణాదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 1920 భీమునిపట్నం. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వంలో ఎస్.ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం హైదరాబాద్ లోని రామోజీ ఫిలింసిటీలో జరిగింది. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ పోలీస్ అధికారి పాత్రలో హీరో కంచర్ల ఉపేంద్ర నటిస్తుండగా, స్వాతంత్ర సమరయోధుడి కుమార్తె పాత్రలో హీరోయిన్ అపర్ణా దేవి కనిపిస్తారు. వీరిద్దరిపై కాంగ్రెస్ వాలంటీర్ల నేపథ్యంలో తీసిన ముహూర్తపు తొలి సన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకథను దర్శకుడు అద్భుతంగా తయారు చేశారు. ఆస్కార్ స్థాయికి తగట్టుగా తెరకెక్కించబోతున్నాం. సంగీతం, ఫోటోగ్రఫీ ఈ చిత్రానికి హైలైట్స్‌గా నిలుస్తాయి. 1920 నేపథ్యం కావడంతో నాటి అంశాలను ప్రతిభింబించాల్సిన ఆవశ్యకత ఉండటంతో ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా అయితే బావుంటుందని అనుకున్నాం. ఆ మేరకు ఆయనను సంప్రదించి, కథ చెప్పం. కథ నచ్చి, ఇళయరాజా సంగీతాన్ని అందిస్తున్నారు. సింగిల్ షెడ్యూల్ లో షూటింగ్ పూర్తి చేస్తాం. రామోజీ ఫిలింసిటీలో పది రోజులపాటు షూటింగ్ చేసిన తర్వాత రాజమండ్ర, విశాఖపట్నం, అరకు, ఊటీలలో చిత్రీకరణ జరుపుతాం అని అన్నారు.

## మహిళల శక్తిని తెలియజేసే నారీ శక్తి షార్ట్ ఫిలిం

శ్రీ శ్రీ క్రియేషన్స్ శ్రీ పద్మావతి ఫిలిమ్స్ పై సతీష్ చంద్ర నిర్మాతగా హర్షిత విప్పర్ల, మోహిత్ రాథోడ్ దర్శకత్వంలో సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ లావణ్య, సౌజన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న నారీశక్తి షార్ట్ ఫిలిం కి సంబంధించిన పోస్టర్ లాంచ్ ఫిలిం ఛాంబర్ లో చాలా ఘనంగా జరిగింది. నేటి మహిళల్లో ఉండాల్సిన లక్షణాలను తెలియజేస్తూ కొత్త కాన్సెప్ట్ తో నారీ శక్తి షార్ట్ ఫిలిం మన ముందుకు రాబోతోంది. ఈ కార్యక్రమంలో మూవీ టీం సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ లావణ్య, సౌజన్య అలాగే




దర్శకులు హర్షిత విప్పర్ల, మోహిత్ రాథోడ్ నిర్మాత సతీష్ చంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణ తేజగారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మెట గాంధీ గారు మాట్లాడుతూ : నారిశక్తి అనే షార్ట్ ఫిలింలో నాకు అవకాశం ఇచ్చిన దర్శకురాలు హర్షిత గారికి నిర్మాత సతీష్ చంద్ర గారికి నా కృతజ్ఞతలు. మార్చ్ 8న యూట్యూబ్లో రిలీజ్ అవుతున్న మా నారి శక్తిని చూసి ప్రేక్షకులు ఆశీర్వదించి సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాను. కష్టంలో ఉన్న ఇద్దరు అమ్మాయిలు ఆత్మహత్య చేసుకునే ప్రయత్నంలో వాళ్ళని హ్యాపీ ఆడవాళ్ళ శక్తి గురించి చెప్పే మంచి కార్యక్రమం నాకు ఇవ్వడం జరిగింది. కచ్చితంగా ఈ షార్ట్ ఫిలిం అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. మీ సపోర్ట్ ఎప్పుడు మాతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. కృష్ణ తేజగారు మాట్లాడుతూ : గాంధీ గారు చెప్పినట్టు ఇది చాలా మంచి కథ. ఈ కాలంలో ఆడవాళ్లు చిన్న చిన్న ప్రాబ్లమ్స్ కే ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాంటివి జరగకూడదని ఈ నారీ శక్తి షార్ట్ ఫిలింని మన ముందుకి తీసుకురాబోతున్నారు టీం. మార్చి 8న యూట్యూబ్లో రిలీజ్ అవుతున్న ఈ నారీశక్తి చూసి ప్రేక్షకుల ఆశీర్వదించి ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు.



## సాగు వంటి మంచి కాన్సెప్ట్ ని ప్రోత్సహించాలి

వంశీ తుమ్మల, హారిక బల్ల ప్రధాన పాత్రలుగా సాగు అనే ఓ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. వినయ్ రత్నం తెరకెక్కించిన ఈ చిత్రాన్ని డా.యశస్వి వంగా నిర్మించారు. సాగు సినిమా కాన్సెప్ట్ నచ్చి మెగా డాటర్ నిహారిక కొణిదెల ఈ చిత్రాన్ని సమర్పించారు. ప్రేమ, వివక్ష తో నిండిపోయిన సమాజాన్ని ఎదురిస్తుంది, ఓడిస్తుంది. సాగు హరిబాబు మరియు సుబ్బలక్ష్మిల కథ .వాళ్లకున్న అడ్డులు తొలగించుకుని, వాళ్ళ ఆశలు, ఆశయాలు కోసం పోరాడి వాళ్లకున్న బీడు భూమికి నీళ్లు తెచ్చుకుంటారు. ప్రేమ ఎటువంటి క్లిష్టమైన సవాలులైన ఎదురుకుంటుంది అన్నదానికి నిదర్శనం సాగు. అమెజాన్ ప్రైమ్ వీడియో, సోనీ, టాటా స్కై బింగ్, ఎయిర్ టెల్ ఎక్స్ట్రీమ్, ఎం.ఎక్స్ ప్లేయర్స్, హంగామా, జెసాన్, వ్యూయిడ్, యాక్ట్, నెట్ ప్లస్ బ్రాండ్, వి.ఐ, ఫైర్ టీవీ స్టిక్, ఎం.ఐ, ఎల్.జి, 1+ టివీ, క్లౌడ్ వాకర్, వాచో మాధ్యమాల్లో మార్చి 4 నుంచి సాగు స్ట్రీమింగ్ కానుంది.





## టోక్యో ఎయిర్ పోర్ట్‌లో రశ్మిక

క్రంచీరోల్ అనిమీ అవార్డ్సలో భారత్ తరవున పాల్గొనేందుకు జపాన్‌లోని టోక్యో వెళ్లింది స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్న. రేపు టోక్యోలో క్రంచీరోల్ అనిమీ అవార్డ్స జరగనున్నాయి. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స కార్యక్రమంలో మనదేశం నుంచి రశ్మిక రిపజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రశ్మిక నిలిచింది. టోక్యో ఎయిర్ పోర్ట్ లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. రశ్మిక ఫొటోస్ తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్ లో అభిమానులు ఇచ్చిన వెల్కమ్‌తో రశ్మిక ఆశ్చర్యపోయింది. సర్ ప్రైజ్ అవుతూ వారికి హాయ్ చెప్పింది. పుష్ప, డియర్ కామ్రేడ్ వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు గ్లోబల్‌గా రశ్మిక అభిమానులను సంపాదించుకుంది. జపాన్ లోనూ రశ్మికకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు రశ్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రశ్మిక మందన్న పుష్ప 2, ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్ లోనూ నటిస్తోంది.

## రికార్డ్ బ్రేక్ నుంచి సెకండ్ సాంగ్

ప్రతి భారతీయుడు చూడాల్సిన చిత్రంగా చదలవాడ శ్రీనివాసరావు గారు దర్శకత్వంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్ పై చదలవాడ పద్మావతి గారు నిర్మాతగా వ్యవహరిస్తూ వస్తున్న చిత్రం రికార్డ్ బ్రేక్. రీసెంట్ గా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్, టీజర్, ట్రైలర్ ఘనంగా విడుదల చేయగా. ట్రైలర్ సినిమా పైన అంచనాలను



పెంచేసింది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన సెకండ్ సాంగ్ ని రిలీజ్ చేయడం జరిగింది. మళ్లీ పుట్టి వచ్చినవా అని సాగే ఈ పాటకి సాబు వర్గీస్ మ్యూజిక్ అందించగా వరికుప్పల యాదగిరి రచయితగా, గాయకుడిగా వస్తున్న ఈ పాట సినిమాకి పెద్ద ఎస్సెటు గా నిలుస్తుంది. చదలవాడ శ్రీనివాస్ రావు గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాన్ ఇండియా సినిమాగా 8 భాషల్లో ఈ సినిమాను మన ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమాకి సంబంధించిన సెన్సార్ వర్క్ నడుస్తోంది అతి త్వరలో ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారు. ప్రతి భారతీయుడు కచ్చితంగా చూసి గర్వపడే చిత్రంగా ఈ సినిమా మన ముందుకు రాబోతుంది.

## శశివదనే నుంచి లిరికల్ సాంగ్



పలాస 1978లో అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్న రక్షిత్ అట్లూరి కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం శశివదనే. కోమలి కథానాయికగా నటిస్తోంది. మనసులో పుట్టే ప్రేమ మచ్చలేనిదైతే ఆ ప్రేమకు మరణం కూడా మనతోనే అంటూ హృదయాన్ని హత్తుకునే గ్రామీణ నేపథ్యంలో ప్రేమకథాంశంగా తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 5న గ్రాండ్ రిలీజ్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ పాటలు, టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ సినిమా నుంచి ఏమిటో ఏమిటో.. అనే పాటను విడుదల చేశారు.

హీరోయిన్‌పై మనసుపడ్డ హీరో తన మనసులో చేలరేగె భావాలను పాట రూపంలో వ్యక్తం చేసే క్రమంలో పాట వచ్చే సందర్భంగా అనిపిస్తోంది. అదేంటో తెలుసుకోవాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు. పి.వి.ఎన్.ఎస్.రోహిత్ పాడిన ఈ పాటను కరుణాకర్ అడిగర్ల రాశారు. శరవణ వాసుదేవన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. గౌరీ నాయుడు సమర్పణలో ఫిల్మ్ కంపెనీ, స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల ఈ చిత్రాన్ని నిర్మించారు. రైటర్, డైరెక్టర్ సాయి మోహన్ ఉబ్బన సినిమాను తెరకెక్కించారు. ఇప్పటి వరకు వచ్చిన మూవీ కంటెంట్‌తో.. ఈ ప్రేమకథా చిత్రంలో గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతోన్నారు అనే దానిపై ఓ స్పష్టత వచ్చింది. ఈ చిత్రంలో రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి మరియు దీపక్ ప్రిన్స్ కీలక పాత్రలు పోషించారు.

## కలియుగం పట్టణంలో కొత్త పాయింట్‌తో రాబోతోంది

నాని మూవీ వర్క్స, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న కలియుగం పట్టణంలో అనే ఓ డిఫరెంట్ మూవీ రాబోతోంది. కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకుంటున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. మార్చి 22న రాబోతోన్న ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. ఇక ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ను గురువారం నిర్వహించారు. ఈ మేరకు ఈవెంట్లో రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఆ నలుగురు సినిమాలో విశ్వ కార్తికేయ నటించాడు. అప్పడాలు అమ్మి పెట్టడంలో నా గురువుగా ఆరేళ్ల వయసులోనే విశ్వ కార్తికేయ నాతో పాటు



నటించాడు. ఇప్పుడు హీరోగా నటించాడు. కొత్త పాయింట్తో ఈ చిత్రం రాబోతోందని అర్థం అవుతోంది. కలియుగం పట్టణంలో అనే టైటిలే కొత్తగా ఉంది. ఈ నిర్మాతలు నాకు పాత మిత్రులు. కష్టపడి పని చేస్తుంటే ఎప్పుడూ అవకాశాలు వస్తుంటాయి. నేను ప్రాజెక్ట్ కేలో నటిస్తున్నాను. మహేష్ బాబు సినిమాలో నటించాను. ఈ చిత్రయూనిట్ కూడా కష్టపడి పని చేసి ఉంటుందని భావిస్తున్నాను. మార్చి 22న ఈ చిత్రం రాబోతోంది. ఈ సినిమాను పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నిర్మాత డా.కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ.. నేను సినిమా పరిశ్రమకు కొత్త. మా మామ నీలకంఠం గారిని సినిమాల గురించి ఎప్పుడూ అడుగుతుండేవాడిని. నాకు మూడు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. అక్కడ విద్యార్థులకు చాలా టాలెంట్ ఉంది. ఆ టాలెంట్ను బయటకు తీసుకు రావాలని, నా విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని నాని మూవీ వర్క్స అనే బ్యానర్ను పెట్టాను. రమాకాంత్ నా టీంకు కథను చెప్పారు. మూడు, నాలుగు నెలల్లోనే సినిమా స్టార్ట్ చేశారు. రెండున్నర గంటలు అద్భుతంగా కథ చెప్పాడు. ప్రతీ సీన్ నా మైండ్లోకి ఎక్కించేశాడు. సినిమాల్లోకి దిగాలా? లేదా? నిర్మాతగా సాహసం చేస్తున్నానా? అని అనిపించింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.